26-7Pg1exHMNWJQE.qxd:26-7Pg1exHMNWJQE.qxd 01/01/01 8:06 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 177 పేజీలు: 12 వెల: 6.50

ముంబయిలో భారీ వర్షాలు
విమానాలకు అంతరాయం
లోక్‌సభలో కంగన
తొలి ప్రసంగం
9లో



## పోలవరంలో కొత్త 'డయాఫ్రం'
# నిర్మాణానికి నిర్ణయం

నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

రేపు నీతిఆయోగ్ భేటీలో డయాఫ్రం వాల్ ప్రతిపాదన


**విజయవాడ, జులై 25, ప్రభాతవార్తప్రతినిధి:** దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టుకు కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ఎపి మంత్రిమండలి నిర్ణయించింది.దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు మరమ్మత్తులు జరపడం కన్నా నిపుణుల కమిటీ నివేదికకు అనుగుణంగా కొత్త నిర్మాణం చేపట్టడం శ్రేయస్కరమన్న విదేశీ నిపుణులు కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోవాలని కేబినేట్ అభిప్రాయపడింది. ఎపి కేబినెట్ భేటీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరిగింది. పోలవరం విషయంలో కీలక చర్చను సిఎం చంద్రబాబు మంత్రులతో జరిపారు. పోల >>2

# నరహంతకుల ఆటలు సాగనివ్వం

## శాంతి భద్రతల్లో రాష్ట్రాన్ని నం.1 చేస్తా

## మహిళలపై అసభ్య పోస్టులు పెట్టినా చర్యలే

## శాంతిభద్రతలపై అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించిన సిఎం చంద్రబాబు



గురువారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** నేరస్తులెవ్వరు చట్టం దృష్టి నుంచి తప్పించుకోలేరని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.నేరాలు చేసిన నరహంతక శక్తుల ఆటలు సాగనీయ మన్నారు. రౌడీయిజం, అరాచకాలను అత్యంత కఠినంగా అణచివేయడంతో పాటు,దేశంలోనే శాంతి భద్రతలకు ఆదర్శంగా రాష్ట్రాని నిలుపుతామన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలు మానసికంగా, శారీరకంగా వేదన అనుభవించారని సిఎం చంద్ర బాబు అన్నారు. పోలీసుల అండతో వైఎస్సార్సీ నేతలు ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని ఆక్షేపించారు. శాసన మండలిలో 3 రాజధానుల బిల్లు సమయంలో దుర్మార్గంగా ప్రవర్తించారన్నారు. మండలి ఛైర్మన్ పనిచేయకుండా చేసి గొడవ పడ్డారన్నారు. శాసనసభలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేసారు,ఆయా అంశాలను వివరిస్తూ సిఎం మాట్లాడారు.

గత ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్య మైంది. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారు. వైఎస్సార్సీ నేతలతో కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారు. అధికార పార్టీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్‌లు ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచేవారు. ఐదేళ్లపాటు విఆర్‌లో ఉన్న అధికారులూ ఉన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా విధ్వంసం చేశారు. బాబ్లీ కేసు తప్ప నాపై గతంలో ఎప్పుడూ కేసులు లేవు. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక నాపై 17 కేసులు, పవన్‌కల్యాణ్‌పై 7 కేసులు నమోదుచేశారు. ప్రతిపక్ష నేతలను అణచి వేసేందుకు యత్నించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై దాదాపు 60కిపైగా కేసులు పెట్టారు. ప్రస్తుత హోం మంత్రి అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును లాకప్‌లో చిత్రహింసలు పెట్టారు. దానికి సంబంధించిన వీడియోలు చూసి నాటి సిఎం పైశాచికానందం పొందారు >>2

## అధికార యంత్రాంగమంతా
# వరద సహాయంలోనే..

## నాలుగు రోజులుగా పడవలు, ట్రాక్టర్లపై ప్రయాణం

## ముంపుమండలాలపై దృష్టి సారించిన సిఎం చంద్రబాబు



గురువారం వరద ముంపు ప్రాంతాలకు పడవలో ప్రయాణిస్తున్న ఐఎఎస్ అధికారులు

**చింతూరు, జులై 25 ప్రభాతవార్త :** గోదావరి-శబరి నదులకు వరద పోటెత్తటంతో ఎపి ముఖ్యమంత్రి ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టిసారించారు. పాడేరు జిల్లా అధికారయంత్రాంగం మొత్తం విలీన మండలాలకు తరలించారు.ఒక్కో మండలానికి ఒక్కో ఐఎఎస్ అధికారితో పాటు యస్‌డిసి,ఇద్దరేసి తాశీల్దార్లను నియమించి వరద సహాయక చర్యలను సమీక్షిస్తున్నారు.జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ (ఐఎయస్)తో పాటు పాడేరు జేసి అభిషేక్‌గౌడ్ (ఐఎయస్), అభిషేక్(ఐఎయస్) పివో ఐటిడిఎ పాడేరు,సూరజ్‌గనోరే(ఐఎయస్) పివో ఐటిడిఎ రంపచోడవరం, ప్రశాంత్‌కుమార్ (ఐఎఎస్) రంప చోడవరం సబ్‌కలెక్టర్, ఇలా ఐదుగురు ఐఎఎస్ అధికారులతో పాటు చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,నాలుగు మండలాలకు నలుగురు యస్.డిసిలు,మండలానికి ఇద్దరు తాశీల్దార్లు ఇలా పాడేరు జిల్లా నుండి అన్ని శాఖల ఉన్నతాధికారులు నాలుగు మండలాల్లో వాలిపోయారు.

వరదలు ప్రారంభం కాగానే జిల్లా కలెక్టర్ క్రింది స్థాయి అధికారులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ముందుకు కదులుతున్నారు.వారితో పాటు జిల్లా యస్.పి.ఆదేశాల మేరకు చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా (ఐపియస్)తో పాటు చింతూరు సిఐ గజేంద్రకుమార్, ఎటపాక సిఐ రామారావు, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక యస్.ఐలు వారి సిబ్బంది వరదసహాయ చర్యల్లో పాల్గొంటున్నారు. కేవలం 52అడుగులు మాత్రమే గోదావరి నదికి వరద వచ్చి తగ్గినా మళ్లి భద్రాచలంవద్ద గురువారం నుండి గోదా >>2



## ఇప్పుడున్న కౌలురైతు చట్టం
# రద్దు చేస్తాం

### 2016 నాటి చట్టం మళ్లీ అమలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ. జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వంలో వెబ్ ల్యాండ్ పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టారని ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెడతామని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా రైతు భరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడున్న కౌలు రైతు చట్టం రద్దు చేస్తామన్నారు. ఒసి కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వకూడదని చట్టంలో పెట్టారని వెల్లడించారు. 2019లో జగన్ చేసిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఒసి రైతులకు కూడా రైతు భరోసాఇవ్వాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు మండలిలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు. కేవలం ఎస్సీ, ఎస్టీ, బిసి కౌలు >>2

## హత్యల వివరాలు చెప్తే
# విచారణ జరిపిస్తాం

## జగన్‌కు సలహా ఇచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ, జులై25, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇప్పటికీ తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వైకాంగ్రెస్‌పై దాడుల అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఆమె మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ ఢిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడు తున్నారని వైఎస్సార్సీ నాయకుడిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 30మందికిపైగా వైఎస్సార్సీ కార్యకర్తలు దాడుల్లో మరణిస్తే జగన్ ఎందుకు ఆ కుటుంబాలను పరామర్శించలేదన్నారు.ఎందుకు వినుకొండ మాత్రమే ఎందుకు వెళ్లారన్నారు.అక్కడ వ్యక్తిగత తగువులతో అవాంఛనీయం అంశం చోటు చేసుకుందన్నారు.నేరస్తులను వదిలిపెట్టమన్నారు. ఈ అంశాన్ని జగన్ రాజకీయం చేస్తున్నారన్నారు. తమ పార్టీ కక్షసాధింపు చర్యలకు పాల్పడద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇటు వంటి చర్యలకు పాల్పడ వద్దని తమ సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. మంత్రి నారా లోకేశ్ రెడ్‌బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని ఢిల్లీలో జగన్ అబద్దాలు చెప్పారు. హత్యకు గురైనవారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేకపోయారు. అసెంబ్లీకివచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్‌కులేదా? అసెంబ్లీలో అడగ కుండా ఢిల్లీలోమాట్లాడితే ఏంలాభం? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. అధికారంలోఉన్నప్పుడు ఎలాప్రవర్తించారో మర్చిపో యారా? శాంతి భద్రతల గురించి మాట్లాడే హక్కు ఆయనకుఉందా? హోంమంత్రిగాజగన్‌ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం. తప్పుడు వివరాలు ఇచ్చినట్టు తేలినా చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యక్తిగతంశాలకు రాజకీయా లను ఆపాదించడం అంత మంచిది కాదన్నారు. తనను రాష్ట్రంలో తమ పార్టీ వారిపై జరిగిన దాడులు వివరాలు అడిగిన అసెంబ్లీ సభ్యులు సభకు ఎందుకు రాలేదన్నారు. మాజీ సిఎం జగన్ తన ఇంట్లోనే ఉన్నారన్నారు. ఆయన సభకు రావొచ్చుకాదంటూ ప్రశ్నించారు.ఈ దశలో స్పీకరు అయ్యన్నపాత్రుడు జోక్యం చేసుకుని మధ్యాహ్నం శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేస్తున్నందున హోంమంత్రి అనిత అడిగిన ప్రశ్న పరిధిలో బదులిచ్చినందున కూర్చోవాలని రూలింగ్ ఇచ్చారు.



వరదనీటితో కళకళలాడుతున్న శ్రీశైలం జలాశయం

## శ్రీశైలం రిజర్వాయర్‌కు
# జలకళ

## భారీగా చేరుతున్న వరద

**శ్రీశైలంప్రాజేక్టు,జులై25,ప్రభాతావార్త:** కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం డ్యాంకు తరుముకు వస్తుంది. ఎగువన ఉన్న జలాశయాలు నిండు కుండలను తలపిస్తూ సాగిపోదాం రా మల్లన్న సిగకు అన్నట్లుగా వడివడిగా ముందుకు దూసుకు వస్తుంది. వాగులు,వంకలు,సెలఏటి గట్లను సైతం ఒక్కటిగా చేసుకుంటూ నీలం సాగర్ డ్యాంకు వచ్చి చేరుతుంది. జలశయాల క్రస్ట్‌గేట్ల నుండి జాలు వారుతున్న అందాలను సందర్శకులు తనివితీరా అశ్వదీస్తున్నారు.రోజురోజకు శ్రీశైలంకు అత్యధిక క్యూసెక్కులు వచ్చిచేరుతున్న నీటితో జలకళను సంతరించుకోని కొత్త పుంతలు తోక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు అత్యధిక కూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో గరిష్టస్థాయి నీటినిల్వలను మొయింటెన్ చెసుకుంటూ జలాశయం ఇంజనీర్లు మిగులు నీటిని క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ శ్రీశైలం రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వరద నీటిని విద్యుత్ ఉత్పత్తికి వాడుకుంటూ నీటిని విడుదల చేయడం జరుగుతుంది.పరుగుపరుగునా >>2

## వాసుదేవరెడ్డిపై
# లుకవుట్ నోటీసులు

**విజయవాడ.జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొం టున్న ఎపి స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ గత ఎండి ఐఆర్‌టిఎస్ అధికారి డి. వాసుదేవరెడ్డి నెలన్నర రోజులుగా పరారీలో ఉన్నారు. ఇప్పటికే పలు అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన కోసం సిఐడి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వాసుదేవరెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న ఆయన మరోవైపు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తన న్యాయ వాదులతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడలోని ఎపిఎస్‌బిసిఎల్ ప్రధాన కార్యాలయం నుంచి కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరిక రాలు, ఇతర కీలక పత్రాలు చోరీ చేశారన్న అభి యోగాలతో చేసిన ఫిర్యాదు మేరకు జూన్ 6న సిఐడి అధికారులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి ఇంట్లో సిఐడి సోదాలు నిర్వహించింది. అప్పటికే ఆయన పరారయ్యారు. ఎపిలో మద్యం అమ్మకాల్లో జరిగిన >>2



గురువారం సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

## ప్రజా సమస్యలు
# పరిష్కరించండి

## సిఎం చంద్రబాబుకు సిపిఎం నేతల వినతి

**విజయవాడ, జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు,ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పూర్తి ప్రాధాన్యతను ఇచ్చే దిశలోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం కలుసుకుని విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఎన్నికల ప్రణాళికలోను,సైపర్‌సిక్స్‌తో సహా చేసిన కొన్ని వాగ్దానాలు అమలు జరిపేందుకు కాల పరిమితితో కూడిన షెడ్యూలను ప్రకటించాలని కోరారు. లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సీ వంటి వాగ్దానాలను వెంటనే అమలులోకి తెచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం,రాజ్యాంగం 5వ షెడ్యూల్ నిబంధనలు ప్రకారం భూమికి భూమితో పాటు నష్ట పరిహారం, పునరావాస ప్యాకేజీ తాజా పరిచి అమలు చేయాలని,ప్రస్తుతం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,నిర్దేశిత ప్రాంతాల్లోనే వారి కాలనీలలో నివాస యోగ్యమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని కోరారు. ఇందుకు సిఎం చంద్రబాబు స్పందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో సిపిఎం తమకు సహకరించాలని, మంచి సూచనలు ఇవ్వాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరరావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వై.వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసిన వారిలో ఉన్నారు.

## శాంతి భద్రతలు ఒక్కరోజులో దారికి రావు

### డి. సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అదుపులోకి తీసుకుని రావడం ఒక్కరోజులో జరిగే పనికాదని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.దీనిపై ఒక సమగ్రమైన, లోతైన చర్చ జరగాలన్నారు. రాష్ట్రంలో జగన్ దుశ్చర్యలకు ఎంతమంది అన్యాయం అయ్యారనే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఎవ్వరెవ్వరికి అన్యాయం జరిగిందనే అంశంపై స్పష్టతత కూడిన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఎన్డీఎ నాయకుల మంతా ఏదో రీతిలో ఇబ్బందులు పడ్డామన్నారు. కేసులు పెట్టారు, వేధించారు. ఎయిర్‌పోర్టునుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. దళితులు, మహిళలపై దాడులు జరగాయన్నారు. దీనిపై ఒక్కరోజంతా అసెంబ్లీ సెషన్‌ను నిర్వహించాల న్నారు. గతంలో సంఘటనలను మనసులో పెట్టుకుని, ఎన్డీఎ నాయకులెవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ప్రభుత్వానికి >>2

## రూ. 2,91,159 కోట్లతో
# తెలంగాణ బడ్జెట్
2లో



లోక్‌సభ మాజీ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ జయంతి సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాలులోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా

# రూ. 2,91,159 కోట్లతో తెలంగాణ బడ్జెట్

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జులై 25(ప్రభాతవార్త):** 2024–25 సంవత్సరానికి రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు సభ ఆమోదం కోసం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. భట్టి విక్రమార్క గురువారం శాసనసభలో తెలంగాణ రాష్ట్ర పూర్తిస్థాయి పద్దులతో 2024–25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ రెవెన్యూ వ్యయం రూ.2020,945కోట్లు, మూలధన వ్యయం రూ.33,487కోట్లుగా ప్రతిపాదించారు. అభివృద్ధి సంక్షేమాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందించామని తెలిపారు. పన్ను ఆదాయం రూ. 1,38,181.26కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28కోట్లు కేంద్రం గ్రాంట్లు రూ. 21,636.15కోట్లుగా వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ ఏడాది రూ.57112కోట్లు అప్పులు తీసుకోవాలని సభకు వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల బాధ్యత స్వీకరించి వాటిని తీర్చేందుకు చర్యలు శ్రీకారం చుట్టాం. మాప్రభుత్వం ఏర్పాటైన తరువాత 35118 కోట్ల రుణాలు తీసుకొగా గత ప్రభుత్వం చేసిన అప్పులలో అసలు వడ్డీలతో కలిపి 42,892 కోట్లరూపాయల బకాయిలు చెల్లించామని భట్టి విక్రమార్క తెలిపారు. మా ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ గత ప్రభుత్వం తీసుకున్న రుణం అసలు వడ్డీని రూ.7774కోట్లు ఎక్కువ చెల్లించాము. గతప్రభుత్వం నిర్వాకం వల్ల చివరికి అప్పులు కట్టడానికి అప్పులు తీసుకునే పరిస్థితికి రాష్ట్రం దిగజారిందని ఆవేదన చెందారు.రాష్ట్రం క్లిష్టపరిస్థితిలో ఉన్నా సంక్షేమాన్ని మేం విస్మరించలేదని నేటి వరకు రూ. 34,579 కోట్లు వ్యయం చేశామని తెలిపారు. పోలీసు,వైద్య,ఇతర రంగాలలో ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలను అందజేశాం అని తెలిపారు. భారత ప్రథమప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ "ఏ పని అయినా ఆగవచ్చు కానీ వ్యవసాయం ఆగదు" అని చెప్పిన అంశాన్ని మేం బలంగా విశ్వసిస్తాం కనుకే ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.72,659 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించే పథకం ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభిస్తామని తెలిపారు. రైతుభరోసా కింద ఏడాదికి ఎకరాకు 15వేలు చెల్లిస్తాం అని వివరించారు. పాడిపశువుల పెంపకం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయదారులకు అదనపు ఆదాయం సృష్టిస్తుంది. వ్యవసాయ అనుబంధంగా పాడిపరిశ్రమ కొనసాగించేలా ఇందులో సన్నచిన్నకారు భూమిలేని 62శాతం ఉంటాయని వారి ఆర్థిక అభివృద్ధి కోసం 1,980కోట్లు కేటాయింపులు ప్రతిపాదించామని తెలిపారు. గ్యాస్ రూ.500కు సిలిండర్ మద్యతరగతివారికి సరఫరాచేయడానికి 723కోట్ల రూపాయలు ప్రతిపాదించామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు ప్రతి నియోజకవర్గంకు 3500చొప్పున మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణంకు సహకారం అందిస్తామని ఎస్సీలకు ఐదులక్షలు, ఎస్టీలకు ఆరులక్షలు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ ఇళ్ళు కనీసం 400 చ.అడుగులు ఆర్‌సిసి కప్పుతో వంటగది,టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయని భట్టితెలిపారు.

# ఆటలు సాగనివ్వం

>> అని చంద్రబాబు అన్నారు. కేసులు ఉన్న సభ్యులు ఓసారి లేవాలని సిఎం కోరగా పవన్‌కళ్యాణ్, నారా లోకేశ్ సహా చాలా మంది తమ స్థానాల్లో నిలుచున్నారు. అనంతరం సిఎం మాట్లాడుతూ రాజకీయ పోరాటం చేసిన అందరిపైనా కేసులు పెట్టారన్నారు. ఎప్పటికీ బయటకు రానీయకూడదనుకున్నారని కానీ ప్రజలు నేరుగా అసెంబ్లీకి పంపించారని చెప్పారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం పోవడానికి టిడిపి హయాంలో వేసిన చర్యలే కారణమని చంద్రబాబు తెలిపారు. రాజకీయ ప్రేరేపిత కేసులపై సమీక్షిస్తామన్నారు.అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షించేందుకు సిద్ధమని ప్రకటించారు. శాసనసభలో 'శాంతి భద్రతలపై శ్వేతపత్రం' విడుదల చేయడం వెనక ప్రజల్లో ధైర్యాన్ని నింపడమే, కాకుండా రక్షణ కల్పిస్తామన్నారు. ఆర్డర్స్‌పై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కోరినట్లు మరో సెషన్ నిర్వహిస్తామన్నారు.ఎన్డీఏ సభ్యులు ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే పరిస్థితి తీసుకురావొద్దని సిఎం చంద్రబాబు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తామన్నారు. సామాజిక మాధ్యమాల కట్టడికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని తెలిపారు.మహిళలపై అసభ్యపోస్టులు పెట్టినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు మానసికంగా,శారీరకంగా వేదన అనుభవించారన్నారు.పోలీసులు అండతో వైకాగ్రెస్ పార్టీ నేతలు ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని ఆక్షేపించారు.శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లు సమయంలోదుర్మార్గంగా ప్రవర్తించారన్నారు. మండలి ఛైర్మన్ పనిచేయకుండా చేసి గొడవ పడ్డారన్నారు. ప్రజా స్వామ్యం అపహాస్యమైంది. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారు. గత ప్రభుత్వంలో కొందరు మంత్రులు,వైకాగ్రెస్ పార్టీ నేతలతో కుమ్మక్కై పోలీసు అధికారులు నిబంధనలు ఉల్లంఘించారన్నారు. అధికార పార్టీ నేతలతో విభేదిస్తే పోస్టింగులు ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వంలో అత్యంత హేయంగా వ్యవహరించారు.ఎంపీ ఎమ్మెల్యే అనేది లేకుండా కేసులు పెట్టి హింసించారు. నాపై గతంలో బాబ్లీ కేసు తప్ప ఎటువంటి కేసులు లేని విషయాన్ని గమనించాలన్నారు.గత అయిదేళ్లలో ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టారు. తాము సభలు పెడితే రాళ్లు విసిరారు. ఎంత మంది అన్యాయంగా అధికార పార్టీ దుర్మార్గాలకు బలయ్యారో గమనించాలన్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రోజుకో అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చిద్దామన్నారు. వివిధ వర్గాలు, ఉద్యోగులు, అమరావతి రైతులు తప్పుడు కేసులు పెట్టారన్నారు.ఈ కేసులు ఏం చేయాలనే దానిపై సమీక్షిస్తామన్నారు.తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడం ఖాయం అని స్పష్టం చేశారు. మన నాయకులంతా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు, చాలా మందికి బాధగా ఉంది, ఆవేశం ఉంది. నాయకులుగా మనమే కాదు, కార్యకర్తల్లోను ఆవేదన ఉందన్నారు. కక్షసాధింపుకు ప్రజలు మనకు అధికారం ఇవ్వలేదన్నారు. సినిమాల్లో నటించే పవన్ కళ్యాణ్‌ను రోడ్డు మీద పడుకునేలా చేశారు. అవతలివైపు రక్షణ కల్పించే బాధ్యత తీసుకోండని ఓ బాధితురాలు నన్ను కోరింది, మాకేం చేయవద్దు, రక్షణ కల్పించే బాధ్యత తీసుకోండి చాలు అని మాత్రమే కోరారన్న ఆమె మాటలుమరువలేకపోతున్నానన్నారు. ఫ్యామిలీ విషయాలపై కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.ఈ వ్యవహారంలో కచ్చితంగా సోషల్ మీడియా మీద ప్రత్యేక ఫోకస్ పెడతామన్నారు. ఆడబిడ్డలను ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తే ఏం చేయాలో, చేసి చూపిస్తామని హెచ్చరించారు.

# సహాయంలోనే..

>> వరి వరద ఉధృతి పెరుగుతుంది. రహదారులన్నీ నీటమునగటంతో ప్రత్యామ్నాయ రహదారులు, లాంచీలు, పడవలు, ట్రాక్టర్లల్లో ఐఎఎస్ అధికారులు వరద సహాయక సామాగ్రితో పాటు నీటిపై ప్రయాణంలో వాడే జాకెట్ వేసుకొని ముంపు గ్రామాల ప్రజలకు అండగా మేమున్నాము అంటున్నారు. రహదారులన్నీ నీట మునగటంతో కాళ్లలో వెళ్లే పరిస్థితి లేదు.అవకాశం ఉన్న వరకు కారులో,రోడ్డు మునిగినచోట ట్రాక్టర్‌లో,గ్రామాలు మునిగినచోట పడవల్లో తిరుగుతూ ప్రజాసేవలో ఐఎఎస్ అధికారులు నిమగ్నమయ్యారు.ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆదుకోవాలనేది ఇంతమంది అధికారుల తరలిరావటంతో ముంపు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండం, గోదావరి, శబరి నదులపై ఉన్న డ్యాములన్నీ నిండుకుంటూ మారటంతో ఆగష్టులో మరింత భారీ వరదలు రావచ్చు భయం మాత్రం ముంపు మండలాల ప్రజలను వెంటాడుతుంది.అయినా అధికారులు చేపడుతున్న సేవలతో విలీన మండలాల ప్రజల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ కొండతధైర్యం నింపడం సుభపరిణామం.



కర్నాటకలోని చిక్‌మగళూరు బస్‌స్టాండ్‌లో గోతులలో నీరు నిండి ఉన్నందుకు నిరసనగా రోడ్డును నాగలితో దున్నుతున్న వైనం

# కౌలురైతు చట్టం రద్దు చేస్తాం

>>రైతులకు మాత్రమే రైతు భరోసా అందించారని ఎమ్మెల్సీ లక్ష్మణరావు చెప్పారు. వచ్చే ఏడాది రైతులకు ప్రభుత్వం మంచి ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఈ ఏడాది వరకు పాత విధానంలో మాత్రమే ఇన్స్యూరెన్స్ అమలు చేస్తామన్నారు. కేంద్రం సాయంతో వచ్చే ఏడాది మంచి ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేసి రైతులకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఖరీఫ్, రబీ, సమయంలో కూడా రైతులు నష్టపోకుండా ఇన్స్యూరెన్స్ అందేలా చేస్తామన్నారు. బెస్ట్ ఇన్స్యూరెన్స్ పథకం వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామన్నారు. 2016 నుంచి 2019 వరకు అందిన విధంగా ఇన్స్యూరెన్స్ ప్రయోజన ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# జలకళ

>> సాగి వస్తున్న వరద నీటి జలతాకిడి శ్రీశైలం రిజర్వయర్‌లో సందడి చేస్తుంది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 2,29,908 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 22,697 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 2095 క్యూసెక్కుల నీరు మొత్తం 2,54,700 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.శ్రీశైలం నీలంసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంది.శ్రీశైలం రెండవ జలవిద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,784 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం జలాశయంకు మరో 30 అడుగుల నీరు వచ్చిచేరితే డ్యాం నీటిమట్టం గరిష్టస్థాయికి చేరుకుంటుంది.

# నోటీసులు

>> అవినీతిలో కీలక సూత్రదారులకు పూర్తి సహకారాన్ని వాసుదేవరెడ్డి అందించారని సిఐడి ఆరోపిస్తుంది.ఆయనకు సంబంధించిన రికార్డులను ఇప్పటికి సిఐడి స్వాధీనంలో ఉన్నాయంటున్నారు. వాసుదేవరెడ్డి ఎవ్వరెవ్వరికి మద్యం అక్రమాలకు సంబంధించి కీలకంగా దగ్గరగా ఉన్నారో వారిపై దాడులకు సీఐడీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# మారిటానియాలో పడవబోల్తా, 15 మందిమృతి

**అబూజా, జులై 25:** ఆఫ్రికాలోని మారిటానియా సముద్రతీరంలో ఘోర బోటు ప్రమాదం జరిగింది. యూరప్ దిశగా వెళుతున్న బోటు బోల్తా పడి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 150 మంది గల్లంతయినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తాజాగా వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపింది. సుమారు 300 మంది వలసదారులతో వెళుతున్న బోటు మారిటానియా రాజధాని నాఖ్కోట్ సమీపంలో ప్రమాదవశాత్తూ బోలానతపడింది సమాచారం అందుకున్న కోస్టుగార్డు సిబ్బంది 120 మందిని రక్షించినట్లు బుధవారం ఐఒఎం ప్రకటన విడుదలచేసింది. దురదృష్టవశాత్తూ 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపింది. పశ్చిమ ఆఫ్రికాకు చెందిన వేలాదిమంది స్పెయిన్‌కు చెందిన కానరీ దీవులకు వలస వెళుతున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 169129
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
06345 24400 35594 37151 54507
64961 66386 73208 81916 91404
4th Prize Rs.200/-
0538 1091 2298 2653 4040
4582 4605 5456 7793 8107
5th Prize Rs.100/-
0523 1910 2688 3311 3358
4742 5274 7025 7526 9250
6th Prize Rs.50/-
0231 2171 3539 5672 7309 8608
0355 2245 3699 5702 7322 8652
0377 2306 3749 5847 7483 8739
0393 2341 3812 6124 7524 8959
0923 2359 3936 6139 7664 9372
0925 2642 4001 6151 7730 9418
0992 2708 4013 6254 7751 9508
1145 2777 4119 6311 7791 9509
1291 2838 4301 6330 8089 9562
1361 3132 4621 6395 8103 9571
1365 3133 4728 6611 8231 9619
1407 3239 4876 6621 8256 9716
1441 3340 4900 6747 8275 9723
1816 3434 4991 6749 8372 9735
1869 3436 5083 6765 8373 9828
2001 3499 5419 7085 8378
2077 3518 5521 7197 8392

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 917194
2nd Prize Rs.7000/- 44352
3rd Prize Rs.3500/-
02415 06318 07349 11607 20960
23809 37495 60323 62497 77336
4th Prize Rs.200/-
0237 2212 3327 4171 4844
5298 5980 6943 8123 8211
5th Prize Rs.100/-
0092 0596 2247 5378 5571
5809 7114 8142 8852 9819
6th Prize Rs.50/-
0036 1710 3233 5299 6969 8594
0041 1789 3264 5369 7000 8630
0262 1854 3378 5411 7208 8839
0311 1907 3386 5476 7275 9014
0428 1979 3437 5577 7293 9121
0589 2014 3622 5601 7340 9197
0642 2088 3748 5631 7421 9310
0656 2096 3759 6018 7449 9370
0786 2229 4089 6027 7478 9428
0795 2238 4102 6085 7545 9539
0921 2532 4299 6101 7595 9586
0949 2690 4423 6157 7664 9645
1169 2908 4508 6288 7881 9853
1545 3072 4530 6499 7985 9872
1551 3090 4560 6711 8173 9897
1586 3115 5099 6831 8351
1611 3137 5203 6911 8438

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 349753
2nd Prize Rs.7000/- 36695
3rd Prize Rs.3500/-
01022 20177 28508 28545 28856
31509 55439 60981 70107 79036
4th Prize Rs.200/-
2065 2540 4524 5623 6345
6624 7186 7525 8153 9178
5th Prize Rs.100/-
0157 0814 2040 2301 2914
3814 4877 6039 7564 8040
6th Prize Rs.50/-
0011 1623 3124 5402 6953 8607
0354 1716 3282 5573 7258 8992
0411 1951 3288 5594 7457 9283
0537 2026 3409 5669 7537 9326
0671 2192 3426 5671 7594 9351
0930 2222 3673 5710 7614 9374
0952 2302 3845 6140 7808 9492
0956 2306 3852 6167 7903 9545
0974 2402 4012 6270 7961 9554
1023 2483 4189 6320 8038 9567
1090 2526 4519 6451 8053 9702
1187 2529 4643 6547 8084 9837
1471 2554 4650 6601 8103 9922
1475 2619 4772 6613 8213 9924
1519 2807 4968 6774 8463 9978
1525 2858 5367 6780 8486
1587 3010 5373 6821 8547

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 268847
2nd Prize Rs.7000/- 54630
3rd Prize Rs.3500/-
16403 54747 57355 57924 64127
77611 79277 87142 91699 97684
4th Prize Rs.200/-
0638 1587 2028 2419 2859
4606 6641 8474 8855 9432
5th Prize Rs.100/-
1337 1519 1617 2944 3114
3216 4226 4872 7765 7781
6th Prize Rs.50/-
0120 1801 4114 6209 7479 8934
0137 1833 4311 6241 7899 9096
0186 2004 4354 6286 7976 9101
0347 2015 4408 6305 8007 9116
0350 2071 4521 6398 8106 9189
0351 2205 4543 6618 8177 9304
0542 2291 4636 6742 8178 9361
0643 2405 4903 6864 8185 9362
0661 2474 4945 6875 8188 9368
0776 2569 5040 7000 8349 9424
0867 2607 5316 7048 8422 9480
0884 2835 5410 7137 8423 9486
0900 2936 5572 7245 8497 9676
1076 3225 5747 7265 8562 9714
1381 3430 5881 7352 8670 9808
1446 3787 6169 7363 8787
1463 4099 6205 7448 8860

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 628345
2nd Prize Rs.7000/- 88561
3rd Prize Rs.3500/-
08679 18439 22163 25023 33631
37388 67358 68574 69437 95178
4th Prize Rs.200/-
0612 1800 5775 5830 6109
6397 6467 6564 6571 7296
5th Prize Rs.100/-
2281 2285 3216 3328 5231
6327 6445 7318 8541 9810
6th Prize Rs.50/-
0102 1827 3140 5053 6873 8398
0405 1835 3187 5214 6893 8540
0451 2048 3209 5402 7048 8745
0454 2111 3468 5404 7193 8937
0543 2240 3514 5452 7236 8938
0843 2243 3576 5465 7286 9018
0959 2258 3707 5526 7542 9155
1171 2496 3725 5600 7675 9181
1175 2505 3857 5887 7700 9205
1313 2554 3945 6071 7797 9258
1386 2612 4126 6091 7830 9391
1593 2663 4301 6172 8058 9763
1661 2695 4368 6216 8090 9811
1756 2912 4386 6412 8148 9862
1778 2916 4502 6494 8150 9864
1807 2995 4532 6576 8238
1820 3007 4802 6661 8290

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 442201
2nd Prize Rs.7000/- 82442
3rd Prize Rs.3500/-
05480 25508 33871 36935 37103
42335 49857 68980 75133 81781
4th Prize Rs.200/-
0743 0946 2281 2360 5422
5895 6677 6858 6870 9239
5th Prize Rs.100/-
0522 2794 3283 5261 5938
5991 6251 6492 8563 8836
6th Prize Rs.50/-
0066 0881 3258 5094 7089 8985
0085 0934 3429 5096 7272 9070
0098 0983 3455 5100 7531 9130
0141 1175 3524 5136 7543 9135
0259 1613 3643 5212 7577 9140
0330 1637 3681 5442 7851 9367
0336 1722 3714 5479 7887 9383
0369 1748 3876 5585 8033 9541
0460 2144 3882 5639 8147 9643
0608 2404 4036 5756 8224 9700
0658 2513 4496 6045 8279 9712
0717 2521 4503 6063 8361 9728
0747 2587 4555 6187 8400 9732
0748 2861 4901 6417 8606 9894
0788 3001 4910 6535 8758 9932
0828 3025 4945 6718 8863
0847 3122 5061 6778 8887

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 735818
2nd Prize Rs.7000/- 92306
3rd Prize Rs.3500/-
13466 13923 24233 35153 46293
57732 68925 79897 81399 81658
4th Prize Rs.200/-
1186 1628 2975 3784 4111
5329 5533 6211 6409 6956
5th Prize Rs.100/-
0443 1058 1916 3319 4810
5382 6036 6135 8221 9940
6th Prize Rs.50/-
0131 1611 3475 5905 7221 8816
0148 1989 3639 5922 7239 8869
0195 2109 3818 6073 7376 8886
0298 2330 3914 6113 7536 8944
0321 2474 3968 6133 7667 8958
0338 2542 4370 6190 7749 9162
0371 2622 4664 6328 7838 9194
0381 2647 4693 6387 7905 9241
0579 2678 4760 6416 8101 9250
0658 2811 4902 6497 8189 9366
0883 2957 5178 6683 8363 9378
1045 2976 5203 6745 8392 9625
1123 3101 5426 6751 8468 9868
1267 3149 5628 6869 8469 9911
1348 3155 5731 6982 8490 9937
1403 3164 5796 7156 8604
1545 3189 5844 7170 8812

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 523548
2nd Prize Rs.7000/- 34909
3rd Prize Rs.3500/-
12461 23356 23942 34726 45278
56595 67755 78209 89283 91945
4th Prize Rs.200/-
0644 2833 3016 3051 3376
7653 7886 8250 9677 9832
5th Prize Rs.100/-
0115 1720 2020 2382 5128
6747 8207 9062 9457 9494
6th Prize Rs.50/-
0170 1804 3854 5456 7201 8635
0214 1838 4037 5479 7208 8774
0228 1860 4139 5597 7220 8865
0376 1912 4233 5626 7373 8965
0575 2075 4668 5838 7382 9152
0588 2171 4683 5852 7384 9426
0690 2211 4723 5915 7610 9452
0735 2244 4790 5958 7857 9537
0749 2252 4830 6084 7980 9574
0774 2426 4898 6131 8145 9624
0802 2778 4900 6326 8297 9665
0820 2802 5048 6482 8333 9716
0844 2883 5156 6504 8383 9724
1050 3435 5270 6522 8395 9739
1155 3537 5287 6693 8439 9901
1353 3686 5338 6784 8443
1485 3758 5392 7099 8553

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 883688
2nd Prize Rs.7000/- 50455
3rd Prize Rs.3500/-
01691 07453 17170 21862 54741
69464 77265 82131 83689 89853
4th Prize Rs.200/-
0315 1010 1101 2260 2521
3884 6940 7691 7976 8724
5th Prize Rs.100/-
0294 1782 2445 2716 3076
4049 6599 7613 9933 9952
6th Prize Rs.50/-
0550 2738 4265 5966 7313 8497
0675 2980 4291 6048 7357 9079
0677 3096 4294 6137 7410 9142
0820 3183 4549 6222 7415 9170
0932 3262 4636 6237 7464 9173
1145 3342 4648 6294 7541 9374
1233 3519 4797 6462 7583 9386
1488 3554 4844 6491 7683 9517
1573 3561 4947 6674 7686 9599
1608 3601 5156 6683 7832 9634
1620 3611 5159 6703 7965 9668
1760 3967 5168 6751 8166 9721
1856 3980 5524 6855 8249 9769
2163 4006 5636 7003 8294 9785
2198 4156 5708 7020 8314 9941
2350 4171 5801 7130 8380
2702 4179 5812 7225 8473

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 926800
2nd Prize Rs.7000/- 52728
3rd Prize Rs.3500/-
02416 08413 19178 23949 58216
59160 59760 85023 89049 91684
4th Prize Rs.200/-
2401 3180 3391 3736 4147
4997 5446 6043 8483 9088
5th Prize Rs.100/-
1265 2190 2681 3417 5379
5975 6829 7443 8347 9879
6th Prize Rs.50/-
0360 2356 3424 5419 6844 8480
0543 2363 3433 5508 7147 8553
0845 2420 3604 5546 7172 8758
1076 2425 3641 5804 7179 8775
1144 2586 3698 5986 7391 8904
1159 2611 3800 5989 7492 9075
1278 2624 4251 6005 7515 9082
1667 2890 4380 6015 7706 9227
1703 2931 4670 6032 7861 9320
1747 2940 4700 6223 7884 9384
1752 3101 4775 6227 7939 9399
1776 3114 4812 6260 7979 9624
2049 3154 4971 6299 8052 9730
2093 3193 5009 6586 8147 9806
2168 3300 5033 6595 8166 9895
2210 3397 5039 6752 8251
2347 3405 5201 6818 8256

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:25/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 316393
2nd Prize Rs.1000000/- 736847
3rd Prize Rs.7000/- 56083
4th Prize Rs.3500/-
02615 06873 20342 21298 23665
25049 40638 68365 87440 99752
5th Prize Rs.200/-
1291 2719 3758 4941 6682
7100 7104 7506 8242 8585
6th Prize Rs.100/-
2263 3526 3928 3945 5121
5506 6106 7304 9229 9278
7th Prize Rs.50/-
033 169 292 387 446
598 641 729 889 995
8st Prize Rs.100000/- 316393
9st Prize Rs. 50000/- 16393
10st Prize Rs. 30000/- 6393
11st Prize Rs. 1000/- 393
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 929330
2nd Prize Rs.1000000/- 986964
3rd Prize Rs.7000/- 12643
4th Prize Rs.3500/-
03348 08723 18004 19113 33618
35862 49891 54142 87050 96586
5th Prize Rs.200/-
0591 1001 1169 2068 2218
3117 4431 5051 7436 8586
6th Prize Rs.100/-
0987 0994 2497 2824 3002
4564 5242 5575 6225 8288
7th Prize Rs.50/-
006 166 275 372 432
558 611 767 843 949
8st Prize Rs.100000/- 929330
9st Prize Rs. 50000/- 29330
10st Prize Rs. 30000/- 9330
11st Prize Rs. 1000/- 330
12st Prize Rs. 100/- 30
13st Prize Rs. 10/- 0

# 'డయాఫ్రం' నిర్మాణానికి నిర్ణయం

>> వరం ప్రాజెక్టు తాజా అంచనాలు, డయాఫ్రం వాల్ స్థితిగతులపై కేబినెట్‌లో కీలక సమీక్ష చేసింది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సాయం చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సాయం ప్రకటిస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ క్రమంలోనే పోలవరం ప్రాజెక్టుపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్న క్రమంలో కేంద్ర మంత్రులతో చర్చించాల్సిన అంశాలపై సిఎం చంద్రబాబు కేబినెట్‌లో చర్చించారు.. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2024-25ని ప్రవేశపెట్టారు. ఇందులో ఎపికి మంచి కేటాయింపులే దక్కాయి. బడ్జెట్ 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై వరాల జల్లు కురిసిందని చెప్పాలి. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు చెప్పారు. అంతేకాదు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎపివిభజన చట్టానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సంపూర్ణ సాయం చేస్తామని తెలిపారు. ఎపి రాష్ట్రం, రైతులకు పోలవరం జీవనాడి అని పేర్కొన్నారు. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందని నిర్మలమ్మ వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామన్నారు. హైదరాబాద్–బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామని తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర కెబినేట్‌లో రాష్ట్రానికిజీవనాడి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నూతన ధయాఫ్రం నిర్మించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ నెల 27న ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పెట్టేందుకు మంత్రివర్గం తీర్మానంతప్పనిసరి, దాంతో అత్యవసర కెబినేట్ ఏర్పాటు చేసి ధయాఫ్రంపు ఏకగ్రీవం చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించారు.ఈ నెల 26వ తేది సాయంత్రం సిఎం చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.ఆ రాత్రి అక్కడ బసచేసి, ఈనెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పోలవరం దయాఫ్రం వాల్ నూతన నిర్మాణ ప్రతిపాదన చేస్తారు.

# దారికి రావు

>> చెడ్డపేరు వస్తోందన్నారు. ఎవ్వరిపైనా కక్ష సాధింపు చర్యలుండవన్నారు.చట్టాన్ని చెప్పు చేతల్లోకి తీసుకున్న వారికి న్యాయపరమై అంశాల ఆధారంగానే చర్యలు ఉంటాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రతి అంశాన్ని చర్చిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-07-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా.11.31
ఉత్తరాభాద్ర మ.2.29
వర్జ్యం రా.1.44-3.14
దు.ఉ.8.29-9.21, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.5.20-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

# తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడే బిసిలకు మేలు : మంత్రి సవిత



విజయవాడ, జులై25 (ప్రభాతవార్త): మంత్రి సవితకు వినతి పత్రం అందచేస్తున్న బిజెపి యువమోర్చా నాయకులు ...శం పార్టీకే

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే బిసిలకు మేలు జరిగిందని రాష్ట్రచేనేత జౌళిశాఖా మంత్రి ఎస్.సవిత తేల్చిచెప్పారు. బిజేపి యువమోర్చా నాయకులు గురువారం ఉదయం మంగళగిరిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సమస్యలపై వినతి పత్రం అందచేసారు. వినతి పత్రాన్ని పరిశీలించిన మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బిసిలు అణగదొక్కబడ్డారని ఆరోపించారు. బిసిలకు అందే సంక్షేమపథకాలను పక్కదారి పట్టించి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసారని, రాజకీయంగానూ వేదించారని గుర్తు చేసారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిసిల కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసామని చెప్పారు. బిసిలకు రాజ్యాధికారం ...శం పార్టీకే దుక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో యువ మోర్చా ప్రధానకార్యదర్శి ఆవుల నాగేంద్ర కుమార్, లీగల్‌సెల్ స్టేట్ కన్వీనర్ చంద్రశేఖర్ యాదవ్, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షులు చిన్ని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**చేనేత ప్రదర్శనకు పకడ్బందిగా ఏర్పాట్లు :**
వచ్చేనెల 7వతేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసే చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్రచేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు. చేనేత ప్రదర్శనకకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసేందుకు గురువారం ఆమె విజయవాడలోని స్టెల్లా కళా శాల, ఏప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. వర్షాలు కురిసేఅవకాశం ఉన్నందున వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృషభం :** పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం:** పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. సోదరుల నుండి కీలక సమాచారం.

**కర్కాటకం :** వ్యవహారాలలో అరోధాలు ఏర్పడిన అధిగమిస్తారు. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వృత్తి, ఉద్యోగాలలో పదోన్నతులు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సాయంతో తొలగించుకొంటారు.

**ధనుస్సు:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. బాకీలు వసులవుతాయి.

**మకరం:** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**కుంభం:**ఆర్థిక వ్యవహారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ధన, వస్తు లాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-7Pg3exHMNWJQEPR.qxd:26-7Pg3exHMNWJQEPR.qxd 01/01/01 7:31 AM Page 1



# బంగారుతాపడం పనులకు 'బ్రేక్'పడిందా?

**- తిరుమలేశుని ఆలయంలో ద్వారపాలకుల తలుపులు,మహాద్వారం, బంగారువాకిలి బంగారుమలాం ఎప్పుడో?**



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారు తాపడం చేయాల్సిన పనులకు "బ్రేక్"పడిందా? అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఎప్పుడో గత ఏడాది పూర్తి చేయాల్సిన ఈ పనులు ఇంకా నాన్చుతూనే ఉన్నారు. ఇప్పటికే తిరుమలేశుని ఆలయంలోపల మహాద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారుమయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలక మండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటి వరకు పనులు మొదలుకాలేదు. అదే సమయంలో గత మార్చినెలలో అప్పటి ధర్మకర్తల మండలి సమావేశంలోనూ 1.69కోట్ల రూపాయలు అంచనాతో బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారు తాపడం చేయాలని నిర్ణయించింది. అయితే ఈ పనులు ఎప్పుడో పూర్తికావలసి ఉన్నా గత ప్రభుత్వం మారడం, ధర్మకర్తలమండలి వైతొలగడంతో ఈ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోతాయి. ఆలయ పవిత్రత పెంపొందించడంలో భాగంగా బంగారుమలాం పనులుచేయాలని నిర్ణయించినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ ముందుకు సాగలేదు. ప్రస్తుతం రోజువారీగా 1.50లక్షలమంది తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో (ఉదయం వేళ సుప్రభాతసేవ, విఐపి బ్రేక్ తప్ప)మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా...గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. రోజువారీగా 75వేల మంది వరకు భక్తులు ఆ వేంకన్న దర్శనం చేసుకోగలుగుతున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. బంగారు స్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. రెండున్నరేళ్ళ క్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారు వాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని, ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకున్నా ఆచరణకు నోచుకోలేదు. మరో రెండునెలల్లో ఏడుకొండలవెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. ఈ సమయంలో ఈ బంగారు తాపడం పనులు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న జె.శ్యామలరావు నేతృత్వంలోని అధికారులు ఆలోచన చేయాల్సి ఉంది. మరీ నూతన ధర్మకర్తలమండలి ఏర్పాటు తరువాత మరోసారి ఈ విషయంగా చర్చించి నిర్ణయం తీసు కుంటారా? అనేది కూడా టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతోంది.



## ఇండియా కూటమితో పొత్తు కోసమే ఢిల్లీకి జగన్: మంత్రి పయ్యావుల

**విజయవాడ,జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియా కూటమితో పొత్తు కోసమే వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ దిల్లీ వెళ్లినట్టు ఉందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శాసనసభ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బుధవారం జగన్ డిల్లీలో ధర్నా చేయడం ఒక ప్రహసనంగా జరిగిందన్నారు. ఆయన చేసిన ఆరోపణలకు అక్కడి మీడియా అడిగిన ప్రశ్నలకు జగన్ జవాబు చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంపై అంత అభిమానం, ఆసక్తి, ఆందోళన ఉంటే తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొకపోతే అసెంబ్లీకి రావొచ్చు కదా అని ప్రశ్నించారు. దిల్లీ నుంచి అమరావతికి వచ్చిన జగన్ అసెంబ్లీకి రావాలి. ఆయన చెబుతున్న రాజకీయ హత్యల వివరాలు సభలో పెట్టాలి. ఆ అంశంపై చర్చకు సమాధానం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దిల్లీ రోడ్లపై ఏపీలో శాంతిభద్రతల గురించి గగ్గోలు పెట్టడం దేనికి? రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అందులో శాంతిభద్రతలఅంశంపై శ్వేత పత్రం విడుదల చేస్తున్నాం"అని పయ్యావుల తెలిపారు. జగన్ అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడు తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు పూర్తి రక్షణ కల్పిస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు మెరుగైన సేవల దిశగా అడుగులు

**- టిటిడి అదనపు ఇఒగా వెంకయ్యచౌదరికి కీలక బాధ్యతలు**



**తిరుమల,జులై 25 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఇఒగా మరో కీలక ఐఆర్ఎస్ అధికారి సిహెచ్. వెంకయ్య చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను కీలకపదవిలో నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం తిరుమల జెఇఒ పోస్టును గత వైసిపి ప్రభుత్వం ఏకంగా అదనపు ఇఒ పోస్టు సృష్టించి ఆ స్థానంలో అప్పటి డిఆర్‌డిఇఎస్ అధికారి ఏవి ధర్మారెడ్డిని కీలకంగా వ్యవహరించేలా నియమించిన విషయం విదితమే. ఆయనను తప్పించడంతో గతకొంత కాలంగా ఆ పోస్టు ఖాళీగానే ఉంది. అయితే జెఇఒ పోస్టుకు ఐఏఎస్ అధికారి నియామకం అవసరం. కానీ రాష్ట్రంలోని ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం తిరుమల జెఇఒ పోస్టును అదనపు ఇఒ పోస్టుగా కొనసాగిస్తూ ఆ స్థానంలో మంచి సమర్థత, పాలన దక్షత కలిగిన ఐఆర్ఎస్ అధికారి సిహెచ్. వెంకయ్యచౌదరిని గురువారం నియమించింది. కేంద్రం నుండి ఇటీవల డిప్యూటేషన్‌పై ఆయన రాష్ట్రానికి వచ్చారు. శనివారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. గత ఐదేళ్లలో తిరుమలలో పాలన, భక్తులకు కల్పించిన దర్శనాలు, అనుసరించిన విధానాలు ,టిటిడిలో లోపభూయిష్టాలపై ఇప్పటికే ప్రక్షాళన చేపట్టిన ప్రభుత్వం గతనెలరోజులక్రిందట టిటిడి ఇఒగా సీనియర్ ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును నియమించిన విషయం విదితమే. మళ్ళీ అంతే సమర్థత కలిగిన వెంకయ్యచౌదరిని నియమించడం టిటిడి వర్గాల్లో కొంత ఆనందం వ్యక్తమవుతోంది. దేవుని చెంత సేవచేసుకునే భాగ్యం కలగడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని, బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమలలో భక్తులకు మెరుగైన దర్శనం, వసతి సౌకర్యాలు కల్పించేందుకు పూర్తిగా దృష్టి పెడతానన్నారు. మూడేళ్ళపాటు ఈ పదవిలో ఆయన కొనసాగుతారు.

## కర్ణాటక భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- మైసూరు మహారాణి ప్రమోదదేవి



**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్న కర్నాటక రాష్ట్రభక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇంకా కర్నాటక సత్రాలు కూడా అందుబాటులో ఉంటాయని మైసూరు మహారాణి ప్రమోదదేవి తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో తెలుగు,కర్నాటక ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆకాంక్షించారు. తిరుమలలో పల్లవోత్సవంలో పాల్గొన్న మైసూరు మహారాణి గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో మేఘాలయ హైకోర్టు సిజె జస్టిస్ వైద్యనాథన్



**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించినట్లు మేఘాలయ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైద్యనాథన్ తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో సాంప్రదాయ దుస్తులు ధరించి జస్టిస్ వైద్యనాదన్ కుటుంబంతో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'నరేగా' పెండింగ్ బిల్లులు విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీకూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నా ఉపాధి హామీపథకం నిధులను విడుదల చేసింది. 2014-19 మధ్య పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసింది. నరేగా (ఉపాధి హామీ పథకం) పనులు చేసిన వారికి పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లను నేడు విడుదల చేసింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ మేరకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నిధులు విడుదల చేశారు. ఏపీలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీఅధికారంలో ఉంది. ఆ తర్వాత వైసీపీ 2019 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే నరేగా బిల్లులు విడుదల కాలేదంటూ సర్పంచిలు, సంబంధిత యంత్రాంగం గత అయిదేళ్ళగా ఆందోళన చేస్తోంది. ఈ క్రమంలో ఈ బిల్లులను తాము అధికారంలోకి వస్తే చెల్లిస్తామని తెలుగుదేశం పార్టీ. జనసేన, బీజేపీ ఎన్నికల ప్రచారం సందర్భంలో స్పష్టం చేసింది.

# అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పలు కీలకాంశాలపై చర్చ



స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయ వాడ. జూలై 25, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ లో గురువారం పలు కీలక అంశాలపై ప్రశ్నోత్తరాలు కొనసాగాయి.. టీడీఆర్ బాండ్లపై చర్చ జరిగింది. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. బి.విరుపాక్షి, డాక్టర్ దాసరి సుధలు ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా వాటిని భర్తీ చేస్తున్నట్లు మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తెలిపారు. ప్రత్యేక అవసరతల ఉన్న విద్యార్థుల నియామకాలపై కూన రవికుమార్, సంఘ విద్రోహశక్తుల నియంత్రణపై బత్తుల రామకృష్ణ, విశాఖపట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్‌పై పెన్మెత్స విష్ణుకుమార్ రాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులుపై తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బి.విరుపాక్ష, విశ్వేశ్వరరాజులు అడిగిన

### జీరో అవర్ రద్దు, సావధాన తీర్మానాలపై చర్చ

ప్రశ్నలకు ఆయా శాఖల మంత్రులు లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు. టీడీఆర్ బాండ్లపై చర్చ జరిగిందిఈ చర్చలో భాగంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 2019 నుంచి 24 వరకూ 3306 టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని దీనిపై శాఖాపరమైన చర్యలు, ఏసీబీ విచారణకు ఆదేశించామన్నారు. ఏసీబీ రిపోర్టు ఇంకా రావాల్సి ఉందని..తణుకులో ముగ్గురు అధికారులను ఈ వ్యవహారంలో సస్పెండ్ చేశామన్నారు. టీడీఆర్ బాండ్ల వెనకున్న వ్యక్తులు ఎవరనేది మనందరికి తెలుసని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. తణుకు పురపాలక సంఘంలో 61 బాండ్లు జారీ చేశారని దీని విలువ తీసుకుంటే టీడీపీ హాయంలో 6000 గజాలకు మాత్రమే బాండ్లు ఇచ్చామన్నారు. గతంలో సంవత్సర కాలంలోనే 1 లక్ష, 48 వేల 400 గజాలు వరకూ బాండ్లు ఇచ్చారన్నారు. జగనన్న కాలనీ పేరుతో 25 కోట్లకు బాండ్లు ఇష్యూ చేశారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో సూత్రధారి ఎవ్వరో తేల్చారా లేక అధికారులపై చర్యలు మాత్రమేనా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ భూములన్నీ సంవత్సర కాలంలోనే చేతులు మారాయని, రిజిస్ట్రేషన్లు చేశారని పేర్కొన్నారు. ఈ భూముల పరిస్థితి తెలియజేయాలని కోరుతున్నామని మంత్రి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలలో భాగంగా అడిగారు. టీడీఆర్ బాండ్ల విషయంలో సూత్రధారులు, పాత్ర ధారులపై చర్యలు తీసుకోవాలని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య డిమాండే చేశారు. విశాఖలో మాడిఫికేషన్‌ను ఆసరాగా తీసుకొని రెస్ట్రిక్టడ్ జోన్లకు టీడీఆర్ బాండ్లు జారీ చేశారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. విశాఖపట్నం మెయిన్ రోడ్డు మీద సీబీసీఎన్సీ అనే క్రిస్టియన్ మైనార్టీ సంస్థ ఉందని ఈ రోడ్డుకు 60 కోట్ల టీడీఆర్ బాండ్ల ఇష్యూ చేశారని అన్నారు. ఈ విషయంలో చిన్న బిల్డర్లను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్ళారని తెలిపారు.

## 2019-24 మధ్య పెండింగ్ బిల్లులు రూ.1,41,588 కోట్లు

**ఆర్థిక వ్యవస్థపై నేడు శ్వేతపత్రం విడుదల**

**విజయవాడ.జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 26న ఆర్థిక శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఆయా సమీక్షల్లో లభించిన సమాచారాన్ని అనుసరించి 2019-24 మధ్య రూ.1,41,588 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిండి. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు రూ.వేల కోట్లలో ఉన్నట్లు తేల్చింది. పెండింగ్ బిల్లులో రూ.93 వేల కోట్లు సీఎఫ్ఎంఎస్‌లోకి అప్‌లోడ్ చేయలేదని ప్రభుత్వం పేర్కొంది. రూ.48 వేల కోట్ల మేర బిల్లులు అప్‌లోడ్ చేసినా చెల్లింపులు చేయలేదని తెలిపింది. నీటి పారుదల శాఖ, పోలవరం బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పింది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు శ్వేతపత్రంలో వెల్లడించనుంది. వివిధ ప్రాజెక్టులకు చెందిన రూ.19,324 కోట్ల మేర బకాయిలు గుర్తింపు. ఆర్థిక శాఖ నుంచి రూ.19,549 కోట్ల బిల్లుల పెండింగ్. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.14 వేల కోట్లకు పైగా బకాయిలు మున్సిపల్ శాఖలో రూ.7,700 కోట్లకు పైడా బకాయిలు గుర్తింపులోకి వచ్చాయి. అసెంబ్లీ సెషన్లు ఆఖరి రోజు శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయం తరువాత సీఎం చంద్రబాబు స్వయంగా శ్వేత పత్రాన్ని విడుదల చేస్తారు. ఇప్పటికే ప్రభుత్వం ఆరు అంశాలపై శ్వేతపత్రాలను విడుదల చేసింది. వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రాలను నేరుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతి, భూగర్భఖనిజాలు, ఇసుక పాలసీ, రెవన్యూ వ్యవస్థ. మద్యం పాలసీ లపై సీఎం శ్వేత పత్రాలను విడుదల చేసారు.

## అధికారులు భూప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ల సమీక్షలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా



సమావేశంలో మాట్లాడుతున్న సిఎస్ సిసోడియా

**మదనపల్లె, జులై 25 ప్రభాతవార్త :** భూ ప్రక్రియ విభాగానికి సంబంధించి జిల్లా కలెక్టర్ల నుంచి కిందిస్థాయి రెవెన్యూ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ(రెవెన్యూ)సిసోడియా తెలిపారు. గురువారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు, ఆయా జిల్లాల ఆర్డీఓలు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశంలో సిఎస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డికేటి, చుక్కల భూములు, 22-ఎ విభాగానికి సంబంధించిన భూప్రక్రియలో అధికారులు అందరూ జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో దస్త్రాల భద్రత కూడా పాటించాలన్నారు. భూ విభాగానికి సంబంధించి బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధితులకు న్యాయం చేయాలన్నారు. 22-ఎ విభాగానికి సంబంధించి చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధి లోని రికార్డులను పకడ్బందీగా నిర్వహించా లన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూశాఖ అత్యంత కీలకమైందని ప్రతి ఉద్యోగి రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజుల్లో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రికార్డులను భద్రపరచాలన్నారు. 20 ఏళ్ళు పూర్తి కాక ముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వరాదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లు అయితే సర్వే చేయించాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రతి ధరఖాస్తు ఆన్‌లైన్ చేయించాలన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి అంశాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు.

### రైల్వే ట్రాక్‌మెన్ మృతిపై విచారణ

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైలు మార్గాల నిర్వహణ విభాగంలో ట్రాక్ మెయింటైనర్-4గా పని చేస్తున్న హరిఓం నారాయణ మృతిపై విచారణ కమిటీ విచారణ చ ఏపట్టింది. స్థానిక రైలు మార్గాల నిర్వా హణ(బిజీ) విభాగం ఎస్ఎస్ఇ కార్యాల యంలో గురువారం చేపట్టిన ఈ విచారణకు ఎస్ఎస్ ఇజెఇ సహా మృతునికి సంబంధించిన గ్యాంగ్‌లో పని చేస్తున్న సహచర కార్మికులను11, 12 తేదీల్లో విధుల్లో ఉన్న రైల్వే వైద్య విభాగం సిబ్బందిని కమిటీ సభ్యులు విచారించి నట్లు సమాచారం.

## అవినీతి అరాచకాలే వైఎస్సార్సీ సిద్ధాంతాలు : హోంమంత్రి అనిత



**సచివాలయం,జూలై 25,ప్రభాతవార్త :** సిద్ధాంత రీత్యా రాజకీయ పార్టీలు ఉంటాయి, వైసిపి సిద్ధాంతం ఒక్కటే తప్పులు చేయటమేనని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎందుకంటే వైనాట్ 175అన్న పార్టీని ఈరోజు 11సీట్లకే ప్రజలు పరిమితం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికి ఒక పులివెందుల సామాన్య ఎమ్మెల్యేగా సభలో ఉండలేక తుగ్లక్ రెడ్డి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాచేస్తారట. వైసీపీ కార్యకర్తలు, నేతలు భయపడుతున్నారో లేదో కాని నిద్రలో కూడా రెడ్‌బుక్ అని జగన్ కలవరిస్తున్నారు, అంతా భయపడుతున్నారు. రాష్ట్రానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇస్తుంటే ప్రతిపక్ష హోదా లేకపోయినా ఢిల్లీకి వెళ్ళి ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత చెప్పకుండా, చంద్రబాబుకు మంచిపేరు రాకుండా చేసేందుకు, పెట్టుబడులు రాకుండా చేసేందుకు ఢిల్లీలో తన బృందంతో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టారు. ఎమ్మెల్సీ అనంతబాబు, తోట త్రిమూర్తులు, దువ్వాడ శ్రీనివాసరావు వంటివారు టీంలో ఉన్నారు. వీరు ప్లకార్డులు పట్టుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేయడం సిగ్గుచేటు. 36హత్యలు జరిగాయన్నావు 45రోజుల్లో 4మాత్రమే జరిగాయి హోంమంత్రిగా నేను అంటున్నా...ఆ 36మంది పేర్లు వెల్లడించే ధైర్యం ఉందా అని ఆమె జగన్‌కు ప్రశ్నించారు. జగన్ ఢిల్లీకి వెళ్ళింది ఎందుకో అందరికీ తెలుసు, కేసులు మాఫీ కోసం కాదా? రాష్ట్రప్రజలు కాదు సొంత తల్లి, చెల్లి నిన్ను నమ్మే పరిస్థితి లేదు. వినుకొండలో జరిగింది రాజకీయ హత్యకాదని నీచెల్లి షర్మిల చెప్పింది నిజం కాదా...అసెంబ్లీ ఎగ్గొట్టడానికి ధర్నా ఓడ్రామా.. ప్రజా సమస్యలపై గత ప్రభుత్వం అణచివేత దోరణిలో వ్యవహరించిందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. శాసనమండలిలో లా అండ్ ఆర్డర్, గంజాయి అనే అంశంపై 34పేజీల శ్వేతపత్రం కొత్త ప్రభుత్వం ప్రకటించారు. శ్వేతపత్రంలో ఒక అంశాన్ని మిస్ చేశారు. ప్రజా సమస్యలను గత ప్రభుత్వం అణచివేసింది. రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలో ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగించింది. శ్వేత పత్రంలో ఈ అంశాలు ఎందుకు మిస్ చేశారు. మీరు కూడా ఇలాగే అమలు చేస్తారా? అంటే హోంమంత్రి ఒక మాట కూడా మాట్లాడలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిమ్స్‌కి ఒక స్టేటస్ ఉంది, విభజన ఆంధ్రప్రదేశ్‌లో నిమ్స్ తరహా ఏర్పాటు ఏమైనా ఉందా? 107,108జీవోలను రద్దుచేయాలని డిమాండ్‌చేశాం.

## ప్రారంభమైన తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవాలు

- చంద్రయాన్-3తో పాటు స్పేస్ సక్సెస్‌పై విస్తృత ప్రచారం

**శ్రీహరికోట (తడ), జూలై 24 ప్రభాతవార్త** చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత చంద్రునిపై మన ల్యాండర్, రోవర్‌లు దిగిన సమయాన్ని గుర్తుచేసుకునేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుతోంది. ఆగస్టు 23న ఈ చారిత్రాత్మక ఘట్టం జరగ్గా, అంతకు నెలరోజుల ముందు నుంచే వాడవాడలా విజయోత్సవాలను తలపించే రీతిలో ఇస్రో కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికి ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో రెండురోజుల కార్యక్రమాలు పూర్తి చేశారు. బుధ, గురువారాలలో గుంటూరులో కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ముగింపు కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో విద్యార్థులు, ప్రజలు హాజరైనట్లు ఇస్రో తెలిపింది. ప్రపంచ దేశాల్లో భారత్‌ను శక్తివంతంగా నిలపడం లక్ష్యంగా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు డైరెక్టర్‌గా ఉన్న ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. గుంటూరు చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వం సహకారంతో ఇస్రో, షార్‌లు ఈ కార్యక్రమాలు నిర్వ హించాయి.



ఇస్రో ఆధ్వర్యంలో అంతరిక్ష ప్రయోగాలపై ప్రచారం


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ మార్కెటింగ్ కార్యాలయం - హైదరాబాద్. - #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. (TS), ఫోన్ నెం.040-29701389
एन एफ एल NFL नवरत्न कंपनी

రిఫరెన్స్ నెం: NFL/ZOHYD/ABD/సీడ్ ట్రేడింగ్ 2024-25/01 తేది : 26.07.2024

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన**

**సర్టిఫైడ్ వరి వంగడాల యొక్క కొనుగోలు కొరకు (ఇ-టెండర్)**


NFL, 2024-25 రబీకి, కొత్త సర్టిఫైడ్ వరి వంగడాలు సరఫరా నిమిత్తం తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు యొక్క విత్తన ఉత్పత్తి యూనిట్‌ల నుండి తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో మార్కెటింగ్ కొరకు ఇ-టెండర్ ఆహ్వానిస్తోంది. వివరాలకు వెబ్‌సైట్: https://etenders.gov.in/eprocure/app (ఇ-టెండరింగ్) మరియు www.nationalfertilizers.com (హోమ్‌పేజ్) దర్శించండి. ఇ-టెండరింగ్ విధానానికి అనుగుణంగా టెండర్ డాక్యుమెంట్‌ల బిడ్ దాఖలుకు చివరి తేది: 21.08.2024 మ.13.00 గం. వరకు. ఈ టెండర్‌కు ఏవైనా సవరణ(లు) మా వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రచురించబడును.
ఏ టెండర్ లేదా అన్ని టెండర్‌లు అంగీకారం/తిరస్కారంకు NFLకు హక్కు రిజర్వ్ అయి ఉన్నది.

జోనల్ మేనేజర్ (మార్కెటింగ్)

**NFL : ఒక నవరత్న కంపెనీ**


# కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయించడం శుభపరిణామం :బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

**సచివాలయం,జూలై 25,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15వేల కోట్లు కేటాయించడం హర్షదాయకమని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అన్ని రంగాలను గత జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఆబాధలో నిన్న అసెంబ్లీలో ఓటర్లపై ఒక మాటను మాట్లాడాను. ఓటర్లపై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకున్నాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎవరికైనా ఓటు వేసే హక్కు ఉంటుంది. ఇటువంటివి మరలా పునరావృతం కాకుండా చూసుకుంటా, మధ్యంపై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గత ప్రభుత్వంలో మద్యంలో జరిగిన, అవకతవకలపై సీఎం చంద్రబాబు డిటెయిల్డ్‌గా వివరించారు. లిక్కర్ మ్యానిఫ్యాక్చరింగ్ చేస్తుంది జగన్ బినామీలే. లిక్కర్ స్కామంతా జగన్ కనుసన్నల్లోనే నడిచింది. లిక్కర్‌లో రూ.30వేల కోట్లు జగన్ దోపిడి చేశారు. ఇదే విషయం అసెంబ్లీలో చెప్పాం. లిక్కర్ స్కామ్‌లో సిబిసిఐడి విచారణ చేస్తామని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేవలం రూ.200కోట్లు..మరి ఏపిలో వేలకోట్లు స్కామ్‌కు విచారణ తర్వాత అన్ని విషయాలు బయటకొస్తాం. లిక్కర్ లో క్యాష్ ట్రాన్సాక్షన్ చేయడం వలన వేల కోట్ల స్కామ్ జరిగింది. సిబిసిఐడి ద్వారానే లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు బయటకోస్తాయి. ఈడి సహకారం కూడా తీసుకుంటామనడంతో మరిన్ని వివరాలు బయటకొస్తాయి. అసెంబ్లీలో ఉండాలి కానీ ఢిల్లీ వెళ్ళి ఏం చేస్తారు. లిక్కర్ స్కామ్ బయట కొస్తాదని జగన్ ఢిల్లీ పోయాడు. జగన్ ఇక అసెంబ్లీకి రాడు స్కామ్‌లు బయటపడ తాయనే, రాష్ట్రపతి పాలన రావాలి మరలా సీఎం కావాలి రాష్ట్రాన్ని దోచుకోవాలి ఇదే జగన్ నైజం.




వార్త

> తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.
>
> -మెకాలే

# రైతే రాజు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్ట మొదటి బడ్జెట్‌ను మూడు కీలకాంశాల ఆధారంగానే రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు కొత్తసంవత్సర బడ్జెట్‌ను రెవెన్యూ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో గురువారం ప్రవేశ పెట్టారు. రైతే రాజు, రైతు సంక్షేమమే మాకు ముఖ్యం, రైతును అన్నివిధాలా ఆదుకుంటామని పదేపదే చెపుతూ వచ్చిన పాలకులు అనుకున్నట్లుగానే బడ్జెట్‌లో సింహ భాగం కేటాయింపులు జరిపారు. వ్యవసాయ రంగానికి 72,659 కోట్లు కేటాయించి మాది రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పే ప్రయత్నంచేసారు. వ్యవసాయానికి అనుబంధంగానే ఉన్న ఉద్యానవన శాఖకు 737 కోట్లు, పశుసంవర్ధకశాఖకు 1980 కోట్లు కేటాయించారు. గ్రామీణపాడిపరిశ్రమ అభివృద్ధికి తమవంతుగా అన్నట్లు సాయం జరిగిందనే చెప్పాలి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా విద్య,వైద్యం, సాగు,తాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగాలకు ఆ తర్వాతనే సంక్షేమరంగానికి ప్రాధాన్యతనిస్తుంటాయి. ఈసారి రేవంత్ ప్రభుత్వం వ్యవసాయరంగం తర్వాత ఎక్కువగా సంక్షేమానికే పెద్ద పీట వేసింది. షెడ్యూల్డు కులాల సంక్షేమానికి బడ్జెట్‌లో 33,124 కోట్లు కేటాయించడం, ఎస్టీ సంక్షేమానికి కూడా 17,056 కోట్లు కేటాయించిన ప్రభుత్వం మైనార్టీలను కూడా ఎక్కడా విస్మరించలేదన్న జాగ్రత్తలు తీసుకుంది. మైనార్టీ సంక్షేమానికి 3003కోట్లు, బిసి సంక్షేమానికి 9200 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కారు ఇక తర్వాత గ్రామీణ తెలంగాణకుఅత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందనే చెప్పాలి. పంచాయితీల పరిపుష్టి, గ్రామసీమల అభివృద్ధి కాంగ్రెస్ నినాదం అని పదేపదే ఎన్నికల్లో ప్రచారంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి 29,816 కోట్లు కేటాయించి గ్రామసీమలపై తమకు ఉన్న మక్కువ ఇదేనని సందేశం ఇచ్చింది. వెనుకబడిన తరగతులకు కేటాయింపులు పెంచాలి, రిజర్వేషన్‌కోటాను పెంచాలని పదేపదే వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా ఆ వర్గాల్లో ఎక్కడా విమర్శలు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు బడ్జెట్ కేటాయింపులు చెపుతున్నాయి.వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 9200 కోట్లు కేటాయించారు. వైద్యఆరోగ్య రంగాన్ని మరింతగా పటిష్టంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత ఏడాదికంటే కొంత మేర పెరిగినట్లు కనిపించినా గ్రామీణ తెలంగాణలో వైద్యఆరోగ్యరంగాన్ని మరింతగా పటిష్టంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పత్యేకించి చెప్పనవసరం లేదు. మూడో ప్రాధాన్యతారంగం కింద ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు 16,410 కోట్లుకేటాయించారు. విద్యుత్ కోతలు లేని ప్రభుత్వంగా కొనసాగిస్తామని చెపుతున్న సర్కారు భవిష్యత్తులో ఏవిధివిధానాలు అనుసరిస్తుందనది వేచిచూడాలి. ఇక సాగునీటి రంగానికి 22,301 కోట్లు కేటాయింపులు కొంతమేర పర్వాలేదనిపించింది. వ్యవసాయరంగంతోపాటే రైతాంగానికి అత్యంత కీలకమైన సాగునీటిరంగం రెండోప్రాధాన్యంగా గుర్తించాల్సి ఉంది. సాటునీటికి కొరతలేని వ్యవస్థను నిర్మించాల్సిన ప్రధాన బాధ్యత పాలకులపై ఉంది. ప్రాథమిక స్థాయినుంచి ప్రభుత్వపరిధిలోని విద్యారంగాన్ని ఆమూలాగ్రం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇందుకోసం ఈసారి బడ్జెట్‌లో రేవంత్ సర్కార్ 21,292 కోట్లు కేటాయించింది. గడచిన పదేళ్లలో ఉన్నత విద్యాసంస్థలు అనేకం వచ్చాయి. కొత్తరాష్ట్రానికి కొత్తయూనివర్సిటీల స్థాపన కూడా జరిగింది. విద్యావ్యవస్థలో ఆమూలాగ్రంమార్పులు రాకపోతే భావితరానికి ముప్పు ఎదురవుతుందన్నది ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దీనికితోడు ఎన్నికల హామీల్లో గృహలక్ష్మి, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలతోపాటు పింఛన్లు కూడా నాలుగువేలకు పెంచుతామని రేవంత్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్లకోసం 723 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ఉచితవిద్యుత్‌కు 2418 కోట్లు కేటాయించింది. ఇక ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరాలసరసనచేరిన గ్రేటర్ హైదరాబాద్‌నగరాభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించింది. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు 100కోట్లు,కేటాయించడంతోపాటు మూసీరివర్ ఫ్రంట్ ఆధునీకరణకుఏకంగా 1500 కోట్లకుపైగానే టాయింపులు జరిపారు.మెట్రోకారిడార్ల విస్తరణకోసం 24వేలకోట్లకుపైగా కేటాయింపులు జరపడం రవాణా వ్యవస్థను గ్రేటర్‌కు అనుసంధానం చేసే లక్ష్యంకనిపిం చింది. రీజినల్ రింగ్ రోడ్డు విస్తరణకు కేటాయింపులు పెరిగాయి. ట్రిపుల్ ఆర్ ఉత్తరప్రాంత అభివృద్ధికి 13వేల కోట్లు, దక్షిణప్రాంతానికి 13వేల కోట్లు ఖర్చుచేస్తామని ప్రకటించిన సర్కారు ఇందుకోసం తొలుత 1525 కోట్లనుప్రతిపాదించడం గమనార్హం. అన్నింటికంటే ముఖ్యంగా గ్రేటర్ తాగునీటి అవసరాలకోసం 3385 కోట్లుకేటాయింపులు జరిపారు. మహానగరంలో సామాన్య, మధ్యతరగతికి అందుబాటులో శాటిలైట్ టౌన్‌షిప్‌లు తెస్తామని ప్రకటించారు. ఐటి కారిడార్, పారిశ్రామిక కారిడార్లు విస్తృతంగా పెరుగుతున్న క్రమంలో మహానగ రంలో ఉద్యోగార్థులకు ఇలాంటి టౌన్‌షిప్‌లు ఎంతో అవసరం అని చెప్పక తప్పదు. మొత్తంగా చూస్తే ఎన్నికల్లో ప్రకటించిన హామీల్లో ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్లకు మాత్రమే కేటాయింపులు కనిపిస్తున్నాయి. వృద్ధులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెంచిన పింఛన్లను ఈ బడ్జెట్‌లోప్రస్తావించలేదు. మొత్తంగాచూస్తే బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగం వ్యవసాయానికి కేటాయింపులు జరిపి తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ప్రయత్నాలుచేసిందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

> ఔను మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.
>
> సోక్రటీస్



> అస్పృశ్యత ఒకపాపం. నికృష్టమైన నేరం, ఈ పామును తొందరగా చంపకుంటే, అది హిందూ మతాన్నే మింగేస్తుంది.
>
> మహాత్మాగాంధీ



## ప్రజావాక్కు



### అధ్యక్ష పోటీలో కమలాహారిస్!

అమెరికా ప్రెసిడెంట్ జోబైడెన్ తనకున్న అనేక బలహీనతల వలన, డెమొక్రాట్ల సలహా మేరకు ఎన్నికల పోటీ నుండి విరమించి, తన వైస్‌ప్రెసిడెంట్ అయిన కమలా హారిస్‌ను ప్రెసిడెంట్ పదవికి ప్రతిపాదించడం ముదావహం. దీనితో బుల్లెట్టు గాయం కారణంగా ఇంకా ఎక్కువ ప్రజాదరణ పొందుతున్న డొనాల్డ్ ట్రంప్ గొంతులో వెలక్కాయ పడినట్టేననిపిస్తోంది. హారిస్ కూడా తన అభ్యర్థిత్వాన్ని సవాలుగా స్వీకరించి ప్రజల మనసులను గెలుచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. డెమొక్రాట్లు కూడా తమ సపోర్ట్‌ను తక్కువ చేయకుండా సహకరిస్తున్నారు. రేపు నవంబర్ ఎన్నికలలో ఎవరు గెలుస్తారో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. కమల ఎన్నికయితే మాతృదేశం అయిన భారత్‌తో సత్సంబంధాలు మరింత ధృడపడతాయని ఆశిద్దాం..

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### పునరాలోచన చేయాలి

ఎంబిబిఎస్ బిడిఎస్ అడ్మిషన్ల కొరకు నీట్ ఎగ్జామినేషన్ లీకేజ్‌పై సుప్రీం కోర్టుతీర్పు చాలా విడ్డూరంగానూ విచిత్రంగానూ అనిపిస్తూ ఉంది. కోర్టులు కాగితాలు బేస్ చేసుకొని తీర్పు నివ్వడం ఆనాటి నుండి ఈనాటి వరకు జరుగుతూ వచ్చింది.ప్రభుత్వం ఈవిషయంలో చిత్తశుద్ధితో ఆలోచించాలి. లీకైన నీట్ ఎగ్జామినేషన్ ఆధారంగా కాకుండా ఇంటర్మీడియేట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా లేదా ఇంకే ప్రత్యామ్నాయ ప్రతిభా పాటవాలు ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### రహదారుల మరమ్మత్తులకు వినియోగించాలి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రంలోని ఎనిమిది వెనుకబడిన జిల్లాలకు రూ.50కోట్ల చొప్పున కేటాయించడం హర్షణీయం. వెంటనే ఆ నిధుల మొత్తాన్ని ఛిద్రమైన రహదారుల మరమ్మత్తులకు వినియోగించాలి. కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకుంటూ నియమ నిబంధనలను పాటిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మన పార్లమెంట్ సభ్యులు మరిన్ని నిధుల కోసం గట్టి ప్రయత్నం చేయాలి. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు అంతకు మించి మరోమార్గం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎపి ఆర్థిక ప్రగతికి జవసత్వాలు

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ద్వారా తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న రాష్ట్రానికి కొత్త జవసత్వాలు సంతరించుకున్నాయి. ఎపి రాజధాని అమరావతి అభివృద్ధికి ఈ ఆర్థికసంవత్సరానికి రూ.15వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ రానున్న సంవత్సరాల్లో కూడా మరిన్ని నిధులువిడుదల చేస్తామని ప్రకటించడం హర్షణీయం. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు కల్పించేందుకు విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడర్ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని ప్రకటించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి బాటలు వేశారు.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### అతివృష్టి బాధితులను ఆదుకోవాలి

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతాంగం నష్టపోయింది. మాగాణి పొలాలు నీట మునిగాయి. నీరు నిలిచి పత్తిపంట దెబ్బతింది.దీంతో బెండ,దోస, బీర మొదలైన కూరగాయల పంటలకు ఈ వర్షాలు చెరుపు చేశాయి. భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు విపత్తు నిధి నుంచి తక్షణసాయం అందించాలి. నీటమునిగిన ఇళ్లకు ఉపాధి కోల్పోయినవారిని గుర్తించి ఆదుకోవాలి. అతివృష్టి తెచ్చిన అనర్థం నుంచి అప్పుడే రైతులు, ఇతర వర్గాలు ఊరట చెందుతారు. ఏదో నామమాత్రంగా వారిని పరామర్శించి, అది చేస్తాం, ఇది చేస్తామని వాగ్దానాలు, ప్రకటనలు చెప్పడం కాదు. చెప్పింది చేసి చూపించేవారు కావాలి, రావాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### భ్రష్టు పట్టిన పాలనా యంత్రాంగం!

మంత్రులను మాయచేసేలా కొందరు అధికారుల తీరు ఉందంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గారు వాపోతున్నారు. అలాగే మాట వినని అధికారిని మరో మంత్రి బదిలీ చేసినట్లు వార్త. ఇక ఎమ్మెల్యేల పరిస్థితి అయితే మరింత దయనీయంగా ఉంది. ముఖ్యమంత్రిగారు చట్టపరిధిలోనే సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అంటున్నారు. అసలు చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వారిపైనా, మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్న అధికారులు పైన కఠిన చర్యలు తీసుకుంటే పాలన రౌతు గుడ్డివాడైతే గుర్రం మూడుకాళ్లమీద నడిచిందన్న సామెతగా తయారవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నిర్మలమ్మ పద్దులో సమతూకం లేదా!

**వికసిత్ భారత్ 2047 లక్ష్యం చేధించేందుకు ఉద్దీపన చర్యలు చేపట్టింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 లో ద్రవ్యలోటు 4.9 శాతానికి పరిమితం చేయాలని నిర్దే శించుకుంది. అదే విధంగా వృద్ధిరేటు ఏడుశాతం వరకు ఉండొచ్చని అంచనా వేసింది. కాంగ్రెస్ తల్లిని చంపి బిడ్డను వేరు చేసిందనే భావంతో ఉన్న ప్రధాని కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో అనాథను చేశారనే అభిప్రాయం నెలకొన్నది. రాష్ట్రంలోని కిషన్‌రెడ్డి, సంజయ్ మంత్రులుగా ఉండి కేటాయింపుల్లో గుండుసున్నా రావడమేమిటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మోడీని నమ్మి 8సీట్లు ఇచ్చిన పాపానికి నట్టేటముంచారనుకుంటున్నారు.**



డాక్టర్ సంగని మల్లేశ్వర్

కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టిన మోడీ ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ఒక ఆశ. అనేక నిరాశల మధ్య ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 48.21 లక్షల కోట్లతో బడ్జెట్‌ను నిరాడంబరంగా ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వంలోని భాగస్వామ్య రాష్ట్రాలకు పెద్దపీట వేసింది. మోడీ ప్రభుత్వం భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించుతారని ఆశించారు. ప్రభుత్వం మారినా కేంద్రంలోని బిజెపి తీరు మారలేదు. దశాబ్దంగా రాష్ట్రానికే దక్కింది గుండుసున్నానే. ఇన్నాళ్లు తెలంగాణ, ఎపిలకు విభజన చట్టంలోని అనేక హామీలను నెరవేర్చకుండా దాటవేసిన కేంద్రప్రభుత్వం అధికార పీఠం కిందికి నీళ్లు వస్తాయనే భయంతో ఆంధ్రప్రదేశ్‌ను అందలం ఎక్కించింది. ఏమాత్రం రాజకీయసంకల్పం లేకపోతే ఇలాగే ఉంటుంది. ఈ బడ్జెట్ రైతులకు, తెలంగాణకు ఎంతో కొంత మేలు చేస్తుందని ఎదురుచూసిన వారికి దింపుడు కళ్లం ఆశలే మిగిలాయి. ఇలా ఆశ పెట్టుకోవడానికి కారణాలు లేకపోలేదు. అందులో మొదటిది వ్యవసాయం పండుగలా లేదన్న వాస్తవాన్ని ఆర్థిక సర్వే గుర్తించింది. ఈ పరిస్థితిలో సేద్యం భవిష్యత్ మరింత క్లిష్టతరం కాగలదని కూడా సర్వే అంగీకరించింది. రెండవ పర్యాయం ప్రధాన మంత్రిగా దేశంలో పలు చోట్ల రైతుల ఆందోళనలు మిన్నంటినాయి. ఇది రైతుల అసంతృప్తికి ప్రతిబింబించే పరిణామమే. ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో అన్నదాతలు అసంతృప్తికి లోనైతే ఎలాంటి పరిణామాలు చవిచూస్తారో పార్లమెంట్ ఎన్నికల్లో తెల్సివచ్చింది. అయితే వ్యవసాయానికి ఈ పెంపు రైతాంగానికి ఏ విధంగా ఊతం ఇస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారు. పైగా ఉత్పాదకత, వాతావరణాన్ని తట్టుకునే తొమ్మిది వంగడాలను పెంచడంపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడం ఆనవాయితీ. అంటే వ్యవసాయానికి కావాల్సిన ఇన్‌పుట్స్, సాధనాలు, నీటి పారుదల, విద్యుత్, మౌలిక వసతులు, ఎరువులు వగైరాలపై దృష్టి పెట్టడం ద్వారా అధిక ఉత్పత్తి సాధించడం అందుకు భిన్నంగా ప్రధాని రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తానని, కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతన్నల నడ్డి విరిచింది. 2023-24 సంవత్సరంలో 1,25,036 కోట్లు కేటాయించి ఎన్నో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు, చిన్న పరిశ్రమలకు రుణమాఫీ ప్రకటించిన ప్రభుత్వం రైతులవిషయంలోమాత్రం అలాంటి ఔదార్యం చూపకపోవడంతో వారి మనోభావాలు తీవ్రస్థాయిలో గాయపడ్డాయి. ఈపరిస్థితుల్లో రుణసదుపాయాలు కూడా సరైన ఫలితాలు సాధించడం కష్టం. ఓట్లు దండుకోవడానికి బూటకపు వాగ్దానాలు, అవసరమైన రంగాలకు తక్కువ కేటాయింపులు, సంక్షేమ రంగాలకు కేటాయించిన నిధులను కూడా ఇతరరంగాలకు ఇబ్బడిముబ్బడి కేటాయింపులు చేసి, అంతకన్నా ఎక్కువ కూడా వెచ్చించడం అనే భారత బడ్జెట్ నిత్యస్వభావానికి ఈ బడ్జెట్ అద్దం పడుతున్నది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం,




విద్య, ఉపాధి కల్పన, మధ్యతరహా, చిన్న, సూక్ష్మ పరిశ్రమ రంగాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ప్రకటించిన నిర్మలా సీతారామన్ ఉపన్యాసంలోని అంకెల గారడీని అబద్దాలను,అతిశయోక్తులను విప్పి చూస్తే వాస్తవంగా ఆ రంగాలకు ఒరిగినది ఏమీలేదనే విమర్శ ఉంది.దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పటికీ దేశంలోని కుబేరుల సంపద మాత్రం అంతకంతకూ పెరిగింది. ఒక శాతంగా అత్యంత ధనవంతుల సంపద 95 కోట్ల మంది పేదల సంపద కన్నా నాలుగింతలు ఎక్కువ. దేశంలో ఉన్న 60 శాతం మంది కోటీశ్వరుల వద్ద ఉన్న సంపద మనదేశ బడ్జెట్ 2024-25 కన్నా ఎక్కువగా ఉన్నది. మరోవైపు ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల గురించి మాట్లాడుకుంటున్నప్పుడు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే, మందగమనంలో ఉన్నదని తెలుస్తున్నది. ప్రధాని బాధ్యతలు తీసుకున్న తర్వాత 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి దేశ ఉత్పాదకతను పెంచుతూ ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసేందుకు కార్పొరేట్ పన్నులను తగ్గిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని డంబాచారం చేసినా,అదివాస్తవరూపంలో కన్పించలేదు. దేశంలో చిన్న పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ఆశించిన మేర జరగలేదు. పారిశ్రామిక, కార్మిక సంబంధాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు బలహీనపడినాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టుగా వృద్ధిరేటు నమోదు కాలేదు. ఇది పూర్తిగా రాజకీయ బడ్జెట్‌గా కుర్చీ కాపాడుకునేందుకు బీహార్ రాష్ట్రానికి దాదాపు 60వేల కోట్లు వివిధ రూపాల్లో కేటాయించారు. ప్రధాని అసంబద్ధ విధానాలతో దేశంలో పేదరికం, ఆకలి, దారిద్ర్యాలు పెరిగిపోయాయి. ఈ పేదరికం కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా చేరడం ఆందోళన కలిగించే విషయం. నిరుద్యోగిత రేటు పెరుగుతున్న వేళ వ్యతిరేకతను తగ్గించుకోవడానికి ఉపశమనాన్నిచ్చే ప్రకటనలు చేసింది. భవిష్యత్ కాలం కోసమైనా తాజా బడ్జెట్ ఊపిరిపోస్తుందని ఎదురు చూసి ప్రయోజనం లేకుండాపోయిందని సబ్బండ వర్గాలు దుయ్యబడుతున్నాయి. గత పదేళ్లుగా దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయం ఈబడ్జెట్‌లో మరోసారి పునరావృతం అయింది. కులగణన, జనగణనపై బిజెపి చూపుతున్న వివక్ష మరోమారు రుజువు అయింది. కులగణనకు కట్టుబడి ఉన్నామని చెప్పే ఇండియాకూటమి నిలదీసి, ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. బిజెపి, బిఆర్‌ఎస్ లోపాయికారి ఒప్పందంలో పదహారు సీట్లు కట్టబెట్టనందుకు తెలంగాణపై వివక్షతో మొండిచెయ్యి చూపింది. రాజకీయ పక్షపాతం చూపించడంలో బిజెపికి కొత్తేమీకాదు. వెన్నతో పెట్టినవిద్య. విభజన చట్టంఅంటే కేవలం ఎపిని చుట్టంలా చూసి, తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది. తెలుగు రాష్ట్రం కోడలు తెలంగాణ పేరును ప్రస్తావించడానికి కూడా ఇష్టపడలేదు. సబ్ కా సాత్ సబ్ కా నిరాశ్ అన్న రీతిలో ఏ వర్గాన్నీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. నాడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా మోడీని కలవలేదని, అడగలేదని చెప్పుకొచ్చే బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వివిధ అంశాలపై ప్రతిపాదనలతో ఎన్నోసార్లు కలిసినప్పటికీ తెలంగాణకు భరోసా కల్పించడంలో సవతి ప్రేమ చూపింది. డబుల్ ఇంజన్ సర్కార్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. వికసిత్ భారత్ 2047 లక్ష్యం చేధించేందుకు ఉద్దీపన చర్యలు చేపట్టింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం 2024-25 లో ద్రవ్యలోటు 4.9 శాతానికి పరిమితం చేయాలని నిర్దేశించుకుంది. అదే విధంగా వృద్ధిరేటు ఏడుశాతం వరకు ఉండొచ్చని అంచనా వేసింది. కాంగ్రెస్ తల్లిని చంపి బిడ్డను వేరు చేసిందనే భావంతో ఉన్న ప్రధాని కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో అనాథను చేశారనే అభిప్రాయం నెలకొన్నది. రాష్ట్రంలోని కిషన్‌రెడ్డి, సంజయ్ మంత్రులుగా ఉండి కేటాయింపుల్లో గుండుసున్నా రావడమేమిటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలు మోడీని నమ్మి 8సీట్లు ఇచ్చిన పాపానికి నట్టేటముంచారనుకుంటున్నారు. ●

# అసమానతలు లేని సమాజం కులగణనతోనే సాధ్యం

ఎం.సురేష్ బాబు


ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ ప్రభుత్వం సత్వరమే సమగ్ర కులగణన చేపట్టి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాలి.తెలంగాణలో సమగ్ర కులగణన సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం కూడా ప్రవేశ పెట్టింది. ఈ కులగణన తీర్మానానికి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ కులగణన సర్వే రాష్ట్రంలో ఆయా వర్గాల వారీగా ప్రజల వివరాలు, వారి ఆర్థిక స్థితిగతులు, వాళ్లు పొందుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వం సేకరించనుంది. ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారుఉన్నారు.వారి ఆర్థిక పరిస్థితితోపాటు వారి ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి అని పూర్తి వివరాలు సేకరించనున్నారు. దీనివల్ల ప్రస్తుతం అమలయ్యే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకే చేరుతున్నాయా లేదా అవకతవకలు జరుగుతున్నాయా? అన్న విషయాలపై ఓ క్లారిటీ రావడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన కొత్తపథకాల విషయంలో ఏసామాజిక వర్గానికి ఎంత న్యాయం చేయాలన్న సమాచారం కూడా దొరుకుతుంది. దీంతో అన్యాయం జరిగిన వర్గాలకు న్యాయం చేకూరే ఛాన్స్ ఉంటుంది. వీటితోపాటు రాజకీయ పరంగా ఏ సామాజిక వర్గం వెనుకబడి ఉంది, ఎవరికిఎంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది అన్నఅంశంపై కూడా ఓ స్పష్టత వస్తుంది.ఆధిపత్య శక్తులు తమ దామాషాకు, మూడు, నాలుగు రెట్ల అవకాశాలను నొక్కేస్తున్న నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల రాజ్యాంగ పాలనలో, ఎవరి హక్కుల కోసం వారు, ఎవరి ఆధిపత్యంకోసం వారు పరిమితం అయిపోతుండగా, ఇతరులకు కరివేపాకు లాగే మిగిలిపోతున్న బిసి వర్గం, తమ హక్కులు తాము దక్కించుకోవాలంటే ప్రముఖంగా చేయవలసింది ఏమిటి అనేదానికి సరైన సమాధానం కావాలి. బిసి కులాల అస్తిత్వ నిర్మాణం చిక్కబడాలి. బిసి కులాల మధ్య అంతర్గత ఐక్యత పెరగాలి.ఈ రెండూ జరగడానికి వీలుగా దామాషా హక్కుల కోసం సమిష్టి కృషి కొనసాగిస్తూనే, దొరుకుతున్న అవకాశాలు బిసి కులాల మధ్య సమానంగా పంపిణీ జరగాలి. సరైన నాయకత్వ నిర్మాణం బిసిలకు కావాలి. జాతీయస్థాయిలో బిసిలకు సరైన గుర్తింపు దొరకాలి. అది జాతీయస్థాయిలో బిసి సంఘాన్ని వ్యవస్థీకృతం చేయకుండా వీలుకాదు. ఎంత కృషి చేయగలిగినా ఒకరిద్దరి, లేక కొందరి పరిమిత కృషి మాత్రమే సరిపోదు. వ్యవస్థీకృత నిర్మాణం ద్వారా బిసిల కీలక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలుజరగాలి.అంతిమంగా బిసినాయకత్వంలో బలమైన రాజకీయ వేదిక నిర్మాణం జరగాలి. తద్వారా జాతీయస్థాయిలో బిసిలకు రాజ్యాధికారం చేపట్టాలి. దాంట్లో ఎవరి దామాషా హక్కులు వారికి చెందాలి. ఇదే సమసమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. బిసిలను వారి కర్మకు వాళ్లను వదిలేశారు. కేవలం ఎస్సీ,ఎస్టీల హక్కులకే రక్షణ కల్పించారు. నేడు ఏయే కీలకరంగాల్లో, ఎవరి ప్రాతినిధ్యం ఎంత ఉంది అనే కోణానికి సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, ఈ గణాంకాల పై ఆరోపణలు నిర్ద్వంద్వంగా రుజువు చేశాయి. బిసిలు ఐక్యపడాలి. కేవలం ఎనిమిది శాతం ఉన్నఅగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిం చిన ప్రభుత్వం యాభైయేడుశాతం ఉన్న బిసిలకు 27 శాతం రిజర్వేషన్లకు పరిమితం చేశారు.కులాల కార్పొరేషన్లు ఏర్పా టు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కిందిస్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. ●

# మత్తు నుంచి జగతికి విముక్తి ఎప్పుడు?



ఐ.ప్రసాదరావు

ప్రపంచంలో ఎక్కడైనా మంచి నీళ్లు దొరక్కపోవచ్చు. కానీ ప్రతి చోటా అందరికీఅందుబాటులోమద్యం, మత్తు పదార్థాలు దొరుకుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ వ్యాప్తంగా పది సంవత్సరాలు నిండిన వారి నుండి పండు ముదుసలి వరకూ చాలా మంది మత్తులకు బానిసలైనారు. అనేక శారీరక మానసిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు.అదే సమయంలో కుటుంబసభ్యులకు, దేశానికి పెద్ద సమస్యగా మారుతున్నారు. ఇటువంటి వారిని మత్తు నుంచి విముక్తి చేయడానికి, మత్తు పదార్థాలు అక్రమ రవాణాను అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితిడిసెంబర్ 7, 1987న 42/ 112 తీర్మానం ద్వారా ప్రతీ సంవత్సరం జులై 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరపాలని నిర్ణయించారు. ఈ 2024వ సంవత్సరాన్ని ది ఇవిడెన్స్ ఈజ్ క్లియర్ ఇన్వెస్ట్ ఇన్ ప్రివెన్షన్ అనే థీమ్‌తో జరుపుతున్నారు. వివిధ మత్తులకు బానిసలైన వారిని మామూలు స్థితికి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితి కోరుతుంది. 2021 నివేదిక ప్రకారం కేవలం 12 నెలలు కాలంలో ప్రపంచవ్యాప్తంగా 286 మిలియన్ల మంది మత్తులకు బానిసలైనట్లు తెలిపింది. ఈ మత్తులకు వలే ఈ మత్తుమందు వాడకం విజృంభించి మానవుని నిస్సత్తువగా చేస్తూ సమాజ వినాశనానికి దారితీస్తుంది. ఈ మత్తులకు బానిసలైన వారు వివిధ శారీరక మానసిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గుండెవ్యాధి,లివర్, కేన్సర్, మూత్రపిండాల వ్యాధులు, లుకేమియా, నరాల వ్యాధులు, ఒత్తిడి, హింసా ప్రవృత్తివంటి వివిధ రోగాలతో బాధపడుతున్నారు. కుటుంబానికి భారంగా, సమాజానికి పెద్ద సమస్యగా మారుతున్నారు.ఇక మనదేశంలో సుమారు 69 మిలియన్ల మంది డ్రగ్ అడిక్ట్ అయ్యారని తెలుస్తోంది.గంజాయి, కొకైన్, బ్రౌన్‌షుగర్ వంటి వివిధ మత్తు పదార్థాలను సేవించడం జరుగుతుంది. ముఖ్యంగా 15 నుంచి 64 సంవత్సరాల వయస్సుగల వారిలో ఈ మత్తు పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటుంది. మనదేశంలో సుమారు 21శాతం మంది మగవారు, రెండు శాతం మంది ఇప్పటికే ఆల్కహాల్‌కు బానిసలైనారు. విచిత్రం ఏమిటంటే చాలా రాష్ట్రాలకు మద్యపానమే ప్రధాన ఆదాయ వనరు. అధికారం కోసం పలు పథకాలు ప్రకటించడం, వాటి అమలు కోసం పరోక్షంగా మద్యపానాన్ని పరోక్షంగా ప్రోత్సహించడం.ఆదాయం సమకూర్చుకోవడం ఇదే తంతు. దేశంలో పంజాబ్‌లో దాదాపు ప్రతీ కుటుంబం ఈసమస్యను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్ ఆఫ్ఘానిస్థాన్ వంటి సరిహద్దు ప్రాంతాల నుంచి ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని నైజీరియా, జమైకా వంటి దేశాల నుంచి మత్తుమందులు మన దేశంలో అక్రమ మార్గంలో ప్రవేశిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి భారీఎత్తున గంజాయి దేశవ్యాప్తంగా ఎగుమతి అవుతూ, తరచూ పట్టుబడడం కనపడుతుంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, న్యూఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో విచ్చలవిడిగా మత్తుపదార్థాలు వినియోగం జరుగు



తుంది. ఇటీవలే న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక వ్యక్తి కడుపులో నుండి సుమారు 11 కోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలను బయటకు తీసి, పట్టుకోవడం జరిగింది. అలాగే ఇటీవల బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో మత్తుమందులు కలకలం సంచలనం సృష్టించింది. ఇక ఈ వారంలోనే 'బాసర ట్రిపుల్ ఐటి'లో మత్తు పదార్థాలు సేవిస్తున్న విద్యార్థులు, డాక్టర్లు పట్టుబడ్డారు. నాందేడ్ నుంచి మత్తు పదార్థాలు వస్తున్నట్లు సమాచారం. ఈవిధంగా చదువుకున్న వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, సెలెబ్రెటీలు, సినీ, రాజకీయ ప్రముఖులు, విద్యార్థులు, వ్యాపారస్తులు దాదాపు ప్రతీ రంగాల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ మత్తుపదార్థాలపై కఠినచర్యలు తీసుకోవాలి. చట్టాలు సక్రమంగా అమలు, నేరస్తులపై శిక్షలు కఠినంగా అమలు చేయాలి. ఆన్‌లైన్ వ్యాపారం అందుబాటులోకి రావడంతో ప్రతీ మారుమూల గ్రామాల్లోకి మత్తుమందు సులభంగా చేరిపోతుంది. ముఖ్యంగా మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయిపై ఉక్కుపాదం మోపాలి. గిరిజన ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి. ఆ ప్రాంతంలో ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. పోలీసులు నిఘా పెంచాలి. ప్రత్యేక టాస్కోర్స్ బృందాలు ఏర్పాటు చేసి మరింతగా తనిఖీలు నిర్వహించాలి. రాజకీయ జోక్యం తగ్గాలి. ముఖ్యంగా విద్యాలయాల చుట్టుపక్కల నిఘా పెంచాలి. చాక్లెట్స్, స్వీట్ రూపంలో మత్తుమందు చేరవేస్తున్నట్లు నిఘావర్గాలు చెబుతున్నారు. ఈ సిగరెట్లు రూపంలో మత్తు పెరుగుతుంది. నార్కోటిక్ విభాగం ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలి.కేసులు నమోదుచేస్తున్నా, శిక్షలు మాత్రం నామమాత్రంగా ఉంటున్నట్లు చరిత్ర చెబుతోంది. దీనికి ప్రధాన కారణం నిందితుల్లో చాలా మంది ధనికులు భూస్వాములు సెలెబ్రెటీలు రాజకీయ నాయకులకు సంబంధించిన వారే కావడం గమనార్హం. ఈ చీకటి వ్యాపారం చేస్తున్న వారిలో కూడా ఎక్కువమంది ఈ ధనికులు రాజకీయ నాయకులకు సంబంధించిన వారే కావడం ఇటువంటి పరిస్థితుల్లో ఈ మత్తును వదిలించేది ఎట్లా? ముఖ్యంగా ఇటువంటి చీకటి వ్యాపారాన్ని భూస్థాపితం చేయాలంటే ముఖ్యంగా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉండాలి. రాజకీయ జోక్యం తగ్గాలి. పోలీసులు నిఘా సంస్థలు నిజాయితీగా పనిచేయాలి. చట్టాలు సక్రమంగా అమలుచేయాలి. ప్రజలకు మద్యం సేవిస్తే, మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. డ్రగ్ అడిక్ట్ అయిన వారిని రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స ఇవ్వడం తోపాటు మానసిక ప్రశాంతత చేకూర్చాలి. ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి.వారి అలవాట్లపై దృష్టి పెట్టాలి. సామాజిక మాధ్యమాలపై, స్నేహితులపై నిఘా ఉంచాలి. విద్యార్థులు, యువతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మరెన్నో పదునైనచట్టాలు తయారు చేసి అమలు చేయాలి. సరిహద్దు ప్రాంతాలపై దృష్టిపెట్టాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఎ.ఐ,డ్రోన్స్, రేడార్ వంటి వ్యవస్థల ద్వారా మత్తులకు ముగింపు పలకాలి. ఈవిధంగా మత్తు పదార్థాలు అక్రమ రవాణా, వినియోగం అరికట్టడానికి కుటుంబసభ్యుల నుంచి రాష్ట్ర, జాతీయఅంతర్జాతీయ స్థాయి వరకూ చర్యలు తీసుకోవాలి.అప్పుడు మాత్రమే భవిష్యత్తులో మంచి ఆరోగ్యకరమైన పౌరులు, సమాజం ఏర్పడుతుంది.మోసాలు, హింసలు, దోపిడీ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుంది. నేర ప్రవృత్తి గణనీయంగా తగ్గుతుంది. శాంతియుత జీవనం కోసం, ఆరోగ్య భారత్ కోసం, మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మత్తు నుంచి ఈ జగత్తును విముక్తి చేయాలి. ●

## ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే పోటీల్లో విజేతలు

గుంటూరు స్పోర్ట్స్,జూలై 25,ప్రభాతవార్త : ఐటీవల చెన్నైలో ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. అండర్ 7బాలికల విభాగంలో సమియాపాల్ బంగారుపతకం



గెలుపొందగా, అండర్ 8 బాలికల విభాగంలో కె.ఆదిత్యరాజ్ కాంస్య పతకం,సహస్ర రజిత పతకం,గెలుపొందారు.ఈ.కార్తీక్,మహేష్,విశాల్,ఎన్.సుహాస్ డానియేల్ లు పతకాలు సాధించారు.విజేతలను కరాటే కోచ్ హరి, కె.సురేష్ అభినం

## ఏపి మాల సంఘాల జేఏసి చైర్మన్‌గా అరుణ్‌కుమార్

గుంటూరు విద్య,జూలై 25,ప్రభాతవార్త : ఏపి,తెలంగాణా మాల సంఘాల ముఖ్య జేఏసి నాయకుల ఆత్మీయ సమావేశం అంబేద్కర్ భవన్‌లో జరిగింది.సమావేశంలో గోళ్ళ అరుణ్‌కుమార్ ను ఆంధ్రప్రదేశ్ మాల సంఘాల జేఏసి చైర్మన్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గోళ్ళ అరుణ్‌కుమార్



మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ,ఎస్టీలకు సంబంధించి 27సంక్షేమ పథకాలు రద్దు చేశారని దుయ్యబట్టారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దళితులపై అత్యధికంగా దాడులు జరిగాయన్నారు.టిడిపి పై నమ్మకంతో చంద్రబాబును కలిసి మద్దతు తెలిపి గెలిపించామన్నారు.టిడిపి ప్రభుత్వంలో మాల జాతికి ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించాలని కోరారు.ఏపిలో అత్యధికంగా ఉన్న మాలజాతికి ప్రస్తుత ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు.మాల ఉద్యోగులపై వేధింపులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.టిడిపి పై మాలలకు నమ్మకం సన్నగిల్లేలా చేయొద్దని పేర్కొన్నారు.ఆగస్టు 9న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మాల సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 'స్ఫూర్తిప్రదాత అయ్యంకి వెంకటరమణయ్య'

గుంటూరు కల్చరల్,జూలై 25,ప్రభాతవార్త : గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య నేటి యువతకు స్ఫూర్తిప్రదాత అని హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కెబిఎస్ దుర్గాప్రసాద్ అన్నారు.స్థానిక హిందూ కళాశాల గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సభ జరిగింది.సభకు గ్రంథపాలకుడు సుబ్బారావు అధ్యక్షత వహించారు.వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్



మాట్లాడుతూ జాతీయస్థాయిలో గ్రంథాలయోద్యమాన్ని నడిపి పుస్తకాల విలువను దేశం మొత్తం చాటి చెప్పిన మహనీయుడు అయ్యంకి వెంకటరమణయ్య పంతులని ఆయన దీక్షాదక్షతలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సభలో గ్రంధాలయ కమిటీ కన్వీనర్ సిహెచ్ అరుణ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు,బోటనీ లెక్చరర్ కృష్ణ,ఐక్యూ ఏసి డైరెక్టర్ డాక్టర్ పి.వేణుగోపాల్,పోలంరాజు వెంకటరాము,సహాయ గ్రంథ పాలకురాలు శ్రీజ తదితరులు ప్రసంగించారు.తొలుత అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో పోటీల్లో విఆర్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు స్పోర్ట్స్,జూలై 25,ప్రభాతవార్త : మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ 2024 కరాటే కుంగ్‌ఫూ తైక్వాండో పోటీల్లో తమ విఆర్ హైస్కూల్ విద్యార్థులు 8మంది అద్భుత ప్రతిభను చాటారని విఆర్ హైస్కూల్ విద్యాసంస్థల అధినేత వి.వేంకటేశ్వరరావు పేర్కొన్నారు.హైదరాబాదులో జరిగిన పోటీల్లో విజయం సాధించి గోల్డ్ సిల్వర్ మరియు బ్రోన్స్ పతకాలను సాధించి తమ విద్యాసంస్థ కీర్తి



ప్రతిష్టతలను మరింత ఇనుమడింప చేశారని ఆయన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా పాతగుంటూరులోని విఆర్ హైస్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులను ఘనంగా సత్కరించారు.తమ విద్యాసంస్థలో విద్యతోపాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇచ్చి వారిని దేశం మెచ్చుకోదగిన విధంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పారు.కార్యక్రమంలో కోచ్‌లు కరుణాకర్, అశోక్‌కుమార్,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌వర్సిటీ లైబ్రరీయన్‌కు 'అయ్యంకి', 'వెలగా' పురస్కారం

పొన్నూరు,జూలై 25 ప్రభాతవార్త: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయ అధికారిని ఆచంట రజనీకుమారికు గ్రంథాలయ పితామహుడు,పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య,గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా వెంకటప్పయ్యల పేర్లుతో ప్రతిష్మాత్మకంగా ఇచ్చే గ్రంథాలయ పురస్కారం అందుకున్నారని వర్సిటీ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ పీ.నాగభూణం గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ



అన్నమ య్య సేవా సమితి ఆధ్వ ర్యంలో గుంటూరులోని బృం దావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యామూర్తి డాక్టర్ జస్టిస్ కేజీ శంకర్,డాక్టర్ ఆరేటి కృష్ణకుమారిలు చేతులు మీదుగా గ్రంధాలయ పురస్కారంతో పాటు రూ.10 వేలు నగదు బహుమతిని అందుకున్నారని వెల్లడించారు.ఆచంట రజనీకుమారి గత 28 సంవత్సరాలుగా లైబ్రయన్‌గా ఎంతో విలువైన సేవలు అందించారని,వర్సిటీలో డిజిటల్ లైబ్రరీను ఏర్పాటు చేయటంతో పాటు ఎప్పటికప్పుడు విద్యారుధులు,రీసెర్స్ స్కాలర్,అధ్యాపకులకు అవసరమైన పుస్తకాలను,పరిశోధన పత్రాలను అందజేయటంతో చేసిన కృషికి గాను ఈ పురస్కారం లభించిందన్నారు.అనంతరం గ్రంధాలయం పురస్కారం అందుకున్న అచంట రజనీకుమారిను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ పీ,నాగభూషణం,రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాధన్,ఆయి విభాగాల డీన్లు,అధిపతులు,లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## ప్రైవేట్ పాఠశాలలకు 'తల్లికి వందనం' అభినందనీయం

గుంటూరు కల్చరల్,జూలై 25,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసే అంశంలో సానుకూలత వ్యక్తంచేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి శాసనసభ్యులు,మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణలకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్‌స్కూల్స్ అసోసియేషన్ కో చైర్మన్ రవీంద్రబాబు,రాష్ట్రకోఆర్డినేటర్ బత్తిన మల్లికార్జునరావు,రాష్ట్ర కోశాధికారి చెరుకూరి శ్రీహరి రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగా శ్రీనివాసరావు,గుంటూరు జిల్లా అధ్యక్షులు మురళీ తదితరులు హర్షం ప్రకటించారు.కన్నా లక్ష్మీనారాయణను కలసి దుశ్శాలువాతో ఘనంగా



సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.అసోసియేషన్ నాయకులు సమావేశమై మాట్లాడుతూ మా బడ్జెట్ స్కూళ్ళలో 95శాతం మంది విద్యార్థులు బిపిఎల్ కుటుంబాలకు చెందినవారని అలాంటి విద్యార్థులకు తల్లికి వందనం పథకం శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.తల్లికి వందనం పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించినట్లయితే ఎన్‌రోల్‌మెంట్ తోపాటు అటెండెన్స్ కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో వి.ఆర్.పబ్లిక్‌స్కూల్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు,గుంటూరు తూర్పు,పశ్చిమ డివిజనుల అధ్యక్షుడు నర్రా,రాజేష్,బాలు ప్రసాద్,సురేష్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం: సిబిఐసి,ఏపి పెన్షనర్ల సంఘం

గుంటూరు విద్య,జూలై 25,ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం పెన్షనర్లకు ఎలాంటి మేలు జరగలేదని సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ అండ్ కష్టమ్స్ (సిబిఐసి)ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆరోపించింది.సంఘ నాయకులు గద్దె తిలక్,టి.వివేకానంద మాట్లాడుతూ పెన్షనర్స్‌కు బడ్జెట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్‌ను రద్దుచేయాలన్న డిమాండ్ ను ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోకపోవడం అన్యాయమన్నారు.ఇన్‌కమ్ ట్యాక్స్ కొత్త స్కీమ్‌లో ఇచ్చిన కొన్ని మినహాయింపులు కేవలం కొందరికే ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.బడ్జెట్‌లో 8వ పే కమిషన్ గురించి అసలు ప్రసావనే రాలేదన్నారు.కముటెడ్ వాల్యూ పెన్షన్ కాలాన్ని తగ్గిస్తూ,కొన్ని కోర్టులు తీర్పు ఇచ్చినప్పటికీ,ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన లేకపోవడం విచారకరమన్నారు.కరోనా సమయంలో నిలిపివేసిన 18నెలల డిఏ ఏరియర్స్ గురించి బడ్జెట్లో సానుకూల ప్రకటన రాలేదన్నారు.ఇన్‌కమ్ ట్యాక్స్ సెక్షన్ 80 టిటిబిలో ఇచ్చే రాయితీలు కూడా కనీసం పెంచలేదన్నారు.ఉద్యోగ విరమణ ప్రయోజనాల ద్వారా బ్యాంక్‌ల నుండి వచ్చే వడ్డీలపై ఆదాయపు పను నరద్దు అని చేసిన విజ్ఞప్తిని కూడా పట్టించుకోలేదని అసంతృప్తి వ్యక్తంచేశారు.పెన్షనర్లందరికీ ఇది తీవ్ర నిరాశ పరిచిన బడ్జెట్ అని వారు వెల్లడించారు.

## వర్సిటీ వద్ద హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 25,ప్రభాతవార్త : ప్రముఖ సినీహీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్‌చేస్తూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తూ జేజేలు పలికారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నిర్మాత అట్లూరి నారాయణరావు హీరో రోహిత్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు,యువత అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.టిడిపి అనుబంధ సంఘాల సమన్వయకర్త డాక్టర్ మండూరు వెంకట రమణ మాట్లాడారు. అనంతరం సుమారు 600మందికి అన్నదాన కార్యక్రమం



జరిగింది. వర్సిటీ పీజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సుబ్బారావు,నారా రోహిత్ అభిమాన సంఘ అధ్యక్షుడు ఆరే గోపి చౌదరి,టిఎన్‌టియుసి అధ్యక్షులు వి.విష్ణుప్రసాద్,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కొర్రపాటి అభిషేక్,భవ్య,శిరీష్,గౌస్,హరీష్,టిఎన్‌టియుసి నాయకులు నంబూరు కోటేశ్వరరావు,కోడూరి కనకరాజు,నంబూరు సాంబయ్య,ప్రభాకర్, ఆనంద్,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 25,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 2వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఇన్‌చార్జీ వైస్ చానస్లర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు విడుదల చేశారు.ఈ పరీక్షలకు 9792మంది హాజరు కాగా వారిలో 5670మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు పరీక్షల నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్ రావు మాట్లాడుతూ డిగ్రీ పరీక్షా ఫలితాలను యూనివర్సిటీ వైబ్‌సైట్ లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు ధరఖాస్తు చేసుకునేవారు ఆగస్టు 8వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1240లు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.అలాగే పర్సనల్



వెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.1260లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దరఖాస్తులుచేసుకున్న వారు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా వర్సిటీ డిగ్రీపరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలని సూచించారు.ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలా మణి,ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్య కోల్,సిటిఏ ప్రొఫెసర్ సత్యనారాయణ,రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్,డాక్టర్ భవిత,డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యులో ఘనంగా జాషువా వర్ధంతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 25,ప్రభాతవార్త : పుట్టుక నుంచి తాను ఎదుర్కొన్న అవమానాలను ఆయుధంగా మలచుకొని విశ్వకవిగా ఎదిగిన ఆదర్శనీయుడు గుర్రం జాషువా అని యూనివర్సిటీ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర ఆచార్య పిజే రత్నాకర్ అన్నారు.వర్సిటీలోని బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో వర్సిటీలో గుర్రం జాషువా 53వ వర్ధంతి నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆచార్య రత్నాకర్,ఫూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు హాజరై జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆచార్య రత్నాకర్ మాట్లాడుతూ మన సమాజంలోని



అసమానతలు,వివక్షలు,రుగ్మతలపై సమాజానికి అన్ని వర్గాలకు అవగాహన కల్పించి వాటి నిర్మూలనకు సామాన్యులకు సైతం సన్నద్ధం చేసేందుకు జాషువా కవిత్వం ఎంతో దోహదం చేసిందన్నారు.ఫూలే అధ్యాయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు మాట్లాడుతూ జాషువా కేవలం రచయిత మాత్రమే కాదని గొప్ప సంఘ సంస్కర్త అన్నారు.ఆయన రచనలపై యూనివర్సిటీలో మరింత విస్తృతంగా పరిశోధనలు జరగాలన్నారు.పూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటేశ్వరరావు,డాక్టర్ సిహెచ్ ఇజ్రాయేల్,డాక్టర్ ఎస్ రాజశేఖర్,పరిశోధక సంఘ నాయకులు వై.రాజేష్,ఎన్.శాస్త్రి,సిహెచ్ సునీల్,చంద్రబాబు,ఎన్.ఎ జ్రా,పలువురు ఉద్యోగులు, పరిశోధకులు,విద్యార్థులు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో సంగీత కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 25,ప్రభాతవార్త : వర్సిటీలోని గానగంధర్వ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌లోని మ్యూజిక్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 22శృతులు,ధృవవీణ,చల వీణ అంశాలపై ఒక్కరోజు వర్క్‌షాప్ జరిగింది.పాఠ్యాంశాల్లో భాగంగా ఈ వర్క్‌షాప్ ఏర్పాటుచేసినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ శాఖాధిపతి డాక్టర్ మంజుల తెలిపారు.ఈ వర్క్‌షాప్ కు ఆంధ్రా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్‌లో గెస్ట్



ఫ్యాకల్టీ గా పనిచేస్తున్న డాక్టర్ పి.వి.ఎస్.లక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సంగీతం లోని 22శృతులు,ధృవవీణ,చల వీణ అంశాలపై అవగాహన కల్పించారు.సంగీతం ద్వారా చిన్నతనం నుంచి వృద్ధాప్యం వరకు తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశాలుంటాయన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల్లో సంగీతాన్ని నేర్పించే కలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సంగీతంలో మెళకువలు నేర్చుకుంటే అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకురాళ్ళు డి.మంజుల,పి.పావని లు మాట్లాడుతూ పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా ఇలాంటి వర్క్‌షాప్ తరచూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వీటి ద్వారా విద్యార్థులకు రిసెర్చ్ ఓరియంటెడ్,ఎకడమిక్స్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డీన్ డాక్టర్ జి.అనిత, తదితరులు పాల్గొన్నారు.

## 'వివక్ష పార్టీల నేతలపై దాడులు శోచనీయం'

గుంటూరు విద్య,జూలై 25,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో విపక్ష పార్టీలనేతలపై దాడులు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని,కూటమి దీనికి బాధ్యత వహించాలని,హత్యాకాండ పైన కేంద్రహోమ్ శాఖ చర్యలు చేపట్టాలని,ఏపిలో రాష్ట్రపతి పాలన విధించాలని మోడీ సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నట్లు దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పేర్కొన్నారు.స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడారు,ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఢిల్లీలో వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైస్.జగన్మోహనరెడ్డి చేస్తున్న దీక్షకు దళిత బహుజన పార్టీ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.చంద్రబాబు సీఎం అయిన తర్వాత ఇప్పటి వరకు 35హత్యలు జరిగాయని జగన్ చేసిన ఆరోపణలు వాస్తవమేనన్నారు.దళిత జాతుల పైన ముస్లిమ్స్ క్రిస్టియన్ వర్గంపైన దాడులు జరిగాయని,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో దళిత వాడపైన టిడిపి జనసేన కార్యకర్తలు మూకుమ్మడి దాడిచేశారని ఆరోపించారు.దళిత మహిళపైన హత్యాచార యత్నంకు పాల్పడ్డారని కడప జిల్లాలో టిడిపి నేతలు దళిత మహిళను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేశారని కృష్ణ స్వరూప్ ఆందోళన వ్యక్తంచేశారు.గతంలో టిడిపి నేతలను జగన్



ప్రభుత్వం వేధింపులకు గురిచేశారని,ప్రస్తుతం మా ప్రభుత్వంలో వైసీపీ ఇతర విపక్షాల పార్టీనేతల సంగతీ తేలుస్తామని స్వయంగా రాష్ట్రహోమంత్రి వంగలపూడి అనిత చేత బహిరంగంగానే హెచ్చరికలు చేయిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.పోలీస్ విభాగం ప్రేక్షక పాత్ర పోషించడం శోచనీయమన్నారు.చట్ట వ్యతిరేక పాలన చంద్రబాబు కొనసాగిస్తున్నారి ఆరోపించారు.రాష్ట్రంలో ప్రతీకార హత్యకాండకు ఎన్డిఏ ప్రభుత్వం పాల్పడుతున్నారని,రాజ్యాంగ పాలన నిబంధనలను కాలరాస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో హత్యాకాండ జరుగుతుంటే గవర్నర్ మౌనంగా ఉండడం విచారకరమన్నారు.తక్షణమే స్పందించాలని రాష్ట్రపతి పాలనకు కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు.కేంద్రహోమ్ శాఖ విచారణ కమీషన్ ఏపికి పంపించాలని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు చర్యలు చేపట్టాలని మోడీ సర్కార్‌ను డిమాండ్‌చేశారు.ఈ సమావేశంలో పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి వసంతరావు,రాష్ట్ర కన్వీనర్ గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి మృతికి సంతాపం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 25,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డైలీవేజ్ ఉద్యోగిగా పనిచేస్తూ బదిలీపై వెళ్ళి ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీ నందుపనిచేస్తూ మరణించిన డైలీవేజ్ ఉద్యోగి సిహెచ్ రమేష్ సంతాపసభ రవీంద్రనాథ్ ఠాగూర్ పరిపాలనా భవన్‌లో జరిగింది.ఈ సంతాపసభకు ఇన్‌చార్జీ వైస్‌చానస్లర్ ఆచార్య గంగాధర్‌రావు హాజరై రమేష్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు.రమేష్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేశారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి మాట్లాడుతూ ఉద్యోగి తన కుటుంబానికి ఆధారమని,కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని మెళకువ గలిగి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు.ఇన్‌చార్జ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య ఆర్‌విఎస్ఎన్ రవికుమార్,డైలీవేజ్ యూనియన్ మాజీ సెక్రటరీ నంబూరు సాంబయ్య జెల్లేపల్లి రామకృష్ణ,మద్దిరాల శాంతిశ్రీ,బురదగుంట రత్తయ్య,నేలపాటి రమేష్‌బాబు,ఎస్.సత్యనారాయణ రాజు,ఎంవిఎస్ ప్రభాకర్,గుత్తా సునీల్ కుమార్,వి.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.అక్కారావు, ఎన్.నాగరాజు, బి.రవి,టిస్ టియూసి జిల్లా నాయకులు కోడూరు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవ్వుదాం...నవ్విద్దాం...ఆనందంగా జీవిద్దాం


గుంటూరు కల్చరల్,జూలై 25,ప్రభాతవార్త : హాయిగా నవ్వుదాం,నవ్విద్దాం,ఆనందంగా జీవిద్దాం,నవ్వుల ఆటలు ఆడుతూ,జీవన సంగీతపు మధుర రాగాలను ఆస్వాదిస్తూ హాస్య సామ్రాజ్యాన్ని విస్తరింపచేద్దామని అవగాహన హాస్యవల్లరి బృంద సభ్యులు ప్రతినబూనారు.సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హాస్యవల్లరి కోఆర్డినేటర్ వి.వి.రావ్ మాట్లాడుతూ హాస్యం ఒక



ఆప్తమిత్రుని వంటిదని,అది మనల్ని నవ్విస్తుంది,కవ్విస్తుంది,ఆనందపరవశుల్ని చేస్తుందని ఒక గొప్ప ఔషధంలా పనిచేస్తుందన్నారు.నవ్వు నాలుగు విధాల చేటు అన్న నాటి నానుడి నేడు నవ్వు నలభై విధాల గ్రేటు అన్న సూక్తిగా మారిందన్నారు.రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ నవ్వు ఆరోగ్యదాయిని,ఆనందదాయిని అని నవ్వు ఆరోగ్యంగా ఉండు అంటూ అవగాహన సంస్థ అనేక ఆరోగ్యసభల్లో ప్రచారంచేసుందన్నారు.ఈ సందర్భంగా జోక్స్,హాస్య,వ్యంగ్య,పాటలు,ప్యారడీలతో విద్యాధర్ కుమార్,బాదం బసవగుప్త,మల్లేశ్వరరావు,గూడవల్లి నాగేశ్వరరావు,రేవతి,ప్రమీల,రాధిక తదితరులు అందర్నీ నవ్వించారు.

## రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ 'కనగాల'కు ఘనసన్మానం

కొల్లూరు, జూలై 25, ప్రభాతవార్త: కొల్లూరు వినాయక గుడి నుంచి తిరుమల ఆలయం వరకు 400 కిమీ పాదయాత్ర పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదనరావును తాజాగా కొల్లూరు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు 400 కి.మీ పాదయాత్రలో పాల్గొన్న 60 మంది సభ్యులను కూడ సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కనగాల మాట్లాడుతూ, రాష్ట్రం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత




అమరావతి రాజధానిని లేకుండా చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయలేదన్నారు. ఇలా ప్రజలు పనికొచ్చే పని ఏదీ చేయకుండా రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేసిందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేసిందన్నారు. ఇవన్నీచూసి ఆ వెంకటేశ్వరస్వామిని ఈ ప్రభుత్వం పోయి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి నరపభుత్వం వస్తే పాదయాత్ర చేస్తానని తిరుమల వస్తానని మొక్కుకున్నానని అన్నారు. దేవుడు కరుణించి కూటమి ప్రభుత్వం వచ్చిందన్నారు. కార్యక్రమంలో కొల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, దోనేపూడి బుజ్జి, ధూళిపాళ్ల కృష్ణ, పోతార్లంక కోటేశ్వరరావు, క్రోసూరు అప్పయ్య, రాఘవరావు, చిట్టినేని ప్రసాదన, సతా సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రత్తిపాటి' కృషితో ప్రజలకు మంచినీరు అందించే చెరువులకు సాగర్ జలాలు

చిలకలూరిపేట,జులై25,ప్రభాతవార్త: పట్టణ ప్రజలకు మంచినీరు అందించే రెండు చెరువులలో నీరు అడుగంటిన దశను పరిశీలించిన మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ విషయంపై రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, నాగార్జునసాగర్ కెనాల్స్ ఉన్నతాధికారులు, పల్నాడుజిల్లా కలెక్టర్‌తో సాగర్ కుడికాలువనుంచి చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాలలో ఉన్న ప్రజలు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రత్తిపాటి విజ్ఞప్తితో వారు స్పందించి నాలుగు రోజుల క్రితం సాగర్ కుడికాలువనుంచి తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశారు. కాగా ఆ సాగర్‌జలాలు చిలకలూరిపేట



మంచినీటి చెరువుకు బుధవారం నుంచి వచ్చిచేరుతున్నాయి. గురువారం సాగర్‌జలాలు పూర్తిస్థాయిలో కాలువ ద్వారా, కోటప్పకొండ దగ్గరనుంచి పైపుల ద్వారా చెరువులోకి వస్తున్నాయి. కాలువద్వారా వచ్చే నీటిని నీటి ఇంజన్లద్వారా తోడి చెరువులోకి పంపింగ్ చేస్తున్నారు. దీనితో ప్రస్తుతం చిలకలూరిపేట ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో తాగునీటి కష్టాలు వడ్డెక్కాయి.

## పిరమలైకళ్లర్ కులస్థులను బిసి-ఎ జాబితాలో చేర్చాలని మంత్రికి వినతి

చిలకలూరిపేట,జులై25,ప్రభాతవార్త: పిరమలైకళ్లర్ అనే పేరుతో పిలవబడే కులస్థులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అనేక దశాబ్దాలుగా తినుబండారాలు తయారుచేసి ఊరూరా తిరుగుతూ అమ్ముకుంటూ జీవిస్తున్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయినా ఆ కులానికి గుర్తింపు రాలేదని, ఈ కులంలో నేటికి 80శాతం మంది నిరక్షరాస్యులే ఉన్నారని, కుల సర్టిఫికెట్లు లేనందువలన ఆ కులానికి చెందిన పిల్లలందరూ విద్య నేర్చుకోవడానికి దూరమవుతున్నారని, సమాజంలో గుర్తింపు లేకుండా పోయిందని, ప్రభుత్వం అందించే ఆధార్, రేషన్, ఓటర్ గుర్తింపు ఓటర్ కార్డులు ఉన్నా కులం మాత్రం గుర్తించబడలేదని అన్నారు.



మా కులాన్ని తమిళనాడు రాష్ట్రంలో విముక్తజాతిగా గుర్తించారని అన్నారు. కావున మా కులాన్ని విముక్త జాతుల జాబితా అయిన బిసిఎ లో చేర్చి గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రికి చిలకలూరిపేటలో నివసిస్తున్న పిరమలై కల్లర్ కులసంఘ నాయకులు గురువారం సచివాలయంలో కలసి వినతపత్రం అందచేశారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు సి ఈశ్వర్, కార్యదర్శి సి రాజా, సహయ కార్యదర్శి నటరాజ వెంకటేష్, పల్నాడుజిల్లా అధ్యక్షుడు మాన్ నాట్‌సింగం తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో దోమల నివారణకు ఫాగింగ్

చిలకలూరిపేట,జులై25,ప్రభాతవార్త: పట్టణంలో పలు ప్రాంతాలలో, పలు కాలనీలలో మురుగునీరు నిల్వఉండటం, ఖాళీ స్థలాలలో మొక్కలు పెరిగిఉండటం కారణంగా దోమలు విపరితంగా పెరిగిపోయి ఆ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. గత ఐదు సంవత్సరాలలో వీటిమీద సరైన చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి 45 రోజులు అయిన కొద్దికాలంలోనే ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా స్థానిక శాసనసభ్యులు నిరంతరం కృషిచేస్తున్నారు. పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్తిపాటి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ



విషయంపై మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పలు మార్లు సమావేశాలు నిర్వహించారు. కాగా దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఫాగింగ్ మిషన్ల ద్వారా దోమల నివారణకు దోమల మందు ఫాగింగ్ చేస్తున్నారు.

## మున్సిపల్ విద్యార్థులకు రిడ్ సొసైటీ నోట్ పుస్తకాల పంపిణీ

చిలకలూరిపేట,జులై25,ప్రభాతవార్త: పట్టణంలోని నెహ్రు నగర్‌లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రిడ్ సొసైటీ ఆధ్వర్యంలో అడపా మస్తానమ్మ వర్ధంతి సందర్భంగా వారి మనవరాలు అడపా మాధురి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ విల్సన్, రిడ్ సొసైటీ డైరక్టర్ అడపా రవిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్రహం నాయక్, సొసైటీ సభ్యులు ధనరాజ్, ఖాజావలి, రాజేష్, మోషే, సంఘ పెద్దలు టి



ఏసు, కె రమేష్, జె ఫ్రాన్సిస్, పి యేబు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రత్తిపాటి' నామకరణంతో శివప్రియ నగర్ ముఖద్వారం

చిలకలూరిపేట,జులై25,ప్రభాతవార్త: పట్టణంలో ఎయంజి ప్రక్కన జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గత 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన శివప్రియనగర్ ముఖద్వారానికి స్థానిక శాసనసభ్యులు పేరు పెట్టాలని శివప్రియనగర్ కమిటి సభ్యులు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో తీర్మానించారు. అనంతరం తాత్కాలికంగా ప్రత్తిపాటి పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయించి ముఖద్వారానికి కట్టారు. త్వరలో శాశ్వతంగా ఆ




ద్వారంపై ప్రత్తిపాటి పేరును ఏర్పాటు చేయిస్తామని వారు తెలిపారు.

## రాజకీయ లబ్ది కోసమే జగన్ ఢిల్లీ దీక్షలు : 'కొమ్మాలపాటి'

నరసరావుపేట, జూలై 25 ప్రభాతవార్త : రాజకీయ లబ్ది కోసమే ఢిల్లీలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దీక్షలు చేస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, గంగాధర్, చంద్రశేఖర్, నరసింహారావు తదితరులతో కలిసి కొమ్మాలపాటి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అధికారం పోవడంతో ఇటువంటి దీక్షలకు తెర లేపారన్నారు. వినుకొండలో ఇద్దరు రౌడీషీటర్ల మధ్య జరిగినటువంటి గొడవని ఈ విధంగా రాజకీయాలకు వాడుకోవడం శోచనీయమన్నారు. కుటుంబసభ్యులకు న్యాయం



చేయలేనివారు ఢిల్లీలో దీక్షలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది టిడిపి కార్యకర్తలను వైకాపా హత్య చేసిందన్నారు. రాష్ట్ర సమస్యలపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీలో ఎందుకు దీక్షలు చేయడం లేదన్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో బయటకు రాని ఆయన అధికారం పోగానే ఇప్పుడు దీక్షలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం పూర్తిగా శాంతి, అభివృద్ధితో ముందకు పోతుందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## వైకాపా పాలన మొత్తం అక్రమ కేసులే : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 25 ప్రభాతవార్త : వైకాపా పాలన మొత్తం అక్రమ కేసులేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే అరవింద్‌బాబు గురువారం మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉండి దశాబ్దాలుగా వైద్యసేవలు అందిస్తున్న తనపై గడిచిన ఐదేళ్ళ కాలంలో 17 కేసులు పోలీసులు పెట్టారన్నారు. అయినప్పటికీ ప్రజల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయ పోరాటం చేశామన్నారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 2019-2024 మధ్య కాలంలో శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబునాయుడు శ్వేతపత్రం విడుదల చేశారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ తాను చేసిన కృషి ప్రజల పక్షాన ఫలించిందన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటం జరిగిందన్నారు. అక్రమ కేసులు పెట్టిన



తీరు వైకాపా పాలనకు అద్దం పడుతుందన్నారు. ఎంతో మంది అక్రమ కేసులతో మానసిక క్షోభకు గురయ్యారన్నారు. ఆనాటి ప్రభుత్వం చేసిన అక్రమాలను ప్రశ్నించినందుకే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పోలీసులు పూర్తిగా అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారన్నారు. ప్రజల గురించి ఆలోచించడం నేరమవుతుందా అన్నారు. ఎంతటి అరాచకశక్తులైనా ప్రజాస్వామ్యంలో కుప్పకూలడం ఖాయమన్నారు. ప్రజల కోసం నిలిచే నాయకులకు ప్రజలు సమయం వచ్చినప్పుడు అండగా ఉంటారని 2024 ఎన్నికలు గుర్తు చేశాయన్నారు. తాను ఎప్పుడు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షానే నిలుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇళ్లల్లోకి కాలువ నీరు

నరసరావుపేట, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని లింగంగుంట్ల -2 పంచాయితీ పరిధిలోని రైల్వేట్రాక్ ప్రక్కన ఉన్న 30 ఇళ్ళల్లోకి భారీగా కాలువ నీరు చేరింది. పంచాయితీ కార్యదర్శి



కె.వి.ఎస్.ప్రసాద్‌తో పాటు టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి సమాచారం తెలుసుకొని స్థానికులను పలకరించారు. వరుసగా కురుస్తున్న వర్షపునీరు కాకుండా ఎన్ఎస్‌పి కాలువ పొంగడంతో వీధులన్నీ జలమయం అయినట్లు వారు తెలిపారు. కాలనీకి సమీపంలోని పంపు బావిలో నుండి నీరు వీధుల వెంట ఇళ్ళల్లోకి చేరుతుందన్నారు. పంపు బావికి నీరు పెట్టడం వలనే ఈ పరిస్థితి వస్తుందని స్థానికులు వాపోయారు. సాగర్ కాలువ ఆక్రమణకు గురి కావడం, పూడికతీత పనులు జరక్కపోవడం, గ్రామ పంచాయితీలో నిధులు లేకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. దీంతో టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి తన సొంత డబ్బులతో జేసిబిని తీసుకువచ్చి కాలువను బాగు చేయించారు. ఇళ్ళల్లో నుండి నీరు బయటకు వెళ్లేందుకు గంగుల పెద్దిరెడ్డి కృషి చేయడంతో స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణవేణి కళాశాలకు అటానమస్ హోదా

నరసరావుపేట టౌన్, జూలై 25 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. వివరాలను గురువారం ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. 2024-2025 నుండి 2034 వరకు తమకు అటానమస్ హోదా ఉంటుందన్నారు. పది సంవత్సరాల పాటు




యుజిసి హోదా రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో బోధించడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రావడం, క్రీడల్లో తమ విద్యార్థులు ప్రతిభా వంతులుగా రాణించడం తదితర అంశాలతో హోదా గుర్తింపు లభించిందన్నారు. అటానమస్ హోదా వలన స్వయంగా విద్యార్థులు అవసరమైన విధంగా పాఠ్యాంశాలు పొందుపరచడం జరుగుతుందన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణలు, కోర్సులు నిర్వహించడం, సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదా వలన స్వయంగా పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు సిలబస్ మార్పులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ

## అంజిరెడ్డి హాస్పటల్‌లో 6.5 కిలోల క్యాన్సర్ గడ్డ తొలగింపు

నరసరావుపేట, జూలై 25 ప్రభాతవార్త : నరసరావుపేటలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్లో అరుదైన శస్త్ర చికిత్సను వైద్యులు గురువారం నిర్వహించారు. పెదరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తిరుపతమ్మ తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతున్నారు. కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం అంజిరెడ్డి హాస్పటల్‌కు తీసుకు వచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో క్యాన్సర్‌గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ల్యాప్రోస్కోపి సర్జన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం తిరుపతమ్మకు శస్త్ర చికిత్స చేసేందుకు



నిర్ణయించారు. ఎంతో శ్రమించి 6.5 కేజీల క్యాన్సర్ గడ్డను వారు తొలగించారు. తిరుపతమ్మ ప్రాణాలను నిలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ వైద్య బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిందన్నారు. తిరుపతమ్మ కుటుంబసభ్యులు అంజిరెడ్డి హాస్పటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

విజయపురిసౌత్, జులై 25 ప్రభాతవార్త: తాళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడో మైలు ఆశ్రమ పాఠశాలను ఎంపీడీఓ సరోజినీదేవి గురువారం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఆధార్ క్యాంపును పరిశీలించారు. గ్రామంలోని పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి



సర్పంచ్ బ్రహ్మనాయుడు, సెక్రటరీ వెంకటరామయ్య, చింతకాయల ఆంజనేయులు, నాగేశ్వరరావు, కూరబోయిన రామారావు, పగడాల కోటేశ్వరరావు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు 'కొమ్మాలపాటి'

నరసరావుపేట, జూలై 25 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును గురువారం ఆయన కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నూతనంగా జిల్లా ఎస్పీగా వచ్చిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్‌శాఖ పటిష్ఠమైన శాంతిభద్రతలను పరిరక్షిస్తుందన్నారు. అదే విధంగా దౌర్జన్యం చేసే



వారికి కఠినమైన శిక్షలు పడతాయని తెలిపారు. టిడిపి హయాంలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కనిపిస్తుందని, ఘర్షణలకు, అల్లర్లకు ఎటువంటి అవకాశం ఉండబోదన్నారు. నూతనంగా ఛార్జి తీసుకున్న జిల్లా ఎస్పీ పల్నాడు ప్రజలకు కొండంత భరోసాను కల్పిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

## 'రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి దోహదం'



వినుకొండ,జులై25,ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి ఫలితమే తాజా కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధులు తెచ్చాయని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ అన్నారు. రాజధాని మౌలిక వసతుల కల్పనకు రూ. 15వేల కోట్లు, పోలవరం ప్రాధాన్యం, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, వెనుకబడిన జిల్లాలకు సాయం అందించడం హర్షనీయమని సీఎం చంద్రబాబునాయుడు కృషి ఫలితమే నిధుల కేటాయింపుకు దోహదపడిందని సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డయేరియాపై అవగాహన ర్యాలీ

వినుకొండ,జులై25,ప్రభాతవార్త: మండలంలోని భారతాపురం గ్రామంలో ఎంఆర్‌సి ప్రభాకర్ అధ్యక్షతన స్టాప్ డయేరియా కార్యక్రమంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తోట రమణ పాల్గొన్నారు. సీజనల్ వ్యాదులు




ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగామన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్, బాషా, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, గురుప్రియ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

శావల్యాపురం,జులై25,ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు మండలకేంద్రమైన శావల్యాపురంలో ఆకస్మికంగా పర్యటించారు. తహశీల్ధార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ చేశారు. కార్యాలయాల్లో దస్త్రాల నిర్వహణలో



జాగ్రత్తలు పాటించాలని అధికారులకు ఆదేశించారు. సీజనల్ వ్యాదులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు సత్వరమే అందించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలు తెలియజేస్తూ పలువురు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఎంపిడివో కవిత, డాక్టర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భారీ కేటాయింపు చేసి గౌరవాన్ని పెంచారు'

నూజెండ్ల,జులై25,ప్రభాతవార్త: తాజా కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భారీగా కేటాయింపులు చేసి ప్రధాని నరేంద్రమోడీ ఏపీకి గౌరవాన్ని అధిక గుర్తింపు ఇచ్చారని మండల బిజేపీ అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ అన్నారు. అమరావతి రాజధానికి రూ. 15వేల కోట్లు, పోలవరం కేంద్రమే పూర్తి చేస్తాననడం, విభజన చట్టం హామీలు అమలు చేయడం, యువతకు ఉపాధి కల్పన, వెనుకబడిన



జిల్లాలకు సాయం, పారిశ్రామిక అభివృద్ధికి సహకారం అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ఆధార్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి'


నూజెండ్ల,జులై25,ప్రభాతవార్త: మండలంలోని రవ్వారం గ్రామంలోని సచివాలయంలో జరుగుతున్న



ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎల్‌డివో వెంకటరెడ్డి అన్నారు. ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సవరణలు, బయోమెట్రిక్, అప్డేట్ వంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో టి. వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారుకు ఘన సత్కారం

దుర్గి, జులై 25, ప్రభాతవార్త : దుర్గి తహశీల్దారు రజనికుమారికి ఘన సత్కారం జరిగింది. ఎన్నికల సమయంలో ప్రకాశం జిల్లా నుంచి బదిలీపై దుర్గి వచ్చిన రజనికుమారి తిరిగి పూర్వ స్థానాలకు



వెళ్లాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్తుంది. బదిలీపై వెళ్తున్న తహశీల్దారుకు కార్యాలయ సిబ్బంది పూలమాలలు, శాలువాలుతో ఘనంగా సత్కరించారు. ఇక్కడ కొద్ది నెలలు పనిచేసిన తహశీల్దారు రజనికుమారి ఎటువంటి వివాదాలకు చోటు లేకుండా విధులను నిర్వహించి ప్రజల మన్ననలను పొందారన్నారని కొనియాడారు. తహశీల్దారు రజనికుమారి మాట్లాడుతూ తన ఉద్యోగ కాలంలో సహాయ, సహకారాలందించిన సిబ్బందికి, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు ప్రవీణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కుమారి, విఆర్వోలు జీరయ్య, కిరణ్, రాజు, రత్నరాజు, జానిభాషా, అనిల్‌శాస్త్రీ, విఆర్ఏలు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

july 26MN 7 PG -GNT.qxd:july 26MN 7 PG -GNT.qxd 01/01/01 7:50 AM Page 1



## ఘనంగా తహశీల్దార్‌కు వీడ్కోలు సభ

వెల్దుర్తి, జులై 25 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు చంద్రశేఖర్‌కు సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఎన్నికల విధుల్లో భాగంగా నెల్లూరు నుండి బదిలీపై వచ్చిన చంద్రశేఖర్ తిరిగి పూర్వస్థానానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో డీటీ



రాజశేఖర్ ఇన్‌ఛార్జి తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. వీడ్కోలు సభలో ఎంపీడీఓ నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు విధులను చక్కగా నిర్వహించారని కొనియాడారు. డీటీ రాజశేఖర్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి విషయాన్ని వివరించి ఎన్నికల విధులను చక్కగా నిర్వర్తించేలా తమకు అండదండగా ఉన్నారన్నారు. ఈ వీడ్కోలు సభలో ఏఓ ప్రసాద్, ఈఓపీఆర్డీ మకట్‌లాల్, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తాం: మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు

మాచర్ల, జూలై 25 ప్రభాతవార్త: పట్టణంలో వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు అన్నారు. గురువారం పట్టణంలోని సుద్ధగుంతల కాలనీ,



బురుజుసెంటర్, లింగాపురం కాలనీలో ఆయన పర్యటించారు. ఆయా చోట్ల జరుగుతున్న పారిశుధ్య పనులు ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సిబ్బందితో సైడు కాలువలో పిచ్చి మొక్కలు తొలగించడం, మురుగు కాలువలు శుభ్రం చేయించడంతోపాటు తాగునీరు, వీధిలైట్లు సమస్యలు ఉన్న ప్రాంతాల్లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వార్డుల్లో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కమిషనర్ వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ రిజర్వాయర్‌లో గంబూషియా చేపపిల్లల విడుదల



మాచర్ల, జూలై 25 ప్రభాతవార్త: పట్టణంలోని మున్సిపల్ రిజర్వాయర్‌లో గురువారం పురపాలక సంఘ, మలేరియా యూనిట్ అధికారులు గంబూషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్‌లో దోమలు వృద్ధి నియంత్రణకు గంబూషియా చేపలు తోడ్పడతాయన్నారు. ఈ చేపలు డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమల లార్వాను తినేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ హఫ్జల్‌ఖాన్, మలేరియా యూనిట్ అధికారి లక్ష్మయ్య, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, దానం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీ



మాచర్ల, జూలై 25 ప్రభాతవార్త: పట్టణంలోని శోభిత మెలల ఆసుపత్రిని గురువారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేశారు. ఈకోసం ఆన్‌లైన్ పోర్టర్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీకి వచ్చినట్లు చెప్పారు. ఫైల్స్‌కు సంబంధించిన మందులు, ఆయింట్‌మెంట్లు, ట్యాబులెట్లు గుర్తించామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సునీత, విజయభాస్కర్‌లు పాల్గొన్నారు.

## గంబూషియా చేపపిల్లల విడుదల

గురజాల, జూలై 25 ప్రభాతవార్త: జిల్లా మలేరియా అధికారి రవి రత్నాకర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని తాగునీటి బావులు, పల్నాటి నాగమ్మ దూబ మంచినీటి చెరువులో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గంబూషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్



శ్రీనివాసరావు మాట్లాడుతూ చెరువులు, బావుల్లోని దోమల లార్వాలను ఈ చేపలు తినేస్తాయన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఈ చేపలు దోహదపడతాయన్నారు. ప్రజలు తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని, పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకుడు అంకమ్మరావు, మున్సిపల్ ఏఈ షేక్ మొహ్మద్ ఖాసీం, జూనియర్ అసిస్టెంట్ బీమరాజు, ఫిట్టర్ జక్కా శ్రీనివాసరావు, ఎల్‌టి షేక్ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కుష్ఠునివారణ సర్వే: పీహెచ్‌సీ డాక్టర్ కృష్ణారెడ్డి


రెంటచింతల, జూలై 25 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న లెప్రసీ సర్వే, ఫీవర్ సర్వేలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 42 టీంలను ఏర్పాటు చేసి ప్రతి రోజూ ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికి 690 నివాసాలను సందర్శించి 2475 మందికి పరీక్షలు జరిపామన్నారు. వీరిలో 10 మందికి లెప్రసీ లక్షణాలు కనిపించినట్లు



గుర్తించామన్నారు. వారందరికీ వైద్య పరీక్షలు జరపగా లెప్రసీ కాదని నిర్ధారణ అయిందన్నారు. లెప్రసీ వ్యాధి నిర్ధారణలో భాగంగా రాగి రంగులో ఉండే మచ్చలు, చర్మానికి ఉబ్బెత్తుగా ఉండే మచ్చలు, పొడలు, పొలుసులు, స్పర్శ జ్ఞానం తెలియని మచ్చలు, చర్మంపై జిడ్డుగా ఉన్న మచ్చలు, చెవులు, ముఖం మీద బుడిపెలు ఉన్న యెడల అందుబాటులో ఉన్న ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలకు తెలిపి అవసరమైన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లెప్రసీ నిర్ధారణ అయితే ఆరు నుంచి తొమ్మిది నెలలపాటు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందిస్తామన్నారు. ఇంటింటి సర్వేతోపాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించి అనుమానపు మచ్చలున్న వారిని పరీక్షిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఫీవర్ సర్వేలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్ల నివాస ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆరోగ్య సిబ్బంది సూచించిన జాగ్రత్తలు పాటించి డెంగ్యూ, జ్వరాలు నుంచి రక్షణ పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గోలి పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్‌కుమార్ రెడ్డి, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## 'శిక్షా సప్తాహో'తో నైపుణ్యాల పెంపుదల

రెంటచింతల, జూలై 25 ప్రభాతవార్త: జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నిర్వహిస్తున్న శిక్షా సప్తాహోలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి




చేయాలని ఆర్‌సీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయరాణి కోరారు. గురువారం పాఠశాలల్లో విద్యార్థుల్లో భిన్నత్వంలో ఏకత్వం భావాన్ని పెంపొందించడానికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో పాఠశాలకు వచ్చారు. ఈనెల 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. శిక్షా సప్తాహో ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో మరింత నైపుణ్యాలు పెంపొందించేందుకు దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రోమిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

రెంటచింతల, జూలై 25 ప్రభాతవార్త: రెంటచింతలలోని బీసీ బాలుర, బాలికల హాస్టల్ విద్యార్థులకు గురువారం పీహెచ్‌సీ వైద్యుడు సతీష్‌కుమార్‌రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని 67 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని, వ్యక్తి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సుశీల, అంజి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## బాపట్ల ప్రజల మంచినీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ

బాపట్ల, జులై25, ప్రభాతవార్త: బాపట్ల ప్రజల తాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లాకలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. పట్టనంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ వెంకట మురళీ గురువారం విస్తృతంగా పర్యటించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, నూతన ఎస్ఎస్ ట్యాంకు ప్రతిపాధిత స్థలం, శుద్ధజల కేంద్రం, తాగునీటి సరఫరా విభాగం మురుగునీటి కాలువలు, డప్పింగ్ యార్డ్, పారిశుద్య కార్యక్రమాలు, తదతర ప్రాంతాలలో ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికి శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అధికారులను అదేశించామన్నారు. కొడుబోట్లపాలెం సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 860 మిలియన్ లీటర్లు కాగా ప్రస్తుతం ఎనిమిది



అడుగుల మేర బుదరద మేట వేసిందన్నారు. 100 ఎకరాలలో విస్తరించి ఉన్న ట్యాంకులో పూడికతీత పనులు చేపట్టాలంటే ప్రత్యామ్నాయంగా రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లేదన్నారు. సమీపంలో 100,8 ఎకరాల స్థలంలో చెరువు నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతినాధనలు పంపించడం జరిగిందన్నారు. ప్రైవేటు స్థలం కొనుగోలు చేయడానికి రూ.14లక్షలు అవసరమవుతాయని అంచనాలు వేశామని ఆయన తెలిపారు. పశ్చిమ కృష్ణా డెల్టా నుంచి నీరు విడుదలవుతున్నందున జిల్లాలోని తాగునీటి చెరువులన్ని నింపుతున్నామన్నారు. మరో నాలుగు రోజుల్లో ట్యాంకు పూర్తిగా నిడుతుందన్నారు. పట్టణ ప్రజలకు రెడు నెలలకు సరిపడా నీరు ఉందన్నారు. నీటి అవసరాలకు ఎలాంటి సమస్య లేదన్నారు. అనంతరం జలశుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. జలశుద్ధి కేంద్రంలో కలియతిరిగారు. కాపర్ సల్ఫేట్, బ్లీచింగ్ ప్రక్రియ, క్లోరినేషన్ ప్రక్రియ తదుపరి శుద్ధిజలం తయారి విధానాలు, సరఫరా ప్రక్రియను ఆయన నిశితంఅ పరిశీలించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా రెండు రోజులకు ఒకసారి సరఫరా అయ్యే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాదులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో మురికినీరు దిగువ ప్రాంతాలకు వెళేలా మురికి కాల్వలలో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. మూలపాలెం సమీపంలో 19,50 ఎకరాలలో డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. చెత్త సంపద కేంద్ర వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్వచ్ఛఆంధ్ర కార్పోరేషన్‌నుంచి కేటాయించిన సంబందిత ఏజెన్సీలుచెత్త సంపద కేంద్ర నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.రవీందర్, మున్సిపల్ కమీషనర్ నిర్మల్‌కుమార్, డిఈ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు శిబరం



బాపట్ల, జులై 25, ప్రభాతవార్త: ఉచిత అధార్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీఎల్ఈ ఆసోది సీతారామాంజనేయ రెడ్డి తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు రైలుపేట అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం 5సంవత్సరాల లోపు గల చిన్నారులకు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆధార్‌కు సంబందించిన సేవలను నిర్వహించారు. ఈసందర్భంగా వీఎల్ఈ సీతారామాంజనేయరెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ సేవలను కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ప్రేమలత, జయ, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, సీఎస్సీ సిబ్బందిపాల్గొన్నారు.

## నల్లమల్లలో విత్తనాలు చల్లే కార్యక్రమం

కారంపూడి, జులై 25 ప్రభాతవార్త: చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ అన్నారు. గురువారం కారంపూడి సమీపంలోని నల్లమల్ల అటవీ



ప్రాంతంలో ప్రకృతి ప్రేమికుడు కొమెర అంకారావు ఏర్పాటు చేసిన కోటి విత్తనాలు చల్లే కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని ఉపాధిహామీ సిబ్బంది, కారంపూడి మండల పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నల్లమల్ల అడవిలో విత్తనాలు చల్లారు చెట్లు పెంచే కార్యక్రమం చాలా గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు చాలా చేయాలని డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం నివారించేందుకు చెట్లు పెంచడం వల్ల చాలావరకు కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, పంచాయతీ ఈఓ కసిన్యానాయక్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కారంపూడిలో సైబర్ నేరాలు: అకౌంట్‌లో నగదు మాయం

### -లబోదిబోమంటున్న ఖాతాదారులు

కారంపూడి, జులై 25 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఎకౌంట్లో ఉన్న నగదు మాయం కావడంతో ఖాతాదారుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఎవరికి చెప్పకోవాలో అర్థంకాక ఖాతాదారులు లబోదిబో మంటున్నారు. కారంపూడిలో



ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, చైతన్య గ్రామీణ బ్యాంకులు ఉండగా వేలమంది ఖాతాదారులు తమకు అనుకూలమైన బ్యాంకులు లావాదేవీలు కొనసాగిస్తున్నారు. గత రెండు రోజులుగా కారంపూడిలో సైబర్ నేరాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఖాతాదారులు బోరును మొత్తుకుంటున్నారు. తమ ఖాతాలో నగదు ఉంటే హ్యాక్ చేసి ఖాతాలోని నగదు మాయం చేస్తుండటంతో ఏమి చేయాలో అర్థంకాక ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు కూడా సైబర్ నేరాలపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనబడలేదు. గతంలో పట్టణానికే పరిమితమైన సైబర్ నేరాలు నేడు కారంపూడిలో కూడా కొనసాగడంతో బ్యాంకు ఖాతాదారులు అధికారులను నేరాలపై నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## 'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం'

కారంపూడి, జులై 25 ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులు ప్రబలకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల విస్తరణాధికారి సత్యప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని మిరియాల, ఒప్పిచర్ల, కాచవరం గ్రామాల్లో అవగాహన



సదస్సు జరిగింది. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామానికి నీరు సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. గ్రామాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. కాచవరం గ్రామంలో శ్రీసిమెంట్ నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి భూతేశ్వరరెడ్డి, వెంకటరమణ, రవీంద్ర, సాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభం:కలెక్టర్

బాపట్ల, జులై25, ప్రభాతవార్త: పేదల అకలిని తీర్చే బృహుత్తరమైన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. పట్టణంలోని అన్నా క్యాంటిన్ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ వెంకటమురళీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటిన్లు ఆగస్టు 15వ తేది నుంచి తెరిచెందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసే సమయంలో అన్నా



క్యాంటిన్‌లు పునరుద్దరిస్తామని ప్రకటించారన్నారు. తక్షణమే అమలు పరిచెందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటుందన్నారు. ఆకలితో అలమటించిపోయే నిరుపేదలకు కేవలం రూ.5 రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా బావిస్తున్న అన్నా క్యాంటిన్లు జిల్లాలో ని బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి పట్టణ ప్రాంతాలలో పునరుద్దరించనున్నట్లు వివరించారు. ఆగస్టు రెండో తేది నాటికి నిర్మాణ పనులన్నింటిని పూర్తిచేసి ప్రారంబించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్వాతంత్ర దినోత్సవ నుంచి ఐదు రూపాలయకే భోజనం ఇచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బాపట్ల పట్టణంలోనే గతంలో సుమారు 500 మంది భోజనం చేసేవారన్నారు. స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ సహకారంతో మరింత మందికి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.రవిందర్, మున్సిపల్ కమీషనర్ నిర్మల్‌కుమార్, డిఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల ఉపాధ్యాయురాలు శివలక్ష్మికి డాక్టరేట్



బాపట్ల, జులై25, ప్రభాతవార్త: ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఉప్పాల శివలక్ష్మికి తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. మండల పరిదిలోని నందిరాజుతోట గ్రామానికి చెందిన శ్రీమతి ఉప్పాల లక్ష్మికి డాక్టరేట్ ను గురువారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శివలక్ష్మి మాట్లాడుతూ వర్సిటీ అచార్యులు పి.రేణుక మార్గదర్వకత్వంలో స్టడీ హ్యాబిట్స్, ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ ఇంట్రెస్ట్ ఆఫ్ సెంకడరీ స్కూల్ స్టూడెంట్స్ అనే పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ అచార్య జీవనజ్యోతి వెల్లడించారు. ఈమె పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో అనేక పరిశోధన పత్రాలను సమర్పించినట్లు వివరించారు. అందుకుగానూ నందిరాజుతోట గ్రామస్థులు ప్రత్యేక అభినందనలుతెలిపారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి: మండల వైద్యాధికారి ప్రియాంక

కొల్లిపర, జూలై 25 ప్రభాతవార్త: గర్భిణీలు పోషక విలువలు గలిగిన ఆహారాన్ని తీసుకోవాలని మండల వైద్యాధికారి ప్రియాంక అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం నిర్వహించి గర్భిణీలు



తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ప్రతి నెలా గర్భిణీలు పరీక్షలు చేయించుకోవటంతో పాటు టీకాలు తగిన సమయంలో వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్‌విజిటర్స్ కొండమ్మ, పిహెచ్ఎన్ సుమతి, ఆరోగ్యవిస్తరణ ాధికారి నాగరాజు, హెల్త్ అసిస్టెంటు గంగవరపు శ్రీనివాసరావు, అంగరన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంబూషియా చేపలతో దోమల నియంత్రణకు చర్యలు

### -మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలి, జులై 25చ ప్రభాతవార్త : పురపాలక సంఘ పరిధిలో దోమల నియంత్రణా చర్యల్లో భాగంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో గంబూషియా చేపలను వదలడం ద్వారా లార్వా దశలోనే దోమల ఉత్పత్తిని నియంత్రించ గలుగుతామని, ఆ



దిశగా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. స్థానిక చినరావూరు సత్యనారాయణ పార్కు నందు గల చెరవులో గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రామకృష్ణ, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కమీషనర్ బండి శేషన్నలు గుంబూషియా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ దోమల అభివృద్దిని నియంత్రించే విషయంలో గంబూషియా చేపలు ఏ విధంగా దోహదపడతాయో వివరించారు. మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ పట్టణంలోని వివిధ చెరవులు, కుంటలు, బావులు నీరు నిల్వ ఉండే పల్లపు ప్రాంతాల్లో దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా గంబూషియా చేప పిల్లలను వదిలే కార్యచరణను ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ప్రధానంగా ప్రజలు దోమ కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. దోమల వలన మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదుడు వ్యాపు వంటి వ్యాధులు సంక్రమిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాల్లో దోమల నియంత్రణకు అనుగుణంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, ఎంహెచ్‌ఓ కె.హెలెన్‌నిర్మల, మాజీ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, పేరం సంజీవరెడ్డి, వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, రాజేశ్వరరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, ఉద్యానవశాఖ అధికారి శేషుబాబు, షేక్ నవీద్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'చుండూరుకు బస్సుసర్వీసు కల్పించాలి'

తెనాలి, జులై 25చ ప్రభాతవార్త :తెనాలి నుండి మండల కేంద్రమైన చుండూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని తన్నీరు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ గురువారం ఆర్టీసి డిఎం రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శివశంకర్ మీడియాతో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రం చుండూరులో ఉండటం వలన ఆ ప్రాంతానికి వెళ్ళడానికి ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వేరే విధంగా ప్రయాణించే సదుపాయాలు లేక కాలినడకన వెళ్ళే పరిస్థితి చూస్తున్నామని, పేద వర్గాలకు అందుబాటులో ఉండే ఆర్టీసి బస్సులను తెనాలి నుండి చుండూరుకు పల్లె వెలుగు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయమై డిపో మేనేజర్ రాజశేఖర్ స్పందిస్తూ రూట్‌ను పరిశీలించి బస్సు సర్వీస్సును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో తన్నీరు శ్రీనివాస్, ఎం.వెంకటేష్, హనుమంతరావు తదితరులున్నారు.



## డయేరియా నియంత్రణకు పరిసరాల పరిశుభ్రతే ప్రమాణం

తెనాలి, జులై 25చ ప్రభాతవార్త : డయేరియా వ్యాధి నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన అంశమని జలజీవన మిషన్ కో ఆర్డినేటర తేజ్ సంగీత్ అన్నారు. మండలంలోని అంగలకుదురు జడ్‌పి పాఠశాలలో గురువారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి పట్ల




అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనురాధ, పంచాయితీ కార్యదర్శి నరేంద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్న ఈ అవగాహన కార్యక్రమంలో జలజీవన్‌మిషన్ కో ఆర్డినేటర్ తేజ్‌సంగీత్ డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సురక్షితమైన కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. విద్యార్థులు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని విద్యార్థులకు వివరించారు. అనంతరం డయేరియా నియంత్రణ అవగాహన అంశాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## అతిసార నియంత్రణా చర్యల పట్ల విద్యార్థులు అవగాహనతో మెలగాలి

తెనాలి, జులై 25చ ప్రభాతవార్త : అతిసార నియంత్రణ చర్యల పట్ల విద్యార్థులు అవగాహనతో మెలగాని, ఇంటి నుండే పరిశుభ్రత కొనసాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అతిసార నియంత్రణలో ప్రధాన అంశాలని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న విద్యార్థునుద్దేశించి అన్నారు. స్థానిక బోసురోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అతిసార నియంత్రణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి.దాసరి అధ్యక్షత వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కమీషనర్ బి.శేషన్న తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు తగు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆహారం తీసుకునే ముందు విధిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పురపాలక సంఘం శానిటరీ విభాగానికి సహకరిస్తూ చెత్త సేకరణ వాహనానికి వ్యర్థాలను అందజేయాలన్నారు. ఎంహెచ్‌ఓ డాక్టర్ కె.హెచ్.నిర్మల సంస్థ డైరెక్టర్ మురళీకాంత్ మాట్లాడుతూ పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరికి బాధ్యత అన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, దాసరి విజయకుమారి పాల్గొన్నారు.

## ఫోన్ అందాన్ని లాగేస్తోంది !

కాల్స్, మెసేజ్‌లేమైనా వచ్చాయేమో.. బోర్ కొడుతోంది.. కాసేపు షాపింగ్ చేద్దాం.. ఫోన్ అరచేతిలోకి తీసుకోవడానికి కారణాలెన్నో. అవసరం దగ్గర్నుంచి ఎంటర్‌టైన్‌మెంట్ దాకా ఏది కావాలన్నా గుర్తొచ్చేది అదే! అందుకే అరచేతిని వీడని ఆభరణమై పోయింది. సమయం గడుస్తోందని మురిసిపోతున్నాం కానీ.. అది అందాన్ని లాగేస్తోందని తెలుసా? సూర్యుడి నుంచి వచ్చే అతి నీలలోహిత (యూవి) కిరణాలు చర్మానికి హాని చేస్తాయని తెలుసుగా? ఫోన్ నుంచి వచ్చే హై ఎనర్జీ విజిబుల్ లైట్.. అదేనండి నీలికాంతి కూడా మనకు నష్టం కలిగించేదే. నిజానికి యూవి కిరణాలకంటే ఈ కాంతి ఎక్కువగా చర్మలోతుల్లోకి చొచ్చుకొని పోగలదు అంతేనా..



చర్మకణాలతోపాటు సాగే గుణానికి కారణమైన కొలాజెన్‌నీ దెబ్బతీసి, త్వరగా వృద్ధాప్యఛాయలు వచ్చేలా చేస్తుంది. కొందరిలో బుగ్గలు, ముక్కు మీద నల్లని మచ్చలు వస్తాయి. హార్మోనుల్లో అసమతుల్యత, ఎండలో తిరగడం కారణాలు వెతుక్కుంటాం కానీ.. అతిగా ఫోన్ చూడటం వల్ల కూడా మెలనిన్ ఉత్పత్తి పెరిగి ఈ పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. అంతేకాదు.. చర్మం పొడిబారి చిట్లినట్లుగా అవుతుంది. దీంతో యాక్నే, ఎగ్జిమా వంటివి రావడానికీ దారితీస్తుంది. ఇప్పుడు పనులన్నీ ఫోన్‌తోనే. దాన్ని మానేయడం కష్టమంటారా? అయితే..

- రెండుపూటలా ముఖాన్ని శుభ్రం చేయడం, మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి చేసుకోండి. వాడే క్రీముల్లో విటమిన్ సి, ఇ, నియాసినమైడ్ వంటి యాంటీఆకినసడెంట్లు ఉండేలా చూసుకోండి. ఇంకా యూవిఎ, యూవిబిలతోపాటు నీలికాంతి నుంచి రక్షణనిచ్చే బ్రాడ్‌స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ని మీ స్కిన్‌కేర్ రొటీన్‌లో తప్పక భాగం చేసుకోండి. దానిలో జింక్ ఆక్సైడ్, టైటానియం డయాక్సైడ్, ఐరన్ ఆక్సైడ్స్ వంటివి ఉంటే మేలు.
- ఫోన్ చేతిలోకి తీసుకున్న ప్రిసారీ సమయాన్ని చూసుకోండి. 20 నిమిషాలు అవుతోంది అనిపించగానే పక్కన పెట్టండి. వీలుంటే కాస్త దూరాన ఉన్న వస్తువును తదేకంగా చూస్తే మేలు. చర్మంతోపాటు కళ్లకీ హాని తగ్గుతుంది.
- . స్క్రీన్ ప్రొటెక్టర్ వేశారా? పొరపాటున ఫోన్ చేజారితే తెర పగిలిపోకుండా ఉంటుంది అన్నది చాలమంది ఉద్దేశం. కానీ ఇది నీలికాంతి ప్రభావాన్ని తగ్గించడంలోనూ సాయపడుతుంది. కాబట్టి, గంటలకొద్దీ సిస్టమ్ ముందు పనిచేసేవారైతే వాటికీ స్క్రీన్ ప్రొటెక్టర్లను వేయడం మంచిది. ఇంకా తెరల నుంచి గుర్తుంఉకుని మరీ తరచూ విరామ తీసుకోవాలి. అప్పుడే అందం పదిలంగా ఉంటుంది మరి. ▫

## యోగ్యమైన దేశంగా మార్చటమే ధ్యేయం



**లెట్స్ విన్ దిస్' ఇది కమలా హ్యారిస్ నినాదం. గెలిచే శక్తి..గెలవగలిగే శక్తి తాను కాగలనని హ్యారిస్ ఆత్మవిశ్వాసం. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమెక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష పదవి అభ్యర్థిగా జో బైడెన్ తప్పుకున్నాక ఇప్పుడు అమెరికాయే కాదు, ప్రపంచమతా కమలా హ్యారిస్ వైపు చూస్తోంది. అధ్యక్ష పదవి అభ్యర్థిగా ఆమె ఎంపికైతే అది ఒక చరిత్రాత్మక సందర్భం. గెలిచి ప్రెసిడెంట్ అయితే చరిత్రే! భారతీయ మూలాల్లో తల్లి శక్తి స్వరూపిణి, స్త్రీ శక్తి స్వరూపిణి. స్త్రీగా.. తల్లిగా.. రాజకీయవేత్తగా కమలా హ్యారిస్ తన శక్తి ఏమిటో ఇప్పటికే నిరూపించారు. ఆమెలోని భారతీయత శక్తిని ఇస్తూనే ఉంటుంది.**

కమలా హ్యారిన్ జీవితంలో ఆగస్టు 22కు ఒక ప్రత్యేకత ఉంది. 2014లో డగ్గస్ ఎంహాఫ్‌తో ఆమె పెళ్లి జరిగిన రోజు అది. సరిగ్గా పదేళ్ల తర్వాత అదే ఆగస్టు 22 మళ్లీ ఇప్పుడు ఆమె కోసం మరొక చిరస్మరణీమైన సందర్భాన్ని సిద్ధం చేసి ఉంచినట్లే అనిపిస్తోంది! 2024 ఆగస్టు 19 నుంచి 22 వరకు షికాగో పార్టీ సమావేశంలో చివరి రోజున డెమోక్రాట్‌లు తమ పార్టీ అధ్యక్ష అభ్యిర్థిని ఎన్నుకుంటారు. ఆ అభ్యర్థి కలమలాహ్యారిన్ అయుండే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మరో మూడు నెలలో అధ్యక్ష ఎన్నికలు ఉండగా పోటీ నుంచి విరమించుకున్న జో బైడెన్.. వెళుతూ వెళుతూ ఆమె అభ్యర్థిత్వాన్ని బలపరచి వెళ్లారు. ఆయన మాటపై కమలా హ్యారిస్‌కు మద్ధతుగా ఉన్న డెమోక్రాట్‌లతో పాటుగా, పార్టీలోని ఆమె వ్యతిరేకులు కూడా.. ఇప్పుడు 'ట్రంప్‌ను ఓడించగల శక్తి'గా కమలా హ్యారిన్‌ను గుర్తించటం మొదలైంది.

**ఎంతటి శక్తిమంతురాలంటే:** కమలాహ్యారిస్‌ను ఆమె పిల్లలు 'మామ్‌లా' (మామ్+కమల) అని పిలుస్తారు. పిల్లలకు ఆమె సొంత తల్లి కాదు. విడిపోయిన గడ్లస్ ఎంహాఫ్ మొదటి భార్య పిల్లలు. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి కమలా డగ్లస్‌ల పెళ్లయ్యే నాటికి అబ్బాయికి 19 ఏళ్లు. అమ్మాయికి 15 ఆ వయసులోని పిల్లలు ఒక బయటి మనిషి తల్లిలా వచ్చి తమను చేరదీస్తానంటే వెళ్లి బడిలో వాలిపోతారా? కానీ అలాగే జరిగింది. వాళ్లను చక్కగా కలుపుకుపోయారు కమల. కొత్తమ్మ అమ్మ అయింది. ఫ్రెండ్ అయింది.అమ్మ, ఫ్రెండ్ కలిసి 'మామ్‌లా' అయింది. తల్లి స్థానంలో తల్లిగా వచ్చి, పిల్లల మనసు గెలుచుకోటానికి శక్తి కావాలి. అంతటి శక్తిమంతురాలు అయిన కమలకు అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా ఎంపికవటం, ఆపైన అధ్యక్షురాలిగా నెగ్గటం ఎంత పని? అమెరికాను సకల జాతులకు సహజీవన యోగ్యమైన దేశంగా మార్చటమే నాధ్యేయం అని కమల అనడం ట్రాంప్ వంటి కరడు గట్టిన జాతీయవాదులకు నచ్చకపోవచ్చు. అయితే ఆ ఒక్క మాటతో ఆమె ఇప్పటికే అధికశాతం అమెరికన్‌లు, అమెరికాలోని ఇతర వలస దేశాల ప్రజల హృదయాలలో గొప్ప స్థానం సంపాదించారు.

**వ్యక్తిగా ఎలాంటి మనిషి?** నాలుగేళ్ల క్రితం బైడెన్ రన్నింగ్ మేట్‌గా (వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా) ఎంపికైనది మొదలు. అమెరికా తొలి మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యే వరకు కమలా హ్యారిస్‌ను గురించిన ఏ చిన్న విషయాన్నీ వదలకుండా ప్రపంచం ఆసిక్తిగా తెలుసుకుంది. 'నా బిడ్డ' అని భారతదేశం గర్వించింది.అంతేకాదు, తన ఉపాధ్యక్ష ప్రమాణ స్వీకారానికి ఆమె భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను తలపిస్తూ చీరకట్టులో వేదికపైకి రావాలని ఇండియా కోరుకుంది.అ మెరికా ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య పెద్ద డిబేట్‌లు జరిగిన విధంగానే 'కమల చీర కట్టులో కనిపిస్తారా లేదా?' అని రెండు దేశాల్లోనూ డిబేట్‌లు జరిగాయి. చీర కట్టుకుంటే బావుంటుందని ఆకాంక్షలు వెల్లివిరిశాయి. ప్రమాణ స్వీకారానికి ఆమె చీర ధరిస్తే.. సంస్కృతుల సమైక్య భావనకు తనొక సంకేతం ఇచ్చినట్లు అవుతంఉది అని కమలా హ్యారిస్ చీర కట్టుకుని ప్రమాణం స్వీకారంలో కనిపిస్తే ఆమెరికాలోని దక్షిణాసియా సంతతి వారికి ఆమె తమ మనిషి అనే ఒక నమ్మకం ఏర్పడుతుంది. అని కమలా హ్యారిస్ కనుక చీరలో ప్రమాణ స్వీకారం చేస్తే అదొక దౌత్యపరమైన స్నేహానికి చిహ్నంగా నిలుస్తుంది. అని ఇలా అనేక అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

**చివరకేం జరిగింది?** అచ్చమైన అమెరికన్ పౌరురాలిగా ప్యాంట్‌సూట్, బౌ బ్లవుజ్‌లో వచ్చి ప్రమాణం స్వీకారం చేశారు కమలా హ్యారిస్. ఇది దేనికి సంకేతం? కొత్తగా తమ సంస్కృతుల సమైక్య భావనను, దౌత్యపరమైన స్నేహభావనను ప్రదర్శించనవసరం లేదని ఆమె బలంగా నమ్మారని, ఆమె వ్యక్తిత్వం ఎలాంటిదో వెల్లడించే ఒక చిన్న సందర్భం ఇది,

**'వాళ్ళిద్దరు కూడా నాకు అమ్మలే'....** తన తల్లి శ్యామలా గోపాలన్ కాకుండా, మరో ఇద్దరు మహిళలు కూడా తనకు తల్లి వంటి వారని... ఆనాటి ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టారుకమల! ఆ ఇద్దరిలో ఒకరు. చిన్నప్పుడు తమ పక్కింట్లో ఉండే శ్రీమతి షెల్టన్. ఇంకొకరు: ఒకటో తరగతి టీచర్ శ్రీమతి విల్సన్, సాయంత్రం అమ్మ డ్యూటీ నుంచి రావటం లేటయితే నేను, చెల్లి మాయా నేరుగా షెల్టన్ వాళ్ల ఇంట్లోకి వెళ్లిపోయేవాళ్లం. అక్కడే తిని, అమ్మ వచ్చి మమ్మల్ని పిలుచుకెళ్లే వరకు అక్కడే పడుకునేవాళ్లం. షెల్టన్ మమ్మల్నెంతో ఆదరణగా చూశారు. అని కమల గుర్తు చేసుకున్నారు. ఇక శ్రీమతి విల్సన్ బర్కిలీలోని థౌజండ్ ఓక్స్ ఎలిమెంటరీ స్కూల్లో ఒకటో తరగతి టీచర్. 'బాల్యంలో నాలో ఆశల్ని ధైర్యాన్ని నింపింది ఆవిడే. నేను పై చదువులకు వెళ్లి, లా డిప్లొమా చేసి, ఆ సర్టిఫికెట్‌ను అందుకునేందుకు స్టేజ్ మీదకు వెళ్లినప్పుడు కూడా విల్సన్ నా కోసం వచ్చిఆ డియెన్స్‌లో కూర్చొన ఉండటం దూరాన్నుంచి కనిపించింది! నన్ను సంతోష పెట్టటం కోసం ఆమె అలా చేయటం నాకెంతోఆనందాన్నిచ్చింది' అని విల్సన్ గురించి రాశారు కమల. అమెరికా తొలి ఉపాధ్యక్షురాలు అయ్యాక కూడా ఈ నాలుగేళ్లలో ఎక్కడా దర్పాన్ని ప్రదర్శించని కమల తన జీవితంలోనా అమూల్యమైన వ్యక్తులను, ప్రదేశాలను, మరచిపోలేని సందర్భాలను తరచు సోషల్ మీడియాలో షేర్ చేసూనత ఉంటారు. రేపు ఒకవేళ ఆమె అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా ఎంపికైతే కనుక ఆమె షేర్ చేసే తొలి పోస్టు ఏదైనా గాని, తప్పకుండా ఆమె కన్నా కూడా అది అగ్రరాజ్యం అమెరికాలకే చరిత్రాత్మక సందర్భం అవుతుంది. ▫

## దోమలు కుట్టకుండా..

**జోరున వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడో ఓ చోట కాసిని నీళ్లు నిలబడినా.. దోమలు మన ఇంటిని చుట్టుముట్టేస్తాయి. దాంతో జ్వరాల బారిన పడక తప్పడం లేదు. అలాగని మస్కిటో రెపెల్లెంట్, మస్కిటో మ్యాట్‌లు వాడితే వాటి రసాయనాల వల్ల మన ఆరోగ్యానికే చేటు. అలాకాకూడదంటే ఈ సహజ చిట్కాలు పాటించి చూడండి.**

- మూడు టేబుల్ స్పూన్ల ఎప్సమ్ సాల్ట్‌ని ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో వేసుకుని స్నానం చేయండి. దోమ కాటు నుంచి మీ శరీరాన్ని కాపాడుకోవచ్చు.
- కొందర్ని దోమలెక్కువగా కుడతాయి. మీరూ బాధితులే అయితే.. వేపనూనెకి రెండుచుక్కల కొబ్బరినూనె చేర్చి ఒంటికి రాసుకోండి. కనీసం ఎనిమిది గంటలపాటు దోమలు మీ దరిచేరవు.
- యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఎక్కువగా ఉండే వేస క్రిమికీటకాలనే కాదు దోమలనూ అరికడుతుంది. కాస్త కర్పూరం, వేప ఆకులు కలిపి నలిపి పొడి చేసి కిటికీలు, గుమ్మాల దగ్గరా పొగ వేయండి. ఆ వాసనకు పరారవుతాయి.
- సాయం సంధ్యవేళలో కాస్త సాంబ్రాణి తీసుకుని పొగ వేసి తలుపులు మూసేయండి. ఇది దోమల్నినఇంట్లోకి దూరనీయదు.
- కప్పు నీళ్లల్లో యూకలిప్టస్ ఆయిల్ రెండు చుక్కలు కలిపి ఇల్లంతా స్ప్రే చేస్తే సరి. ఆ ఘాటైన పరిమళం దెబ్బకి దోమలు పోతాయి.
- నాలుగు వెల్లుల్లిపాయలను దంచి దానికి కాస్త కర్పూరం, కొద్దిగా ఏదైనా నూనె చేర్చి.. వెలిగిస్తే సరి మీ సమస్య దూరమవుతుంది.
- బంతి ఆకుల్ని నలిపి కిటికీ దగ్గర పెట్టండి. లేదా బంతిపూల రేకల్ని నీళ్లల్లో వేసి మరిగించి ఆ నీటినిఇల్లంతా చిలకరించండి



దోమల బెడద తప్పుతుంది. ▫

## ఛోలే మసాలా పౌడర్

ఉడికించిన శనగలతో చేసే ఛోలే చాలా టేస్టీగా ఉంటుంది కదూ! ఆ పేరు వింటేనే నోట్లో నీళ్లూరతాయి. అది చేసేందుకు అవసరమైన 'ఛోలే మసాలా పొడి' మనకు కుదరదు, మాస్టర్ చెఫ్‌లు మాత్రమే తయారుచేయగలరు-అనుకుంటున్నారా? నిజానికి దాన్నిఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకోసం.. పావు కప్పు చొప్పున ధనియాలు, జీలకర్ర, రెండు చెంచాల చొప్పున మిరియాలు, ఆమ్‌చూర్, మెంతి ఆకు పొడి, చెంచా చొప్పున సోంపు, షాజీరా, లవంగాలు, పసుపు, రెండు నల్ల యాలకులు, అంగుళం సైజు దాల్చినచెక్క,కొద్దిగా జాపత్రి, 10 ఎండుమిరపకాయలు అవసరమవుతాయి.



కడాయిలో ధనియాలు, జీలకర్ర, మిరియాలు, దాల్చినచెక్క, నల్ల యాలకులు, లవంగాలు, సోంపు, షాజీరా, జాపత్రికలను సన్న సెగ మీద మంచి వాసన వచ్చేవరకూ వేయించాలి. చివర్లో ఎండుమిరపకాయలు కూడా వేయించి దించేయాలి. పూర్తిగా చల్లారాక ఆమ్‌చూర్, మెంతి ఆకుల పొడి, పసుపు జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. అంతే.. 'ఛోలే మసాలా పౌడర్' దీన్ని తడిలేని, గాలి చొరబడని డబ్బాలో నిలవచేసు కుంటే అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. ▫

## గోరింటా పూసింది

**ఆషాఢ మాసపు వర్షపు జల్లులకు కొత్త చిపుర్లు తొడిగి, నిండా ఆకులతో ఉల్లాసంగా కనిపిస్తుంది. గోరింట** చెట్టు. అత్తవారింటే నుంచిపుట్టింటికి చేరిన నవ వధువు, మరదలిని ఆటపట్టించే వదినలు, ఆజాయిషీ చేస్తూ తిరిగే అత్తలు, ఆటపాటలతో సందడి చేసే యువతులు.. అందరినీ కట్టిపడేసి కుదురుగా కూర్చోబెట్టి, ఎర్రని పంట కోసం ఎదురు చూపుల సహనాన్ని అలవాటు చేస్తుంది కోరింట.



ఈ కాలమే ఎందు కంటే..
- ఆషాఢం లో వర్షాలు పడుతుంటాయి. ఇన్ఫెక్షన్లు, అంటు వ్యాధుల వ్యాప్తికి అవకాశాలు ఎక్కువ. అలాగే, చల్లబడిన బయటి వాతావరణానికి, శారీరక వేడికి సమతుల్యత లోపిస్తుంది. దీనిని బ్యాలెన్స్ చేసి శక్తి గోరింటాకుకు ఉంటుందనేది పెద్ద చెప్పే మాట.
- . వర్షాల కారణంగా నీళ్లలో తరచూ పాదాలు తడుస్తుంటాయి. ఇలాంటప్పుడు పాదాల చర్మానికి సూక్ష్మక్రిముల వల్ల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది.
- . గోళ్లకు కూడా గోరింటాకు పెట్టడం వల్ల గోళ్లు పెళుసుబారడం, గోరుచుట్టు రావడం వంటి సమస్యలు దరిచేరవు.
- ఎర్రగా పండిన చేతులను చూసుకొని ఎంతగానో మురిసిపోయే వనితలు గోరింటాకును సౌభాగ్యానికి ప్రతీకగానూ భావిస్తారు. గోరింటాకు ప్రాముఖ్యతను తెలుసుకోవడమే కాదు మహిళలంతా ఒకచోట చేరి, వేడుకలా మార్చుకుంటున్నారు. వివాహ వేడుకల్లో మెహిందీ ఫంక్షన్‌కు ఉన్న ప్రాధాన్యత ఆషాడం గోరింటాకుకూ వర్తింపజేస్తున్నారు. ▫

## ఆదర్శ మార్గాలు

**కాలాన్ని దైవంగా భావిస్తూ సాగడానికి,** కుటుంబ వ్యవస్థ సవ్యంగా నడవటానికి రామాయణ, భారత, భాగవతాది ఇతిహాస పురాణాల్లో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. రాముడు సోదరులతో సఖ్యంగా ఉన్న తీరు తమ్ములు అన్నను గౌరవించిన తీరు.. ఇవన్నీ ప్రతి తరంలోనూ పెద్దలు ముందు తాము తెలుసుకుని అనుసరించి చిన్నలకు చెబుతుండాలి. యాగరక్షణకు శ్రీ రాముణ్ణి మాత్రమే పంపమని విశ్వామిత్రుడు దశరథుణ్ణి కోరితే.. లక్ష్మణుడు స్వచ్ఛందంగా అన్న సేవకోసం అడవులకు బయల్దేరాడు. కైకేయి ఆదేశం మేరకు శ్రీరాముడు అరణ్యలకు వెళ్తుంటే.. సొంత సుఖాలను వదులుకొని లక్ష్మణుడు పద్నాలుగేళ్లు అన్నను వెన్నంటే ఉన్నాడు. మహా భారతంలో యక్ష ప్రశ్నల సందర్భం కూడా సోదర బంధాన్ని ప్రతిబింబిస్తుంది. యక్షమాయ వల్ల భీమార్జున నకుల సహదేవులు మరణించినప్పుడు ధర్మరాజు యక్షప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాడు. దానికి మెచ్చిన యక్షుడు మరణించిన వారిలో ఒక్కరిని మాత్రమే బతికిస్తాననానడు. ధర్మరాజు నకులుణ్ణి కోరుకున్నాడు. అంతులేని బలపరాక్రమవంతులైన భీమార్జునులను కాదని, నకులుణ్ణే ఎందుకు కోరావని యక్షుడు అడిగాడు. కుంతికి జన్మించిన వారిలో తాను బతికే ఉన్నానని, సవతి తల్లి మాద్రి కొడుకుని కూడా బతికించడం తన బాధ్యత కనుక అలా కోరానున్నాడు ధర్మరాజు. ఆయన మాటల్లో ధర్మం, కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత, సోదరబంధ సౌందర్యం కనిపించడంతో. .యక్షుడు సంతోషించాడు. అందరినీ బతికించాడు. ఇవి కొన్ని ఉదాహరణలే. ఇలా కుటుంబసభ్యులందరూ ఒకరి కష్టంలో ఒకరు పాలు పంచుకోవటం సుఖసంతోషాల్లో కలిసి ఆనందించడం అనే తత్త్వం ప్రపంచవ్యాప్తంగా పెరగాలి. కాలం విలువను తెలుసుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలన్నదే ఆధ్యాత్మిక వేత్తల లక్ష్యం. ఈ లక్ష్య సాధనలోనే అనంతమైన ఆనందం, విశ్వశాంతి ఇమిడి ఉన్నాయి.

ఆధ్యాత్మికం

## నలభై దాటాక పొట్ట పెరుగుతోందా ?



అప్పటిదాకా నాజూగ్గా, సన్నజాజి తీగలా ఉన్న నడుము కొలతలు పిల్లలు పుట్టాక, వయసు పెరుగుతున్న కొద్దీ మారుపోతుంటాయి. పొట్ట పెరగడం, నడుం చుట్టూ కొవ్వు పేరుకుపోవడంతో అక్కడి చర్మం వేలాడినట్లుగా కనిపిస్తుంటుంది. ఇక మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళల్లో ఈ మార్పు కనిపించడం చూస్తుంటాం. దీన్ని మహిళలు జీర్ణించుకోలేరు. తిరిగి పూర్వ స్థితికి రావడానికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం అన్వేషిస్తుంటారు. అయితే అందం విషయం కాసేపు పక్కన పెడితే.. ఇలా పెరిగే పొట్ట ఇతర అనారోగ్యాలకూ దారి తీస్తుందంటున్నారు నిపుణులు. అందుకే నలభై దాటాక/మెనోపాజ్ దశలో చక్కటి పోషకాహారం తీసుకోవడం వల్ల పెరిగే పొట్టను తగ్గించు కోవచ్చుంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం..

**హార్మోన్ల ప్రభావమే ...** హార్మోన్ల ప్రభావం కారణంగా మన శరీరంలో వివిధ మార్పులు చోటుచేసుకుంటాయి. మెనోపాజ్ దశలో పొట్ట పెరగడానికీ ఇవే కారణమంటున్నారు నిపుణులు. ఈ దశలో ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లు తక్కువగా ఉత్పత్తవడం వల్లన వాటి స్థాయుల్లో సమతుల్యత లోపిస్తుంది. ఇది పొట్ట చుట్టూ, పొత్తి కడుపు దగ్గర కొవ్వులు పేరుకుపోయేందుకు ప్రేరేపిస్తుంది. కొంతమందిలో శరీర బరువు పెరగకపోయినా ఇలా పొట్ట పెరిగేసరికి అసౌకర్యానికి గురవుతుంటారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. క్రమంగా బరువు పెరిగి శ్వాస సంబంధిత సమస్యలు, గుండె సమస్యలు, టైప్-2 మధుమేహం. వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అందుకే ముందే జాగ్రత్త పడి. కొన్ని ఆహార పదార్థాలినన మెనూలో చేర్చుకోవడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు.

**ఈ ఆహారంతో...**
- అవిసె గింజలు ఆరోగ్యానికే కాదు.. అధిక బరువు తగ్గించడానికీ దోహదం చేస్తాయి. వీటిలో ఉండే మోనోఅన్‌శ్చాచురేటెడ్ కొవ్వులే ఇందుకు కారణం. ఇవి శరీరంలో అధిక నీరు చేరకుండా చేయడంతోపాటు ఈస్ట్రోజెన్ స్థాయుల్నీ క్రమబద్ధీకరిస్తాయి.
- మన శరీరంలో విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ ఒత్తిడికి కారణమవుతుంది. ఇదీ పొట్టభాగంలో కొవ్వు పేరుకుపోయేందుకు కారణమవుతుంది. కాబట్టి ఈ హార్మోన్ స్థాయుల్ని తగ్గించడంలో దాల్చిన చెక్క సమర్థంగా పని చేస్తుంది.
- సబ్జా గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని ప్రేరేపించి వివిధ జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది. అంతేకాదు.. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరుగుతుందని పలు అధ్యనాలు కూడా రుజువు చేశాయి.
- చెడు కొవ్వుల్ని కరిగించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. పైగా ఇందులో క్యాలరీలు కూడా తక్కువే!కాబట్టి పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వునుకరిగించాలంటే ఇది చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. ఈ ఫలితం పొందాలంటే. గ్లాసు నీటిలో టేబుల్‌స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ వేసుకొని పరగడుపున తీసుకోవాలి.
- . పప్పులు, కాయధాన్యాల్లో ఫోలికామ్లం, మెగ్నీషియం, పొటాసియం, విటమిన్ 'బి' , ఫైబర్, ప్రొటీన్..వంటి పోషకాలుంటయి. ఇవి పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వుల్ని కరిగించడానికి దోహదం చేస్తాయి.
- . ఆకుకూరల్లో మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యల్ని తగ్గించడంలో దోహదపడుతుంది. అంటే పరోక్షంగా శరీరంలో పేరుకున్న చెడు కొవ్వులు, పొట్టనూ తగ్గిస్తుందన్నమాట.
- . మెనోపాజ్ దశలో తలెత్తే దుష్ప్రభావాలే మహిళల్లో వివిధ మానసిక సమస్యలకు కారణమవుతుంటాయి. వీటిని దూరం చేసుకోవాలంటే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు, సీ-ఫుడ్, వాల్‌నట్స్‌ని డైట్‌లో చేర్చుకోవాలని చెఉతోంది ఓ అధ్యయనం ! ఇక వీటితో పాటు బరువులెత్తడం, నడక, పరుగు, ఈత, సైక్లింగ్..వంటి వ్యాయామాలు కూడా నలభై దాటిక పొట్టను తగ్గించడంలో సహకరిస్తాయంటూన్నరు నిపుణులు. అయితే ఈ నియమాలు పాటిస్తున్నా ఫలితం లేకపోతే, ఇతర సమస్యలేవైనా ఎదురైతే..ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం అంటున్నారు. ▫

## పిల్లలకు నత్తి ఎందుకు వస్తుంది..

ప్రపంచంలోని **ఆరుశాతం** పిల్లలూ, ఒక్క శాతం పెద్దల్లోనూ నత్తి ఉంటుందట. మాట్లాడే టప్పుడు మెదడు అనవసరమైన ఆతృతకి గురికావడమే ఇందుకు కారణమని వైద్యులు ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్నారు. అయినా మెదడులో ఏ భాగంలో ఈ సమస్య ఏర్పడుతుందో పసిగట్టలేకపోయారు. తాజాగా ఆ



భాగమేదో కనిపెట్టారు ఫిన్‌లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ తుర్కు శాస్త్రవేత్తలు. మన మెదడులో ఆవేశాలని అదుపు చేసేందుకు 'అమిగ్దలా' అని, కదలికల్ని నియంత్రించేందుకు 'పుటేమన్' అనీ, మనకొచ్చే భిన్న సాచారాల్ని విశ్లేషించేందుకు 'క్లాస్ట్రమ్' అనీ మూడు విభాగాలుంటాయి. ఆ మూడింటినీ కలిపే న్యూరాన్‌ల విధభాగం కూడా ఒకటుందట. ఆ భాగంలోని మెదడు కణాల్లో ఏర్పడే చిన్నపాటి అంతరాయమే నత్తికి కారణమని తాజాగా కనిపెట్టారు శాస్త్రవేత్తలు. వేలాది బ్రెయిన్ స్కానర్‌లని 'ఎఐ'తో విశ్వేలషించడం ద్వారా దీన్ని సాధించారట. ఈ భాగాన్ని గుర్తించడం వల్ల అక్కడ చిన్నపాటి విద్యుత్తు ప్రేరణలు (స్టిమ్యులేషన్) ఇవ్వడం ద్వారా నత్తి సమస్యని అధిగమించొచ్చని చెబుతున్నారు. ఆ దిశగా చికిత్సా విధానాలనీ రూపొందిస్తున్నారు. ▫

26-7pg5exHNWMJQE.qxd:26-7pg5exHNWMJQE.qxd 01/01/01 7:26 AM Page 1





గురువారం ఢిల్లీలోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు పాఠాలు చెప్పిన రాష్ట్రపతి ముర్ము

# టీచరమ్మగా రాష్ట్రపతి

## విద్యార్థులకు పాఠాలు బోధించిన ద్రౌపది ముర్ము!

**న్యూఢిల్లీ, జులై 25 :** దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము టీచరమ్మగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. దేశ ప్రథమ పౌరురాలిగా ద్రౌపదీ ముర్ము బాధ్యతలు చేపట్టి నేటికి సరిగా రెండేళ్లు. ఈ సందర్భాన్ని ఆమె మరింత ప్రత్యేకంగా మార్చుకున్నారు. తన కెంతో ఇష్టమైన వృత్తి అయిన ఉపాధ్యాయు రాలిగా మారారు. ప్రెసిడెంట్ ఎస్టేట్‌లోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఆశ్చర్యపర్చారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తొలుత విద్యార్థుల పేరు అడిగి వారితో ముచ్చటించారు. వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకున్నారు. ఈతరం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, సాంకేతికంగా వీరికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ముర్ము అన్నారు. అనంతరం 'గ్లోబల్ వార్మింగ్'పై వారికి బోధించారు. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరించారు. పర్యావరణ మార్పు ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' గురించి ప్రస్తావించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్కనాటాలని ఆకాంక్షించారు. ఒడిశాకు చెందిన ద్రౌపతి ముర్ము 15వ రాష్ట్రపతిగా 2022 జులై 25న ప్రమాణస్వీకారం చేశారు. దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించిన తొలి ఆదివాసీ వ్యక్తిగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలు కూడా ఈమే.

## ప్రయాణికులపై లండన్ పోలీసుల కర్కశత్వం !



**లండన్, జులై 25:** లండన్ మాంచెస్టర్ ఎయిర్‌పోర్టులో నలుగురు ప్రయాణికులపై అక్కడి పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. వారిని నేలకేసి చితకబాదారు. బ్రిటన్‌లోని ఓ విమానాశ్రయంలో అనూహ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎమర్జెన్సీ సిబ్బందిపై దాడికి దిగిన నలుగురు ప్రయాణికులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తించారు. వారిని దారుణంగా చితకబాదారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇటీవల మాంచెస్టర్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన నలుగురు ప్రయాణికులకు, అక్కడున్న ఎమర్జెన్సీ సిబ్బందికి ఓ విషయంపై వాగ్వాదం జరిగి అది కాస్త ఘర్షణకు దారితీసింది. దీంతో ఆ నలుగురు సిబ్బందిపై దాడికి దిగారు. అక్కడికి చేరుకున్న పోలీసులపైనా దాడికి దిగబోయారు. దీంతో ఆగ్రహానికి గురైన పోలీసులు ఆ ప్రయాణికులతో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు ఓ ప్రయాణికుడి కళ్లల్లో పెప్పర్ స్ప్రే కొట్టాడు. దీంతో ఎయిర్‌పోర్టులో గందరగోళ వాతావరణం ఏర్పడింది. పోలీసులు ప్రయాణికులతో క్రూరంగా ప్రవర్తించారు. ఒక వ్యక్తిని నేలకు అదిమిపెట్టి.. అతడి తలపై కాళ్లతో దారుణంగా తన్నాడు. అనంతరం వారిని అరెస్టు చేశారు. పోలీసులు తీరుపై అక్కడున్న వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రయాణికులతో పోలీసులు అలా ప్రవర్తించడం నిజంగా దారుణం అంటూ నెటిజన్లు కామెంట్లు గుప్పించారు. ఈ ఘటనపై మాంచెస్టర్ పోలీసులు తాజాగా స్పందించారు. 'ప్రయాణికులు చేసింది తప్పే కానీ వారితో ఆ ముగ్గురు పోలీసులు ప్రవర్తించిన తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇరు వర్గాలకు జరిగిన దాడిలో ఓ మహిళా పోలీసు ముక్కుకు తీవ్ర గాయమైంది. ఈ చర్యకు పాల్పడిన ఓ పోలీసు విధుల నుంచి సస్పెండ్ చేశాం. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాం' అని ప్రకటనలో పేర్కొన్నారు.

## అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్
## ఒబామాకు ఇష్టం లేదట!



**వాషింగ్టన్, జులై 25 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగడంతో ఆ స్థానంలో భారత సంతతి అమెరికన్ కమలాహారిస్ పేరు దాదాపు ఖరారైనట్లు. పార్టీలో మెజారిటీ ప్రజా ప్రతినిధులు, నేతలు ఆమెకు మద్దతు ప్రకటించారు. అయితే, ఇప్పటివరకు మాజీఅధ్యక్షుడు ఒబామా మాత్రం హారిస్‌కు మద్దతుగా బహిరంగంగా ఒక్క ప్రకటన చేయకపోవడం గమనార్హం. అయితే హారిస్ అభ్యర్థిత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ట్రంప్‌పై ఆమె గెలిచే అవకాశాలు లేవని ఒబామా భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. అధ్యక్షపదవికి పోటీ పడేందుకు కమలాహారిస్ సమర్థురాలు కాదని ఒబామా భావిస్తున్నారు. సరిహద్దు ఎప్పుడు వెళ్లని ఆమె వలసదారులందకీ ఆరోగ్యభీమా ఉండాలని మాట్లాడుతున్నారు. సవాళ్లను దాటి ముందుకెళ్లడం ఆమెకు కష్టమైన పనే అని ఆయన అనుకుంటున్నారు. అధ్యక్ష అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయంపై ఆయన కాస్త అసంతృప్తిగా ఉన్నారు. అందుకే హారిస్‌కు మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావట్లేదు. అని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఆమె స్థానంలో అరిజోనా సెనెటర్ మార్క్ కెల్లీని అధ్యక్ష అభ్యర్థిగా ఎంచుకుంటే బాగుంటుదని ఒబామా అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే డెమోక్రటిస్ జాతీయ సదస్సులో ఈ విషయాన్ని ప్రస్తావించే అవకాశాలున్నట్లు సమాచారం. కాగా ఇటీవల జో బైడెన్ విషయం లోనూ ఆయన ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తపరిచిన సంగతితెలిసిందే. అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌కు విజయావకాశాలు సన్నగిల్లాయని ఒబామా తన మిత్రులతో చెప్పినట్లు తెలిసింది. ఆయనతో పాటు పలువురు సొంత పార్టీ నేతలు కూడా బైడెన్ పోటీపై వ్యతిరేకత వ్యక్తం చేయడంతో ఆయన అభ్యర్థిత్వ రేసునుంచి వైదొలిగారు. దీంతో కమలా హారిస్ పేరు తెరపైకి వచ్చింది.

## రాష్ట్రాలకే మైనింగ్ ట్యాక్స్ రాయల్టీ : సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 25:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే మైనింగ్‌పై రాయల్టీ పొందే హక్కు విషయమై సుప్రీంకోర్టు నేడు చారిత్రక తీర్పు వెలువరించింది. ఖనిజాలు కలిగిన భూములపై రాయల్టీని విధించే హక్కు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందన్న వాదనను సుప్రీంకోర్టు సమర్థించింది. వివిధ రాష్ట్రాల్లో మైనింగ్ కంపెనీల నుంచి రాయల్టీ వసూలు చేసుకునే హక్కు కేంద్ర, రాష్ట్రాల్లో ఎవరికి ఉందన్న అంశంపై దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన సుప్రీంకోర్టు తన తీర్పును వెల్లడించింది. సుప్రీంకోర్టులో సిజె డివై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం 8.1 మెజారిటీతో ఈ తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో ఖనిజ సంపద అధికంగా ఉన్న ఒడిశా, జార్ఖండ్, బెంగాల్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ప్రయోజనం కలుగబోతోంది. రాయల్టీ అనేది పన్నుతో సమానమైనది కాదని న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న అభిప్రాయపడ్డారు.

అయితే ఖనిజ హక్కులపై పన్ను విధించే విషయంలో ఆయా రాష్ట్రాలకు అనుమతి కల్పిస్తే వివిధ రాష్ట్రాల మధ్య అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుందని అన్నారు. ఇది మార్కెట్ దోపిడీకి దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టంలో మైనింగ్‌పై రాష్ట్రాలు పన్ను విధించకుండా అడ్డుకునే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

# ముంబయిలో భారీ వర్షాలు



## రైళ్లు, విమానాలకు అంతరాయం

**పుణే, జులై 25 :** ముంబయిలో కురుస్తోన్న భారీ వర్షాల కారణంగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. మహారాష్ట్ర భారీ వర్షాలతో అతులా కుతలం అవుతోంది. రాజధాని ముంబయి జలమయంగా మారింది. దాంతో విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థలు ప్రయాణికులకు ముందుస్తు హెచ్చరికలు జారీ చేశాయి. వర్షం కారణంగా విమాన సమయాల్లో జాప్యానికి కారణమవుతోందని, విమానాశ్రయాలకు బల్దేరేమందు ఫ్లైట్ స్టేటస్ తనిఖీ చేసుకోవాలని ఇండిగో సంస్థ సూచించింది. స్పైస్ జెట్ నుంచి కూడా ఇదే తరహా ప్రకటన వచ్చింది. ప్రస్తుతం ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఉధృతి తీవ్రంగా వుంది. నగరానికి నీటిని సరఫరా చేసే ఏడు సరస్సుల్లో రెండు ఉప్పొంగుతున్నాయి. సాయన్, బెంబూర్, అంధేరి ప్రాంతాలపై ప్రభావం తీవ్రంగా వుంది. అంధేరి సబ్‌వే ద్వారా రాకపోకలును నిలిపి వేశారు. శుక్రవారం ఉదయం వరకు ముంబయికి రెడ్ అలర్ట్ జారీ అయింది. పుణె, చింద్వాడ ప్రాంతాల్లో వరదనీరు చేరింది. వాతావరణ శాఖ ఇక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఖదక్‌వాస్ల డ్యామ్‌లో భారీ నీరు వచ్చి చేరుతోంది. దీంతో దిగువకు 35,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పుణె కలెక్టర్ సుహాస్ దివాసే వెల్లడించారు.

భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ముంబైలోని అంధేరి సబ్‌వేలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో కుండపోత వర్షాలతో ముంబైలోని లోతట్టు ప్రాంతాలకు పెద్ద ఎత్తున నీరు చేరింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు పెద్ద ఎత్తున అంతరాయం కలిగింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు అంతరాయం ఏర్పడి అనేక చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు పూణే, కొల్హాపూర్‌లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధం ఏర్పడి జనజీవనం స్తంభించింది. పాఠశాలలు మూసివేయబడ్డాయి. ఏక్తానగర్ వంటి వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక శాఖ పడవలను ఉపయోగిస్తుంది. కొన్ని చోట్ల నడుము మట్టం వరకునీరు చేరుకుంది. ఈ క్రమంలో పలు చోట్ల రైళ్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రక టించారు.

ఇక పుణెలో భారీ వర్షాల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు గురువారం ఉదయం నీటమునిగిన హ్యాండ్ కార్ట్‌ను తరలించే ప్రయత్నంలో వీరు కరెంట్ షాక్‌కే బలయ్యారని పోలీసులు తెలిపారు. డెక్కన్ జింఖానా ప్రాంతంలోఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు. ఖడక్‌వాస్లా డ్యామ్ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా గురువారం డ్యాం పూర్తి స్థాయికి చేరుకుంది. కురుస్తున్న వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో మతానది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఈ క్రమంలో పూణే జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను 48 గంటల పాటు మూసేలని ఆదేశించారు. మునిగిపోయే ప్రమాదం ఉన్న వంతెనలపై ట్రాఫిక్‌ను నిషేధిస్తా మని ఆయన వెల్లడించారు.

# నీట్ యూజి రివైజ్డ్ ఫలితాలు విడుదల

## 5 మార్కులు కోల్పోయిన 4.2 లక్షల మంది




**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ యూజి 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గింది. సవరించిన ఫలితాలను విద్యార్థులు ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని ఎంపిక చేసినా మార్కులిచ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందించాలని ఐఐటి, ఢిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణుల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాంతో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మారింది. తాజాగా ఎన్టీఏ తుది ఫలితాలను వెల్లడించగా సుమారు 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులు కోల్పోయారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు 720కి 720 స్కోరుసాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు. వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

**నీట్ పేపర్ లీక్ కేసు.. చెరువులోంచి 16 ఫోన్లు స్వాధీనం:** నీట్ యుజి 2024 పరీక్ష పేపర్ లీక్ దర్యాప్తులో సిబిఐ దూకుడు పెంచింది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌కు చెందిన నిందితుడు అవినాష్ అలియాస్ బంటీకి సంబంధించిన 16 ఫోన్లను సిబిఐ అధికారులు చెరువులోంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందితుడిని బీహార్‌లోని పాట్నా సిబిఐ కోర్టులో హాజరుపరచగా విచారణ నిమిత్తం జులై 30 వరకు న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. అంతకుముందు ప్రాథమిక విచారణ సందర్భంగా కేసు గురించి బంటీ కీలక విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. పేపర్ లీక్‌కు ఉపయోగించిన 16 ఫోన్లను నిందితుడు చెరువులో పడేయగా టవర్ సిగ్నల్స్ ద్వారా ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్‌లీక్‌లో అరెస్టయిన శశి పాసవాన్‌తో నిందితుడికి సంబంధాలు ఉన్నట్లు సమాచారం.



## లోక్‌సభలో కంగన తొలి ప్రసంగం!

**న్యూఢిల్లీ, జులై 25:** బాలీవుడ్ నటి కంగన రనౌత్ పార్లమెంటులో తొలిసారి ప్రసంగించారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ పార్లమెంటులో తొలి ప్రసాంగాన్ని ప్రసంగించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె .. తమ రాష్ట్రంలో గిరిజన సంగీతం, జానపద కళలు అంతరించి పోతున్నాయన్నారు. సభలో మాట్లాడిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. హిందీలో ప్రసంగించినకంగన.. మండి ప్రజల తరఫున మాట్లాందుకు అవకాశం ఇచ్చిన స్పీకర్‌కు తొలుత కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మాట్లాడుతూ, 'మండిలో వివిధ కళా రూపాలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. హిమాచల్‌లో కత్ -కుని అనే హస్తకళ ఉంది. గొర్రె చర్మాన్ని జాకెట్లు, టోపీలు, శాలువాలు, స్వెటర్లు వంటి పలు రకాల దుస్తులు తయారీకి వినియోగిస్తారు.

వీటికి విదేశాల్లో ఎంతో విలువ ఉన్నా... ఇక్కడ మాత్రం అంతరించి పోతు న్నాయి. అందువల్ల వీటికి ప్రోత్సాహమిచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాల్సిన అవసరం ఉంది. హిమాచల్ జానపదం, కళారూపాలు కూడా అంతరించి పోతున్నాయి' అని ప్రసంగంలో పేర్కొన్నారు.

## విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై ఎంపిల ఫిర్యాదు

### స్పందించిన కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



**న్యూఢిల్లీ, జులై 25:** దేశీయ విమానయాన సంస్థ 'ఎయిర్ విస్తారా' టికెట్ ధరలు ఆకస్మికంగా పెరుగుతున్నాయంటూ లోక్‌సభలో కొందరు ఎంపిలు ఫిర్యాదుచేశారు. స్పీకర్ ఓంబిర్లా కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర పౌరవిమానయానమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. లోక్‌సభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె ఎంపి దయానిధి మారన్ ఈ సమస్యను లేవనెత్తారు. ఎయిర్ విస్తారాలో చెన్నై నుంచి ఢిల్లీకి తాను టికెట్ బుక్‌చేసుకునేందుకు ధర చూడగా తొలుత రూ. 25 వేలు చూపించిందని తెలిపారు. బుకింగ్ ప్రాసెస్ పూర్తయ్యాక పేమెంట్ చేసేటప్పుడు మాత్రం ఆ ధర రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతుందని అన్నారు.

దీనిపై వెంటనే ఓం బిర్లా స్పందిస్తూ.. ఇతర ఎంపిల నుంచి కూడా తనకు ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని సభాపతి అభిప్రాయపడ్డారు. దీనికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బదులిస్తూ.. ఈ అంశంపై దర్యాప్తు చేపడుతామని తెలిపారు. సామాన్య పౌరులకు కూడా విమాన ప్రయాణ అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తామన్నారు. 'వినియోగదారుడే దేవుడు. మాకు వారే ప్రథమ ప్రాధాన్యం. చౌక విమానయానం కోసం సాధ్యమైనంత మేర ప్రయత్నాలు చేస్తాం. అంతర్జాతీయ మార్గాల్లోనూ హాలిడే సీజన్లలో టికెట్ ధరలు అధికంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా దర్యాప్తు జరుపుతాం. అయితే, ప్రస్తుత నిబంధనల ప్రకారం.. విమాన టికెట్ ధరలను ప్రభుత్వం నియంత్రిచలేదు. రద్దీ, సెలవులు, విమాన ఇంధన ధర, పోటీ వంటి అంశాలపై ఈ ధరలు ఆధారపడి ఉంటాయి' అని కేంద్రమంత్రి వివరించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయం!



**న్యూఢిల్లీ, జులై 25:** ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో న్యూఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించిది. స్థానిక లుటియన్స్ ప్రాంతంలోని పండిట్ రవి శంకర్ శుక్లా లేన్‌లో బంగ్లా నెం.1ను ఆప్‌కు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఆప్ వర్గాలు గురువారం వెల్లడించాయి. అయితే ఆప్ జాతీయపార్టీ అని ఆ పార్టీకి నూతన కార్యాలయం కేటాయించేలా కేంద్రాన్ని ఆదేశించాలని ఆపార్టీ నేతలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు ఇటీవల స్పందించింది. ఆ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ అని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ పార్టీకి కొత్త కార్యాలయం కేటాయంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అయితే జులై 25వ తేదీలోగా ఆప్‌కి కొత్త కార్యాలయం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి గడువు విధించింది. దీంతో ఆప్‌కు కేంద్రం కొత్త కార్యాలయాన్ని కేటాయించింది. ఆమ్ ఆద్మీపార్టీకి ఇప్పటి వరకు రౌస్ అవెన్యూలో కార్యాలయం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే.

# పాక్ మాజీ ప్రధానికి మరోషాక్

## సైన్యం కస్టడీకి ఇమ్రాన్‌ఖాన్!



**ఇస్లామాబాద్, జులై 25 :** వివిధ కేసుల్లో అరెస్టయి జైల్లో ఉన్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను మిలటరీ కస్టడీకి అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పాకిస్థాన్‌లో గతేడాది మే 9న జరిగిన అల్లరు సంబంధించిన ఇమ్రాన్‌ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీని వచ్చే సోమవారం మిలిటరీ జైలుకు తరలించే అవకాశాలున్నాయట. ఓ కేసువిచారణ నిమిత్తం గురువారం జైలు నుంచి కోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. 'మమ్మల్ని మిలిటరీ జైలుకు పంపించేందుకు వారుకుట్రలు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ మా పార్టీకి చెందిన కార్యకర్తలను నిర్భంది చిత్ర హింసలకు గురుచేస్తున్నాయి. నాపైనా అలాంటి చర్యలకు పాల్పడాలని చూస్తున్నారు. అని ఆరోపించారు. తన సైన్యం కస్టడీకి అప్పగించకుండా అడ్డుకోవాలని కోరుతూ లాహోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

మే 9నాటి అల్లర్లకు సంబంధించిన వ్యవహారంలో సిసిటివి పుటేజ్‌లు మిస్ అయ్యాయని, వాటిని దొంగిలించిన వారే అసలు నేరస్తులని అన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను పౌర న్యాయస్థానాల పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ బేస్ క్యాంప్, జనరల్ హెడ్‌క్వార్టర్స్ పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటన నేపథ్యంలో ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే కాక, మాజీ ప్రధాని పై దాదాపు 200 కిపైగా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం రావల్పిండిలోని జైలులో ఉన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్ హాల్‌కు కొత్త పేర్లు!

**న్యూఢిల్లీ, జులై 25 :** రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్‌హాల్‌ను ఇకనుంచి కొత్త పేర్లతో పిలువనున్నారు. రాష్ట్రపతి భవన్‌ఓలని వివిధ కార్యక్రమాలకు వేదిగా ఉంటున్న దర్బార్ హాల్, అశోక్ హాల్‌ను ఇకనుంచి గణతంత్ర మండపం, అశోక్ మండపంగా పిలువనున్నారు. ఈ మేరకు ప్రెసిడెంట్ సెక్రటేరియట్ వెల్లడించింది. 'జాతీయ అవార్డుల కార్యక్రమం వంటి ప్రధాన వేడుకలను ఈ దర్బార్ హాల్‌లో నిర్వహిస్తుంటాం. ఆంగ్లేయులు, భారత పాలకులు సమావేశాలు నిర్వహించిన ప్రాంతాన్ని దర్బార్ అనేవారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారిన తర్వాత ఆ పదం ప్రాముఖ్యత కోల్పోయింది గణతంత్ర భావన భారత సమాజంలో లోతుగా పాతుకుపోయింది. అందుకే ఈ హాల్‌కు గణతంత్ర మండపం సరైంద్ని అని పేర్కొంది.

'అశోక్ హాల్ ఒక బాల్ రూమ్. అశోక్ అంటే అన్ని బాధల నుంచి విముక్తుడైన వ్యక్తి అని అర్థం అని వెల్లడించింది. అలాగే భారత చరిత్రలో అశోక చక్రవర్తి, సమాజంలో అశోక చెట్టుకున్న ప్రాముఖ్యత దృష్ట్యా దానికి అశోక్ మండపం అని మార్చినట్లు వివరించింది. ఈ పేర్ల మార్పులపై విపక్షాలు విమర్శలు చేశాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ మాట్లాడుతూ ..'దర్బార్ అనే కాన్సెప్ట్ లేదు. కానీ షెహన్‌షా కాన్సెప్ట్ ఉండటం ఆసక్తికరంగా ఉంద్ని అని వ్యంగంగా స్పందించారు.

26-7Pg6exHMNWJQE.qxd:26-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:27 AM Page 1



# 'ఆడి' ఉత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

## ధ్వజారోహణంతో శ్రీకారం, సమీక్షలో శాసనసభ్యుడు

**శ్రీకాళహస్తి,జూలై 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శైవక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆడికృత్తిక ను బ్రహ్మోత్సవాలుగాను ఉత్సవాలుగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో బ్రహ్మోత్సవాలు చెంగల్వ రాయ స్వామి ఆలయం ఎదురుగా ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టారు. ఇక ఉత్సవాల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు కాబట్టి వ్యాపారాలు జోరుగా సాగుతాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెపథ్యంలో ఈ నెల 24 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నెల 28 నుంచి ప్రధాన ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామి తిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శాసనసభ సమావేశాల్లో తలమునకలై ఉండగా ఎప్పటి కప్పుడు ఆలయ అధికారులతో సమీక్షిస్తున్నారు. సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి దృష్టి ఉంటుందన్నారు. ఉత్సవాలతో సందడి:శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు.

ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి.

# 6 జిల్లాల్లో 235 పోక్సో కేసులు నమోదు : 96 మందికి ప్రభుత్వ పరిహారం : ఆర్‌జెడి చిన్మయిదేవి



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి చిన్మయిదేవి

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త** విశాఖజోన్‌లో గల 6 జిల్లాల్లో 235 పోక్సో కేసులు నమోదు కాగా వారికి రూ.94 లక్షల 80 వేలు పరిహారం అందించడానికి గుర్తించినట్లు రీజినల్ జాయింట్ డైరక్టర్ చిన్మయిదేవి అన్నారు. గురువారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ 235 పోక్సో కేసుల్లో 96 మందికి రూ.27 లక్షల 22,500లు పరిహారాన్ని ఇవ్వమైనదన్నారు. మిగతా వారికి పరిహారం అందాల్సి ఉందన్నారు. పోక్సో కాని ఇతర కేసులు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో 123 నమోదు అయ్యాయన్నారు. ఈకేసులకు రూ.42 లక్షల 15 వేలు పరిహారం ఇవ్వాల్సి ఉండగా, 30 మందికి రూ.7లక్షల 70వేలు ఇవ్వడమైనదని అన్నారు. ఆరు జిల్లాలో 68 ఐసిడియస్ ప్రాజెక్టుల పరిధిలో 13,829 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. గర్భవతులు 60,919 మంది, బాలింతలు 57,376 మంది, ఏడు నెలలు నుండి 3సం.లోపు 3,19,315 మంది, 3సం.లు నుండి 6సం.లోపు వారు 2,82,581 మందికి పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. జోన్‌లో 12 చిల్డ్రన్స్ హోమ్‌లో 357 మంది పిల్లలు, స్టేట్‌హోమ్, సర్వీసుహోమ్ ఒకటిలో 12 మంది, నాలుగు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్‌లో 90 మందికి అన్ని వసతులుతో విద్యాబోధనకు తోడ్పాటును అందిస్తున్నామని అన్నారు. ఐదు స్వధార గృహాల్లో 80 మంది, మూడు శిశు గృహాల్లో 238 మంది ఉన్నారన్నారు. 2,206 బాల్యవివాహాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు నిర్మూలనకు రెవిన్యూ, పోలీసు శాఖలతో కలిపి ఐసిడియస్ కృషి చేస్తుందన్నారు. మహిళలు, చిన్నారులు రక్షణకు మిషన్ వాత్సల్య, మిషన్‌శక్తి కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. బేటీ బచావో,

బేటీ పడావో అనే కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించి విద్యార్థిని దశ నుండే వారి సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలు, హక్కులపై అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు.

శరభవరం, శాంతినగర్ గ్రామాల్లో గలఅంగన్వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేసారు. విధులు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, క్రమం తప్పకుండా తనిఖీలను చేయాలని సిడిపిఓ, సూపర్‌వైజర్లకు ఆమె సూచించారు.

# సెంట్రల్ రైల్వేలో రైలు మార్గం సాంకేతిక పనులు

## - తెలుగు రాష్ట్రాల నుంచి తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. పూణే డివిజన్ పరిధిలోని డౌన్డ్‌స్టేషన్ యార్డులో ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ సాంకేతిక తొలి దశ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. దీంతో రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూణే నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12025 శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, 31 ఆగస్టు 01 తేదీలో రద్దు చేశారు. అలాగే సికింద్రాబాద్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 12026 శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, 31 తేదీల్లో రద్దు చేశారు. డౌన్డ్-నిజామాబాద్ మధ్య తిరిగే 11409 డెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29 నుంచి ఆగస్టు 01 వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్ నుంచి ముంబై ఎల్‌టిటిల మధ్య తిరిగే నెంబర్ 122200 దురంతో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న ముంబై ఎల్‌టిటి నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే నెంబర్ 12219 దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 31న రద్దు చేశారు. నిజామాబాద్ న ఉంచి పూణెల మధ్య తిరిగే నెంబర్ 11410 డెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31న రద్దు చేశామన్నారు. ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 18520 ఎక్స్‌ప్రెస్, ముంబై నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 29 నుంచి ఆగస్టు 01 వరకు పూణె, మిరజ్, ఖుర్దువాడిల మీదుగా మళ్లించారు. నగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16352 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే నెంబర్ 16351 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న పూణె, మీరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా మళ్లించారు. బెంగుళూరు నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11302 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28 నుంచి 31 వరకు ఖుర్దువాడి, మిరజ్, పూణెల మీదుగా, చెన్నై నుంచి ఎక్తానగర్ వెళ్లే నెంబర్ 20919 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెలో మీదుగా, కన్యాకుమారి నుంచి పూణే వెళ్లే నెంబర్ 16382 జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28, 29 తేదీల్లో ఖుర్దువాడి, మిరజ్,పూణెల మీదుగా, ట్యూటికోరిన్ నుంచి ఓఖా వెళ్లే నెంబర్ 19567 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, కో యంబత్తూరు నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11014 కుర్లా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 నుంచి 31 వరకు గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, నాగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29 నుంచి 31 వరకు గుంతకల్లు బళ్లారి హుబ్లీ మిరజ్ పూణెల మీదుగా, కరైకల్ నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11018 ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా మళ్లించారు. పూణె నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 16381 జయంతి జనతా ఎ క్స్‌ప్రెస్ ను ఈ నెల 30, ఆగస్టు 01 తేదీల్లో పూణె మిరజ్, ఖుర్దువడిల మీదుగా, ముంబై నుంచి నాగర్‌కోయిల్ వెళ్లే నెంబర్ 16339 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 ఆగస్టు 01 తేదీల్లో పూణె, మిరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా ముంబై ఎల్‌టిటి నుంచి కోయంబత్తూరు వ ఎళ్లే న ఎంబర్ 11013 కుర్లా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30, 31 తేదీల్లో పూణె, మిరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా చెన్నై నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 22180 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణె మీదుగా, అహ్మదాబాద్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22689 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న సూరత్, వసాయి, పూణె మిరజ్, హుబ్లీల మీదుగా, ముంబై ఎల్‌టిటి నుంచి మధురై వెళ్లే నెంబర్ 22101 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31న పూణె మిరజ్ హుబ్లీల మీదుగా, ముంబై నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 22159 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01న , పూణె, మిరజ్, ఖుర్దువాడిల మీదుగా, ముంబై ఎల్‌టిటి నుంచి కాకినాడ వెళ్లే నెంబర్ 17222 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01న పూణె, మిరజ్, ఖుర్దువాడిల మీదుగా మళ్లించామన్నారు.

# భూసమస్యలు, భూకబ్జాలపై బాధితుల ఫిర్యాదు

## - వైఎస్సార్సీ హయాంలో బిల్లుల కోసం పలువురు విన్నపం - రాష్ట్ర నలుమూల నుంచి టిడిపి కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు - ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి నారంశెట్టి సుభాష్



శుక్రవారం టిడిపి కేంద్రకార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కెఎస్ జవహర్ తదితరులు

**అమరావతి, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** గడిచిన వైసిపి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పేద, బడుగు, బలహీనవర్గాల వర్గాల భూములను కూడా వైసిపి నేతలు కబ్జాచేశారిని బాధితులు మొరపెట్టుకున్నారు. జగన్ ఇళ్లపేరుతో దగా చేశారని, విద్యార్థులకు ఫీజులు చెల్లించుకుండా మోసం చేశారని పేర్కొన్నారు. అధికారులను తొత్తులుగా చేసుకుని ఇష్టానుసారంగా వైసిపి నేతలు ప్రవర్తించారంటూ శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పలువురు బాధితులు వాపోతూ సమస్యలను పరిష్కరించాలని నేతలకు అర్జీలు అందజేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కెఎస్ జవహర్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. వైసిపి పాలనలో అరాచకాలకు, అకృత్యాలకు రాష్ట్రంలో పేదలకే ఎక్కువగా అన్యాయం జరిగిందని, నియంత జగన్ పాలనలో ఎవరికీ తమ గోడు చెప్పుకోవాలో తెలియక,, అధికారుల వద్దకు వెళ్లినా పట్టించుకోలేదని ప్రజలు వాపోయారు. కాగా వినతులు స్వీకరించిన అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి జవహర్ మాట్లాడారు. నేడు పేదల ప్రభుత్వంగా కూటమి ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజానాయకుడు, పేదల పెన్నిధి టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు ఆదేశానుసారం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను వ రిష్కరిన స్తున్నామని తెలపిఆరు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అంతేకాకుండా వెనువెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను విన్నవించి, పరిష్కరించాల్సిందిగా సూచించినట్టు తెలిపారు. అధికారుల కూడా మానవతా దృక్పథంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసి,

అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలని కోరారు.

## చంద్రబాబు ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దు

**అమరావతి, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీన (శనివారం) ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దయినందని, సీనియర్ రాష్ట్ర మంత్రులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలకు అందుబాటులోఉంటారని శాసన మండలి సభ్యుడు, టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు శుక్రవారం తెలిపారు. టిడిపి అధినేత, సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఈనెల 27వ తేదీన ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయం పర్యటన రద్దయిందని తెలిపారు. రాష్ట్ర సీనియర్ మంత్రులు, ఎన్టీఆర్ భశన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. వారితోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్ కూడా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల వద్ద నుంచి వారు వినతి పత్రాలు స్వీకరిస్తారని, కావున టిడిపి శ్రేణులు, ప్రజలు గమనించాలని కోరారు.



గురువారం రాత్రి రామకుప్పం మండలం ఆరిమానుపెంట గ్రామంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

# మాపై అవినీతి మచ్చలు లేవు.. అదే మా ధైర్యం

## - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 25 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు, లోకేష్, తనపై అవినీతి మచ్చలు లేవని అందుకే తాము ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గం లోని శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఆమె విస్తృత పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సిఎం చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించాలని వైఎస్సార్సీ ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నించిందని వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. తమ కుటుంబం సొంత కాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతో హెరిటేజ్ సంస్థను స్థాపించామని ప్రజాధనం దోచుకోవాలని తమ కుటుంబం ఎప్పుడూ అనుకోదని వ్యాఖ్యానించారు. రాజకీయాలపైనే తమ కుటుంబం ఆధారపడాలని చంద్రబాబు ఏరోజూ కోరుకోలేదని పేర్కొన్నారు. చంద్రబాబును తాము ప్రజలకు అంకితం చేశామని ఆయన ప్రజల ఆస్తి అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి ముప్పై ఏళ్లు వెనక్కు మళ్లిందన్నారు. రాజధాని, రాష్ట్ర అభివృద్ధి పనులు విధ్వంసం చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనకు సంబంధించి ఏ ఫైల్ ముట్టుకున్నా అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తున్నాయన్నారు. సహజవనరులతో పాటు అన్ని శాఖల్లో దోచుకుతిన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి ఖజానాలో రూపాయి లేకుండా చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలు పోగొట్టుకున్న తమ స్వాతంత్ర్యాన్ని తెచ్చుకునేందుకు ఓటును ఆయుధంగా చేసుకుని రాక్షస పాలన అంతం చేశారన్నారు. వైఎస్సార్సీ పాలన పోయాక రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా 83శాతం ఓట్లు పోలవ్వడం దేశచరిత్రలో రికార్డు అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సిఎం చంద్రబాబు చెప్పిన విధంగా పెన్షన్ల నగదు పెంచి 1వ తారీఖునే ఇళ్లవద్దకే అందించారన్నారు. ఆగస్టు 15న రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేందుకు అవసరమైన మౌలిక వసతులు, ఏర్పాట్లను చంద్రబాబు సిద్ధం చేస్తారన్నారు. 2014-19 మధ్య కాలంలో సిఎం చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలు వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం వదిలిపారిపోయాయన్నారు. వాటిని మరలా రాష్ట్రానికి తెచ్చి అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం చంద్రబాబు అమలు చేస్తారని, రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడతారని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా త్వరలోనేమారబోతుందన్నారు. అంతకుముందుగ్రామాల్లో నారా భువనేశ్వరికి ప్రజలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు. కుప్పంలో సొంత ఇంటి నిర్మాణ పనులు పరిశీలన : సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా సొ ంతింటి

నిర్మాణ పనులు పరిశీలించారు. శాంతిపురం మండలం శివపురం వద్ద నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించి కాంట్రాక్టరుతో చర్చించారు.

# పాతకక్షలతో అన్న కుటుంబాన్ని హతమార్చాడు!

## - ఆత్మహత్యకు ముందు లేఖలో పేర్కొన్న మృతుడు



క్రైమ్ (ఫైల్‌ఫోటో)

**తిరుపతి,జులై 25ప్రభాతవార్త:** ఆస్తితగాదాలు... కుటుంబ గొడవలు రక్తసంబంధీకుల్లో చిచ్చురేపి చివరకు మానవత్వాన్ని కర్కశంగా మార్చేశాయి. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల మధ్య బంధం తెంచేలా చేశాయి. రెండు సంవత్సరాలుగా అన్నదమ్ముల మధ్య సాగుతున్న ఈ వ్యవహారం చివరకు అన్న కుటుంబంలోని వదినె, ఇద్దరు చిన్నారులను దారుణంగా హతమార్చి తన కసిని తీర్చుకున్నాడు. అంతటితో ఆగకుండా తానూ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. తిరుపతిలోని పద్మావతినగర్‌లో ఉంటున్న టిపి దాస్ ముగ్గురు అన్నదమ్ములు. దాస్ రెండవ తమ్ముడు శ్రీనివాసులు మతిస్థిమితం లేనివాడు. మూడవ తమ్ముడు టిపి మోహన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, తమిళనాడు ఊత్తుకోటకు చెందిన మౌనికతో ఐదేళ్ళక్రిందట వివాహమైంది. అయితే ఆ యువతితో వివాహం మోహన్‌కు ఇష్టంలేదు. ఈ కారణంగా రెండేళ్ళక్రిందట విడిపోయారు. అప్పటినుండి మోహన్ అన్నతో తరచూ గొడవపడేవాడు. ఈ బాధతో అన్న కుటుంబంపై కక్షపెంచుకున్నాడు. తనకు కుటుంబంలేక చేశాడనే నెపంతో దాస్ భార్య సునీత(40), దేవిశ్రీ(13), నీరజ(10)లను కత్తితో గొంతుకోసి హతమార్చిన విషయం విదితమే. తనకు కుటుంబంలేక చేశాడనే నెపంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చేశారు. మృతదేహాలకు పోస్టుమార్టమ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు. కుటుంబాన్ని కోల్పోయిన మోహన్ దుఃఖాన్ని వెల్లగక్కుతున్నాడు.

## రద్దు చేసిన బెలగావీ-ఖాజీపేట ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు మీదుగా హుబ్లీ సికింద్రాబాద్‌ల మధ్య నడపాలి..

### - ఈ రైలు రద్దుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే బెళగావి-ఖాజీపేట రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రారంభంలో కొల్హాపూర్-హైదరాబాద్- కొల్హాపూర్‌ల మధ్య తిరిగిన ఈరైళ్లను ప్రయాణికుల సౌకర్యార్థం కాలక్రమేనా ఈ రైలును మణుగూరు వరకు పొడిగించారు. అయితే కోవిడ్-19 కారణంగా రద్దు చేసిన ఈ రైలు సర్వీసులను బెలగావీ-ఖాజీపేటల మధ్య మాత్రమే తిరిగేది. అయితే ఏ కారణం చేతనో రైల్వే అధికారులు ఈ రైలు రద్దు చేయడంతో తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక రాష్ట్ర ప్రజల రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హుబ్లీ, గదగ్, హొస్పేట్, బళ్లారి, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్ వంటి ముఖ్యమైన పట్టణాలకు ఈ రైలు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

# ఆన్‌లైన్ యాప్‌ల మాయాజాలం - పలమనేరులో 5వేల మందికి కుచ్చుటోపి

## - ఇప్పటి వరకు రూ.30 కోట్లు మోసపోయిన బాధితులు :డిఎస్పీకి ఫిర్యాదు

**పలమనేరు,జూలై 25,ప్రభాతవార్త:** ఓ ఆన్‌లైన్ యాప్ మాయాజాలంలో ఒక్క పలమనేరులో సుమారు 5వేల మంది మూకుమ్మడిగా మోసపోయిన సంఘటన పలమనేరులో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా పలమనేరులో దాయ్ యాప్ పేరుతో గత నెల రోజులలో ఒకరితో ప్రారంభమైన నేడు సుమారు 5 వేల మంది మోసపోయిన సంఘటన చోటు చేసుకుంది .పలమనేరు మండలంలో గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద సుమారు వంద మందికి పైగా బాధితులు ఓ ఆన్‌లైన్ యాప్ ద్వారా మోసపోయామని మాకు న్యాయం చేయాలని డిఎస్పీ విష్ణురఘువీర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు... .పలమనేరులో గత కొంత కాలంగా దాయ్ యాప్‌లో ఒక్కసారి పెట్టుబడి పెడితే ప్రతి రోజు పెట్టిన పెట్టుబడిలో 10శాతం వడ్డీగా చెల్లిస్తామని చొప్పిన మాటలను నమ్మి పెట్టుబడులు చేశారు. కొంత కాలం పెట్టిన పెట్టుబడిపై ప్రతి రోజు 10శాతం వడ్డీ రూపంలో నగదు వస్తుండడంతో ఒకరిని చూసి మరొక్కరు అంటు ఒకరితో ప్రారంభమైన పెట్టుబడులు పలమనేరులోనే 5వేల మందికిపైగా సుమారు రూ.30కోట్లు నగదు ఆ యాప్‌లో చెల్లించారు. అయితే మూడు రోజుల క్రితం రూ.లక్ష పెట్టుబడి ద్వారా 3రోజులలో రూ.2లక్షలు పొందవచ్చని ఆ యాప్ ద్వారా సమాచారం రావడంతో ఒక్కసారిగా చాలామంది ఆ యాప్‌లో పెట్టుబడులు పెట్టారు, అయితే గత సోమవారం (ఈనెల 22) నుండి ఆ యాప్ పని చేయకపోవడంతో ఉలిక్కిపడ్డారు. పట్టణంలోని ఆర్‌పిలు, గ్రూపు సభ్యుల సూచనతో చాలా మంది మహిళలు అప్పులు చేసి, వారి వద్ద ఉన్న బంగారును సైతం తాకట్టు పెట్టి ఆ యాప్‌లో నగదు జమ చేశారు. అయితే ప్రస్తుతం ఆ యాప్ పని చేయకపోవడంతో డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన డిఎస్పీ విష్ణురఘువీర్ మాట్లాడుతూ... ప్రజల ఆశలతో పలు ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని తరచూ పోలీసులు, పలు సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తునప్పటికి ప్రజలు తక్కువ సమయంలో అధిక ఆదాయం వస్తుందని ఇలాంటి యాప్‌ల ద్వారా మోస పోతున్నారని తెలిపారు. బాధితుల ఇప్పటి వరకు ఆ యాప్ నిర్వహకులను చూడలేదని తెలపడం, ఆ యాప్ ద్వారా ఎటువంటి హామీ పత్రాలు పొందకపోవడంతో అసలు సూత్రదారి ఎవరని తెలియడం లేదని, బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కృష్ణమ్మకు పంచహారతులు - హుండీ లెక్కింపుల్లో రూ.2 కోట్ల 63 లక్షలు ఆదాయం



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, జూలై 25, ప్రభాత'వార్త' :** పవిత్ర కృష్ణమ్మ వారికి గురువారం నాడు పంచహారతులను సమర్పించారు. వేదపండితులు వేదనాదం పలుకుతుండగా, పసుపు, కుంకుమలను సమర్పిస్తూ హారతులందించారు. అనంతరం పవిత్ర సారెను శ్రీ కృష్ణానదీమతల్లికి సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- హుండీ లెక్కింపుల్లో రు.2కోట్ల 63లక్షలు:** దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా మొత్తం రు.2,63,18,540 ల నగదుతో పాటు బంగారం 380 గ్రాములు, వెండి 5కెజిల 540 గ్రాములు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విదేశీ కరెన్సీ అయిన యుఎస్‌ఎ 281 డాలర్లు, ఆస్ట్రేలియా 70 డాలర్లు, ఒమన్ 401 రియాల్స్, కెనెడా 5 డాలర్లు, యుఎఇ 10 దిర్హమ్స్, సింగపూర్ 10 డాలర్లు, యూరప్ 110 యూరోలు, ఇజ్రాయెల్20 షేకల్స్, మలేషియా 1 రింగట్స్, సౌది 10 రియాల్స్ ను భక్తులు హుండీల్లో కానుకలుగా సమర్పించినట్లు తెలిపారు. ఇ హుండీ ద్వారా రు.54,228లను భక్తులు సమర్పించారన్నారు. ఇఓ కెఎస్ రామారావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపుల్లో డిప్యూటి ఇఓ లీలాకుమార్, దేవదాయశాఖాదికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్, భవానీ సేవాదారులు పాల్గొన్నారు.

**- భక్తిశ్రద్ధలతో ఆషాడం సారె:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం గురువారం వేడుకలు నిర్వహిస్తూ సారెను దుర్గమ్మకు సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఆలయ అధికారులు మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, వేద మంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్త బృందాల వారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తబృందాలవారికి వేదాశీర్వచనాలందించారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**- శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు పూజలు:** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలోని శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా వేదోక్తంగా పూజాదికాలు నిర్వహించారు. అనంతరం చూడముచ్చటగా పట్టువస్త్రాలతో, దివ్యాభరణాలతో, పలు వర్ణమయ పుష్పాలంకరణతో అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మ ఆలయంలో భక్తులకు సేవలందిస్తున్న సెక్యూరిటీ విభాగాన్ని ఇఓ కెఎస్ రామారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీచేసి సూచనలందించారు. దుర్గమ్మను రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

26-7P□g7exHMNWJQE.qxd:26-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:29 AM Page 1





గురువారం అసెంబ్లీలో బడ్జెట్ చదువుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చిత్రంలో సీఎం రేవంత్ ఉన్నారు



# తెలంగాణ బడ్జెట్ 2024-25

# వ్యవసాయానికి అగ్ర ప్రాధాన్యం

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** వ్యవసాయ, దాని అనుబంధ రంగాలకు ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ సర్కార్ 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 72,659 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందులో పశు సంవర్ధక విభాగానికి 1,980 కోట్ల రూపాయలు, ఉద్యాన శాఖకు 737 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపింది. ఈ ఏడాది రైతు రుణ మాఫీ, రైతు భరోసా, పంటల బీమా పథకం, రైతు బీమా, రైతు కూలీలకు ఆర్థిక సహాయం అదించేందుకు అవసరమైన నిధులను దృష్టిలో ఉంచుకుని ఈ కేటాయింపులు జరిపింది. ఇందులో రుణ మాఫీ, రైతు భరోసా పథకాలకు 54 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటాయని అంచనా వేయగా, ఈ సీజను నుండి అమలు చేయనున్న పంటల బీమా పథకానికి 3 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా నిమిత్తం 1,500 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు మరో 500 కోట్ల రూపాయల మేర నిధులను ఖర్చు చేయనుంది.

ప్రధానంగా ఒక్కో రైతుకు 2 లక్షల రూపాయల మేర వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం 31 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. అలాగే రైతు భరోసా పెట్టుబడి పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన రైతులకు ఒక ఎకరానికి 15 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించింది. ఈ పంట పెట్టుబడి సాయాన్ని రెండు విడతల్లో జమ చేయాలని నిర్ణయించింది.

ఇప్పటి వరకూ రైతు బంధు కింద ఎకరానికి 10 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం ఒకే విడతగా అందిస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 15 వేల రూపాయలకు పెంచడంతో ఆ మొత్తాన్ని రెండు విడతలుగా రైతు ఖాతాల్లో జమ చేసే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా కేటాయింపు చేసింది. అలాగే భూమి విస్తీర్ణంపై కూడా పరిమితిని పెట్టనుంది. రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు ఎకరాల వరకే రైతు భరోసా సాయం అందించనుంది. అలాగే భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున అందించ నుంది. దీంతో పాటు, రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పంటల బీమా పథకాన్ని ఈ సంవత్సరం నుండి అమలు చేయనుంది. ఇందుకు గాను రైతులు రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా వారి వాటా ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే భరించనుంది. ఫసల్ బీమా యోజన కింద హెక్టారుకు పంటలను బట్టి రైతు వాటా కింద దాదాపు 1,000 రూపాయల నుండి 1,600 రూపాయల వరకూ ఉంటుంది. బీమా మొత్తంలో వానాకాలం పంటలకు 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం ప్రీమియంను రైతు చెల్లించాల్సి ఉండగా, దీన్ని రాష్ట్ర సర్కారే భరించనుంది. ఇక సన్న రకం వరి ధాన్యాన్ని ప్రోత్సహించేందుకు క్వింటాకు 500 రూపాయల బోనస్‌ను చెల్లించనుంది. కాగా రాష్ట్రంలో ఈ ఏడాది లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో 737 కోట్ల రూపాయల కేటాయించింది.

**రూ.72,659 కోట్ల కేటాయింపు**

**పశుసంవర్ధక శాఖకు రూ.1,980 కోట్లు**

# మహాలక్ష్మి.. ఉచిత రవాణా పథకం

**మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా చేశాం**

**ఈ పథకం పరోక్షంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం**

**అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం తెలంగాణ సంస్కృతి అనీ, మహాలక్ష్మి పథకంతో మహిళలకు టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహిళలు ప్రయాణించే దూరంపై గానీ, ఎన్నిసార్లయినా ఎటువంటి పరిమితి లేదనీ, ఉచిత బస్సు పథకాన్ని ఇప్పటి వరకు 68.60 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వెల్లడించారు. పర్యవసానంగా తెలంగాణ మహిళలకు రూ.2,351 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు. గురువారం 2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ సచివాలయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఈ ఉచిత బస్సు సౌకర్యంతో రాష్ట్రమంతా మహిళల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని రాష్ట్రం నలుమూలల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను, దేవాలయాలను, బంధుమిత్రులకు సందర్శించే వెసులుబాటు ఏర్పడిందన్నారు. ఈ ఉచిత బస్సు సౌకర్యం పరోక్షంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందనీ, ఈ పథకానికి అయ్యే ఖర్చు ఆర్టీసీకి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుందని వెల్లడించారు. దీనివల్ల ఆర్టీసీ సంస్థ కూడా ఆర్థికంగా బలోపేతమై బిలియన్ డాలర్ కార్పొరేషన్‌గా అవతరించడానికి దోహదం చేస్తుందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వెల్లడించారు.

**నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సాకారం**

రోటీ, కపడా ఔర్ మకాన్‌లలో మకాన్ ఎంతో మంది నిరుపేదలకు ఎండమావేననీ, పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే నూతన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించి వారి ఆశలు నిజం చేసిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామనీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు రూ.6 లక్షలు చెల్లిస్తామని వెల్లడించారు. 2024 24 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. రెండు పడక గదుల ఇండ్ల పథకం కింద పూర్తయిన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తామనీ, పూర్తి కాని ఇండ్లను సత్వరమే పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించి అర్హులకు అందజేస్తామన్నారు. ఈ గృహ నిర్మాణ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల సొంతింటి కలను సాకారం చేసి వారి జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఇతోధికంగా తోడ్పడుతాయని స్పష్టం చేశారు.

# పోలీస్ శాఖకు రూ.9,564 కోట్ల కేటాయింపు

**డ్రగ్స్‌రహిత రాష్ట్రంపై సర్కార్ ఫోకస్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియాను అంతం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు యువతను నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల కట్టడి చేసేందుకు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు బడ్జెట్‌లో హోం శాఖకు ప్రభుత్వం రూ.9,564 కోట్లు కేటాయించింది. డ్రగ్స్ రవాణా,వినియోగం చేస్తూ ఎవరు పట్టుబడిన వారు ఎంతటి గొప్పవారైనా,పలుకుబడి ఉన్నవారైని ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షించాలంటూ ఇప్పటికే క్లీయర్‌గా పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చామని సభలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ, నార్కోటిక్ బ్యూరో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్,రైల్వే స్టేషన్లు,పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు,పబ్బులు,క్లబ్‌లు,గౌడౌన్లలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా విద్యాసంస్థల్లో యాంటీ గ్రడ్ కమిటీలు ఏర్పాటు చేసి... 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ ఫోల్చర్స్‌గా నియమించామని తెలిపారు. మాదక ద్రవ్యాల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ నటుల సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేయడానికి ఇంతకు ముందు ప్రజలకు కేవలం నాలుగు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో మాత్రమే సదుపాయం ఉండేదని, కానీ మా ప్రభుత్వం ఆ ఫిర్యాదులను రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలోనమోదు చేసుకునేలా అవకాశం కల్పించామన్నారు.

# బడ్జెట్‌లో అంతా అంకెల గారడీయే

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభూతకల్ప, అంకెల గారడీ, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప



ఏమీ కనిపించడం లేదన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పంట పెట్టుబడి సాయంకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవు అన్నారు. ఆసరా పెన్షన్ల ప్రస్తావన లేదని, పెన్షన్లు పెంచుతామని మోసం చేశారన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఊసేలేదన్నారు. దళిత సంక్షేమం రూ.21,072 కోట్ల నుంచి రూ.7638కి తగ్గిపోగా, గిరిజన సంక్షేమం రూ.4365 కోట్ల నుంచి రూ.3969 కోట్లకు తగ్గిపోయిందన్నారు. 2023-24లో రూ.2000కోట్లు ఉంటే మైనార్టీ నిధులను ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.3003 కోట్ల కేటాయించారన్నారు. మహిళలకు ద్వాక్రా రుణాలు అని ప్రస్తావించారు. అది ఇప్పటి వరకు ఉన్నదే అన్నారు. విద్యార్థినులకు స్కూటీ అన్నారు. అదీ లేదు. విద్యానిధి కింద రూ.5లక్ష సాయం లేదన్నారు. విద్యావ్యవస్థను బాగు చేయడానికి 15శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటాయించారన్నారు.

రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వ బడ్జెట్‌లో చూపించలేదన్నారు. గత సర్కారు చేసినట్లే ప్రభుత్వ భూములన్ని అమ్మాలని చూస్తుందని, దీన్ని తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు అన్నారు. గత సర్కారు చేసిన విచ్చల విడి అప్పులను కట్టేందుకు, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు మరిన్ని అప్పులు చేస్తున్నారన్నారు.

గత ప్రభుత్వం తెచ్చిన దానికంటే 17వేల కోట్లు ఎక్కువ అప్పులు తెచ్చుకుంటామని ఈ ఆర్థిక సంవత్సరంతో ప్రతిపాదించారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందు దొందే అన్నారు.

# ఇక పటిష్టమైన 'ఎకో టూరిజం'

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** 2024 25 సంవత్సరానికి సంబంధించి అడవులు, పర్యావరణ శాఖకు రూ.1,064 కోట్లు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అడవులను పరిరక్షించుకుంటూ వాటిని మరింత విస్తృతపరచి అటవీ వైశాల్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనీ, అటవీ పరిరక్షణ, అభివృద్ధికి దోహపడే విధంగా ఇకో టూరిజమ్‌ను పెంపొందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

గురువారం తెలంగాణ శాసనసభలో 2024 25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో విస్తారమైన అటవీ సంపద ఉందనీ, ఎన్నో సుందర జలపాతాలు, వన్య జీవులు, డ్యాంలు, జలాశయాలు ఉన్నాయన్నారు. పటిష్టమైన ఈకో టూరిజం విధానాన్ని రూపొందించడానికి అటవీ శాఖ మంత్రి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందనీ, ఒడిశా, కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో ఈ కమిటీ పర్యటించి వారనుసరించే ఉత్తమ పద్ధతులను సేకరించి ఇచ్చే నివేదిక ఆధారంగా ఇకో టూరిజం పాలసీని రూపొందించి అమలు చేస్తామన్నారు.

ఇకో టూరిజం కోసం తెలంగాణలోని ఏడు అటవీ ప్రాతాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్, వికారాబాద్ అనంతగిరి సర్క్యూట్, ఖమ్మంలోని కనకగిరి, ఆదిలాబాద్‌లోని కుంటాల జలపాతం, కొత్తగూడెంలోని కిన్నెరసాని, పాకాల, ఏటూరు నాగారం సర్క్యూట్‌లను గుర్తించామన్నారు. అలాగే, ఈ ఏడాది 20.02 కోట్లను నాటే లక్ష్యంతో ప్రభుత్వం వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిందనీ తెలిపారు. మానవులకు, జంతువులకు మధ్య జరిగే ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు అందజేసే పరిహారాన్ని తమ ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిందనీ, దీనివల్ల అటవీ ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు భరోసా ఉంటుందని భట్టి స్పష్టం చేశారు.

**అడవులు, పర్యావరణ పరిరక్షణకు రూ.1,064 కోట్లు**

**ఏడు అటవీ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు**

# విద్యారంగంపై స్పెషల్ ఫోకస్

**రూ.21,292 కోట్లు కేటాయింపు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** రాష్ట్రంలో విద్యా రంగం పటిష్టతకు రూ.21,292 కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇందులో జనరల్ ఎడ్యుకేషన్ కోసం రూ.3వేల 619 కోట్ల 11 లక్షలు,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి రూ.925 కోట్ల 73లక్షలు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణకు రూ.7కోట్ల 50లక్షలు,సమగ్ర శిక్షా అభియాన్‌కి రూ.1952 కోట్లు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేసింది,. విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసుతల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. ఇందులో రూ.వంద కోట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, మరో వంద కోట్లు మహిళా విశ్వ విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు,మిగతా నిధులు కాకతీయ సహా ఇతర వర్సీటీలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. యువతకు నైపుణ్య శిక్షణకు టాటా టెక్నాలజీ ఒప్పందం చేసుకుని, ఇందులో భాగంగా ఆరు కొత్త కోర్సులకు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించి నట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి తెలిపారు.

**రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం: ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, కార్యదర్శి టి.నాగరాజు మండి పడ్డారు. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం మాత్రమే కేటాయించారని, గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ. 21,292 కోట్లు కేటాయించాని పేర్కొన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి, కానీ దాని ఊసు ఈ బడ్జెట్‌లో లేదని తప్పుపట్టింది. యూనివర్సీటీల అభివృద్ధి రూ.500 కోట్లతో ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 7.3శాతం నిధులు మాత్రమే విద్యారంగానికి కేటాయిం చారని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు 15శాతం



నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్ కేటాయింపులు విద్యకు ఏమాత్రం సరిపోవదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మీణ్ విమర్శించారు.



# పరిశ్రమలకు రూ.2,762 కోట్లు

**ఐటికి రూ.774 కోట్లు**

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోన పరిశ్రమల శాఖకు రూ.2,762కోట్ల రూపాయలను కేటాయిం చింది. పెట్టుబడులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్ది, స్థానికంగానూ, విశ్వవ్యాప్తంగానూ, సులభంగా ఉద్యోగాలు పొందేందుకు నైపుణ్యాలను తెలంగాణ యువకల్లో పెంపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

ఈ లక్ష్యంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌లో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని స్థాపించి నడిపించాలని నిర్ణయించింది. ఈ విశ్వవిద్యాలయంలో 17 వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పే సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులు ప్రారంభమౌతాయి. నేరుగా పరిశ్రమలతో అనుసంధానింపబడి, అధ్యయన- ఆచరణ మధ్య అంతరం లేని విధంగా, ఉద్యోగార్జనే ఏకైక లక్ష్యంగా కోర్సుల బోధనాంశాలకు రూపకల్పన చేస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

తెలంగాణ, కృత్రిమ మేథో పరిజ్ఞాన రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, హైదరాబాద్‌ను ఈ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. మన నగరం, భవిష్యత్తులో ఏఐ కంప్యూటర్ పరికరాలతో అత్యాధునిక కృత్రిమ మేథో పరిజ్ఞాన పరిశోధక కేంద్రంగా రూపొందుతుంది. తెలంగాణ కృత్రిమ మేథో శిఖరాగ్ర సమావేశం హైదరాబాద్‌లో ఈ సెప్టెంబరు 5,6 తేదీల్లో జరుగుతుందని ప్రకటించడానికి ఎంతో ఆనందంగా ఉందన్నారు. కృత్రిమ మేథో పరిజ్ఞానం అందరికి ఉపయోగపడాలి అనే ప్రధానాంశంగా జరిగే ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా నిపుణులు, ప్రభావశీలురు మొదలైన వారు 2000 మంది హాజరు అవుతారు. ఈ సమావేశం ఏఐ రంగంలో తెలంగాణ పురోగతికి చాలా దోహపడుతుందన్నారు. ఈ క్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకి ఈ బడ్జెట్‌లో రూ. 774కోట్లను ప్రతిపాదిస్తున్నట్లు వెల్లడించారు. నిజాంషుగర్స్‌ను పునరుద్ధరణకు జనవరి 2024లో ఒక కమిటీని నియమించినట్లు, త్వరలోనే తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినా నిజాం షుగర్స్ లిమిటెండ్‌ను తిరిగి ప్రారంభిస్తామన్నారు.



# విద్యుత్ శాఖకు అరకొర కేటాయింపు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ సంస్థలకు ప్రస్తుత 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో అంతంత మాత్రంగానే కేటాయింపులు జరిగాయి. అసలే నష్టాలు, అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న విద్యుత్ సంస్థలను ఆదుకునే దిశగా సర్కార్ కేటాయింపులు జరప లేదు. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు రూ.16,410 కోట్ల మేర నిధులు కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 11 కొత్త ఎక్స్‌ట్రా హై టెన్షన్ సబ్ స్టేషన్ల నిర్మాణం, 31 ఎక్స్‌ట్రా హై ఓల్టేజ్ పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల సామర్థ్యం పెంపునకు రూ.3,107 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌లో అదనంగా 100 విద్యుత్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక సాంప్రదాయేతర, కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యనిస్తూ నూతన విద్యుత్ పాలసీని తీసుకురానుంది. కాగా విద్యుత్ సంస్థలు ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి.

విద్యుత్ సంస్థలకు ఆదాయ, వ్యయాల మధ్య లోటు రూ.11,058 కోట్లగా ఉంది. దీంతో విద్యుత్ నష్టాలు రూ.50,275 కోట్లకు చేరుకున్నాయి. విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల మొత్తం అప్పులు 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.22,423 కోట్లు ఉండగా, ఇప్పుడవి రూ.81,516 కోట్లకు పైగా పెరిగాయి. వీటిలో విద్యుత్ కొనుగోలు బిల్లుల చెల్లింపుల కోసం తీసుకున్న స్వల్పకాలిక రుణాలే రూ.30,406 కోట్లుగా ఉన్నాయి. ఈ రుణాలకు నెలకు వడ్డీ కింద రూ.1,000 కోట్ల అదనపు

**బడ్జెట్‌లో రూ.16,410 కోట్లు**

**11 సబ్ స్టేషన్లు, 31 పవర్ ట్రాన్స్‌ఫర్మర్ల ఏర్పాటు**

**ప్రభుత్వ సబ్సిడీలే విద్యుత్ సంస్థలకు భారం**

భారం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నెల నెలా బిల్లుల రూపంలో రూ.2,800 కోట్ల ఆదాయం వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా రూ.958 కోట్లను మాత్రమే విడుదల చేస్తోంది. ఇవన్నీ కలిపితే మొత్తం నెల వారీ ఆదాయం రూ.3,758 కోట్లుగా ఉంది. ఇక వ్యయానికి సంబంధించి విద్యుత్ కొనుగోలుకు డిస్కంలు ప్రతీ నెలా రూ.3,305 కోట్లు చెల్లించాల్సి వస్తోంది.ఇవి కాకుండా విద్యుత్ పీక్ సమయంలో అదనంగా నిధులు ఖర్చు చేస్తున్నాయి.



# మహిళల ఆసియా కప్‌లో సెమీ బెర్త్‌లు ఖరారు

## నేటి సెమీస్‌లో భారత్-బంగ్లాదేశ్

## పాకిస్థాన్-శ్రీలంక మధ్య మ్యాచ్

## 28న అంతిమ పోరు

**ఢిల్లీ:** క్రికెట్ పిచ్‌పై మరోసారి అతిపెద్ద పోరుకు రంగం సిద్ధమైంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య మరో పోరు జరుగబోతోంది. క్రికెట్ మైదానంలో ఫైనల్స్‌లో భారత్, పాకిస్థాన్‌లు మళ్లీ తలపడే ఛాన్స్ కన్పిస్తోంది. ఇప్పటికే టీమిండియా శ్రీలంక టూర్‌లో ఉంది. అంటే ప్రస్తుతం భారత్ నక్రికెట్ పురుషుల జట్టు ఉన్న దేశంలోనే మహిళల జట్టు కూడా పర్యటనలో ఉంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో తాజాగా సెమీస్‌కు బెర్తులు ఖరారయ్యాయి. గ్రూప్ ఏ సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే ఫైనల్ కాగా, ఇప్పుడు గ్రూప్ బిలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. ఈ టోర్నీ నుండి మలేసియా, థాయ్‌లాండ్ జట్లు నిష్క్రమించాయి. దీంతో గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, గ్రూప్ బిలో బంగ్లాదేశ్, శ్రీలంక సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ నెల 26వ తేదీ నుండి సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు జరగనున్నాయి. మధ్యాహ్నం భారత్-బంగ్లాదేశ్‌కు, రాత్రి పాకిస్థాన్-శ్రీలంక జట్ల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో గెలిచే జట్ల మధయ ఈ నెల 28వ తేదీన తుది పోరు జరగుతుంది. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్ మహిళల జట్టు తొలి సెమీ ఫైనల్ బాంగ్లాతో ఆడనుంది. ఇక నిదా దార్ నాయకత్వంలోని పాక్ జట్టు రెండో సెమీ ఫైనల్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఇప్పుడు భారత్, పాకిస్థాన్ మహిళల జట్టు తమ తమ సెమీ ఫైనల్ మ్యాచ్‌లను గెలిస్తే, ఈ నెల 28వ తేదీన జరిగే ఫైనల్‌లో వారి మధ్య మరో భీకర పోరు జరిగే పరిస్థితి ఏర్పడనుంది. ఇదే జరిగితే మరో 48 గంటల్లో టీమిండియా, పాక్ మధ్య రెండో సారి హై ఓల్టేజ్ మ్యాచ్‌లో తలపడే ఛాన్స్ ఉంటుంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఈ నెల 19వ తేదీన తొలి పోరు జరిగింది. ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థితో జరిగిన తొలి మ్యాచ్ ఇదే. మహిళల ఆసికప్‌లో భారత్ మహిళా జట్టు పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు అన్నీ ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

# ఛాలెంజర్ మ్యాచ్‌కు సూపర్ కింగ్స్‌కు అర్హత

## 9 వికెట్ల తేడాతో న్యూయార్క్‌పై ఘన విజయం

## టోర్నీ నుండి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్



**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో టెక్సాస్ సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఈ మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ భీకర ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌తో గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఫాఫ్ మరో అర్ధ సెంచరీ బాదాడు. ఫలితంగా సూపర్ కింగ్స్ 9 వికెట్ల తేడాతో ఎంఐ న్యూయార్క్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ రషీద్ ఖాన్ 30 బంతుల్లో 55 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లతో మ ఎరుపు హాఫ్ సెంచరీతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఎంఐ ఇన్నింగ్స్‌లో రషీద్‌తో పాటు, మెనాంక్ పటేల్ 48 పరుగులు, షయాన్ జహంగీర్ 26 పరుగులతో మాత్రమే రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో స్టోయినిస్, ఆరోన్ హార్డీ చెరో 2 వికెట్లు పడగొట్టగా, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్, బ్రావో తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఒక మ ఓస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ కింగ్స్ ఓపెనర్లు డుప్లెసిస్ 72 పరుగులు, డెవాన్ కాన్వే 43 బంతుల్లో 51 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా సత్తా చాటడంతో 18.3 ఓవర్లలో వికెట్ నష్టానికి అలవోకగా విజయం సాధించింది. బంతితో రాణించిన ఆరోన్ హార్డీ బ్యాట్‌తోనూ 22 బంతుల్లో 40 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా రాణించాడు.

ఈ మ్యాచ్‌లో గెలుపుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించగా, ముంబై ఇండియన్‌స టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ నెల 26వ తేదీన క్వాలిఫయర్ మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్ ఆడుతుంది. క్వాలిఫయర్ విజేత, ఛాలెంజర్ గేమ్ విజేత జూలై 28వ తేదీన జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.

# ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలి బోణీ



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలిసారిగా బోణీ కొట్టింది. అనధికారికంగా ప్రారంభమైన ఫుట్‌బాల్ పోటీలో స్పెయిన్ ఈ విజయం సాధించింది. ఇటీవలే యూరో కప్ గెలిచిన జోష్‌లో ఉన్న స్పెయిన్ తొలి మ్యాచ్‌తోనే ఖాతా తెరిచింది. పశ్చిమ పారిస్‌లో ఉన్న పార్క్‌డెస్ ప్రిన్సెస్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 2-1తో ఉజ్బెకిస్థాన్‌ను చిత్తు చేసింది. స్పెయిన్ ఫుట్‌బాలర్ మార్క్ పుబిల్ ఆట 29వ నిముషంలో గోల్ కొట్టి ఒలింపిక్స్‌లో తొలి గోల్ కొట్టిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక సారధి లియోనల్ మెస్సీ లేకుండా ఒలింపిక్స్ ఆడుతున్న అర్జెంటీనా, మొరాకోతో మ్యాచ్‌ను 2-2తో డ్రా చేసుకుంది. న్యూజిలాండ్ 1-0తో గినియాపై నెగ్గింది. రగ్బీ సెవెన్స్‌లో ఆస్ట్రేలియా, అర్జెంటీనా, ఫిజీ, ఐర్లాండ్ విజయాలు నమోదు చేశాయి.

# ఐటిఆర్ గడువు పొడిగింపుల్లేవ్: ఐటి శాఖ క్లారిటీ

**న్యూఢిల్లీ, జులై 25:** ఐటిఆర్ రిటర్న్ల గడువుకు సంబంధించి చక్కర్లు కొడుతున్న ఫేక్ న్యూస్ ఆదాయపు పన్ను శాఖ క్లారిటీ ఇచ్చింది. ఐటిఆర్ ఇ-ఫైలింగ్ తేదీని ఆగస్టు 31 వరకు పొడిగించినట్లు ఓ వార్త క్లిప్పింగ్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమ వుతోంది. ఈ వార్త ఫేక్ అని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ఐటిఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ జులై 31 అని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. "ఐటిఆర్ ఇ-ఫైలింగ్ తేదీ పొడిగింపునకు సంబంధించి సందేశ్ న్యూస్ పేరు తో న్యూస్ క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నట్లు మాకు తెలిసింది. ఇది ఫేక్ న్యూస్. ఇన్‌కమ్ టాక్స్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ నుంచి వచ్చే అప్‌డేట్‌లను మాత్రమే అనుసరించాలని పన్ను చెల్లింపుదారులకు సూచిస్తున్నాం" అని వివ రించింది. అదేవిధంగా ఆదాయపు పన్నురీఫండ్‌లకు సంబం ధించి చేస్తున్న స్కామ్ గురించి కూడా ఐటి శాఖ హెచ్చరిం చింది. 'తమ రీఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి, ఒక కొత్త రకమైన స్కామ్ ఆందోళ నలు లేవనెత్తింది. టాక్స్ రీఫండ్ పేరుతో స్కామర్లు ఎస్ఎంఎస్‌లు, మెయిల్ పంపుతూ ట్యాక్స్ పేయర్స్ బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును హరించడానికి ప్రయత్నిస్తున్నారు' అని అప్రమత్తం చేసింది.




# ఐపిఒకు ఏకమ్స్ డ్రగ్స్..

**ముంబై, జులై 25:** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు కొనసాగుతుందని కంపెనీ గురువారం ప్రకటించింది. ఐపిఒలో షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని నిర్ణయిం చింది. రూ.680 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచనుంది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను కంపెనీ తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించు కోనున్నట్లు కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని స్పష్టం చేసింది. పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ మారెనకట్ కేపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని సంస్థలు అంచనా వేశాయి.

# ఒలింపిక్స్‌లో భారత్ మహిళల శుభారంభం

## ఆర్చరీలో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత




**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మహిళ ఆర్చర్లు శుభారంభం చేశారు. టీమ్ ఈవెంట్‌లో అంకితా భవత, భజన్ కౌర్, దీపికా కుమారి త్రయంతో కూడిన భారత్ ఆర్చరీ జట్టు క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది. గురువారం జరిగిన ర్యాంకింగ్ రౌండ్ ఈవెంట్‌లో ఈ భారత్ ఆర్చర్ల త్రయం నాలుగో స్థానంలో నిలవడంతో నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ ఈవెంట్లలో భారత్ ఓవరాల్‌గా 1983 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. భారత్ బృందంలో తొలిసారి ఒలింపిక్స్‌లో భాగమైన యువ అర్చర్ అంకిత భకత్ అద్భుతమైన ప్రదర్శన కనపరచింది. అంకిత 666 పాయింట్లతో 11వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అంకితతో పాటు, భజన్ కౌర్ 659 పాయింట్లు, దీపికా కుమారి 658 పాయింట్లతో వరుసగా 22, 23 స్థానాల్లో నిలిచారు. ఇక సీడింగ్ నిర్ణయాత్మక ఈవెంట్‌లో కొరియా 2046 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చైనా 1996 పాయింటున్న, మెక్సికో 1986 పాయింట్లతో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

# నేడే విశ్వ క్రీడా సంబరం

## అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

## ఒలింపిక్స్‌కు 117 మందితో భారత్‌నబలగం సిద్ధం

### పతకాల పంటపై ఇండియన్స్ ఆశలు



ఢిల్లీ: అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న విశ్వ క్రీడా సంరంభం పారిస్ ఒలింపిక్స్‌కు తెరలేచింది. పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలింపిక్స్ పోటీలను అంగరంగ వైభవంగా ప్రారంభించేందుకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 26వ తేదీన జరిగే ప్రారంభత్సవం తర్వాత పారిస్ ఒలింపిక్స్ క్రీడలు అధికారికంగా మొదలవుతాయి. అయితే సాకర్, రగ్బీ సెవెన్స్ పోటీలు మాత్రం ఈ నెల 25వ తేదీనే ఆరంభమయ్యాయి. స్పెయిన్-ఉజ్బెకిస్తాన్ మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌తో అంతర్జాతీయ ఆటల పండగ మొదలైంది. ఇక భారత్ విషయానికి వస్తేగత మూడేళ్లుగా ఇండియా క్రీడాకారులు ఏ లక్ష్యంతోనైతే సాధన చేస్తున్నారో, ఆ ప్రయత్నాలను పతకాల రూపంలో మార్చేందుకు సమయం ఆసన్నమైంది. నేడు ఆర్చరీలో పురుషుల, మహిళల వ్యక్తిగత రికర్వ్ ర్యాంకింగ్ రౌండ్‌తో భారత్ క్రీడాకారుల సమరానికి తెర లేస్తుంది. ర్యాకింగ్ రౌండ్‌లో ఆయా ఆర్చర్లు సాధించిన పాయింట్లు, ర్యాంక్ ఆధారంగానే ఆర్చరీ ప్రధాన పోటీల డ్రాను ఖరారు చేస్తారు కరోనా మహమ్మారి కారణ:గా 2020 టోక్యో ఒలింపిక్స్ ఒక ఏడాది వాయిదా పడి 2021లో జరగ్గా, భారత్ నుండి 18 క్రీడాంశాల్లో 17 మంది బరిలోకి దిగారు. ఇందులో ఒక స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి 7 పతకాలు దక్కించుకుని భారత్ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనపరచారు. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ 48వ ర్యాంక్‌లో నిలిచింది. మూడేళ్ల తదుపరి మళ్లీ పారిస్ వేదికగా ఒలింపిక్స్ వచ్చాయి. ఈ సారి ఈ ఒలింపిక్స్‌లో 16 క్రీడాంశాల్లో మొత్తం 117 మంది క్రీడాకారులు పోటీ పడుతున్నారు.

ఒలింపిక్స్ సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులపై ఏకంగ 470 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. అథ్లెటిక్స్‌లో అత్యధికంగా 29 మంది అర్హత సాధించగా, ఇందులో పురుషుల విభాగంలో 18 మంది, మహిళల విభాగంలో 11 మంది పోటీ పడుతున్నారు. అలాగే షూటిషూటింగ్‌లో 21 మంది తమ గురికి పదును పెట్టనున్నారు. ఇందులో పురుషుల విభాగంలో 10 మంది, మహిళల విభాగంలో 11 మంది పాల్గొంటున్నారు. హాకీలో 16 మంది అర్హత సాధించగా, వీరిలో పురుషుల విభాగం నుండి 16 మంది పోటీలోకి దిగుతున్నారు. టేబుల్ టెన్నిస్‌లో 8 మంది పోటీ పడుతుండగా, మహిళ విభాగంలో 4 గురు, పురుషుల విభాగం నుండి 4 గురు, బ్యాడింటన్‌లో 7 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 4 గురు, మహిళల విభాగంలో 3 గురు, ఆర్చరీలో 6 పాల్గొంటుండగా, పురుషుల విభాగం నుండి 3 గురు, మహిళల విభాగంలో 3 గురు, బాక్సింగ్‌లో 6 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 2, మహిళల విభాగం నుండి 4 గురు, రెజ్లింగ్ పోటీల్లో 6 గురు ఎంపిక కాగా, వీరిలో పురుషుల విభాగం నుండి ఒక్కరు, మహిళ విభాగంలో 5 గురు, స్విమ్మింగ్‌లో పురుషుల, మహిళల విభాగాల నుండి ఒక్కొక్కరు, సెలియింగ్‌లో ఇద్దరు పోటీలో ఉండగా, మహిళల, పురుషుల విభాగాలకు ఒక్కొక్కరు గోదాలోకి దిగుతున్నారు. ఇక ఈక్వేరస్టియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ఒక్కొక్కరు చొప్పున, టెన్నిస్‌లో 3 గురు ఎంపిక కాగా వీరంతా పురుషుల విభాగంలో, గోల్ఫ్ క్రీడలో పురుషుల విభాగం నుండి 4 పోటీపడుతున్నారు.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు




**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు, మూలధన లాభాలపై బడ్జెట్‌లో పన్ను ప్రతిపాదించడం వంటి కారణా లతో గురువారం ఉదయం భారీ నష్టాలతో సూచీలు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులో అమ్మకాలు సూచీలను పడేయ గా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి స్టాక్స్ దన్నుగా నిలిచాయి. దీంతో భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి. నిఫ్టీ 24,400 స్థాయిని నిలుపుకొంది. సెన్సెక్స్ గురువారం ఉదయం 79,542.11 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభ మైంది. ఆద్యంతం నష్టాల్లో కొనసాగిన ప్పటికీ, నష్టాలు క్రమంగా తగ్గుముఖం పడుతూ వచ్చాయి. చివరికి 109.08 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 80,039 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 7.40 పాయింట్ల నష్టంతో 24,406.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.17గా ఉంది. టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.22 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధర కాస్త తగ్గుముఖం పట్టింది. ఇన్నాళ్లూ ఔన్సు బంగారం ధర 2400 డాలర్లకుపైన ట్రేడవుతూ రాగా, ప్రస్తుతం 2371 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయంగా కస్టమ్స్ సుంకం తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయి.

# కెనరా బ్యాంకు లాభం రూ.3,905.28 కోట్లు




**ముంబై, జులై 25:** కెనరా బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలను గురు వారం విడుదల చేసింది. నికర లాభం యేడాది ప్రాతిపదికన 10.5శాతం పెరిగి రూ.3,905.28 కోట్లుగా ఉన్న ట్లు ప్రకటించింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన బ్యాంకు నికర లాభం 4శాతం వృద్ధి చెందిం ది. ఇదే క్రమంలో కంపెనీ అసెట్ క్వాలిటీ మెరుగుపడింది. ఈ క్రమంలో బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి 4.14 శాతంగా ఉంది. అయితే గత యేడాది ఇదే కాలంలో నిరర్ధక ఆస్తులు 5.15 శాతంగా ఉన్నట్లు బ్యాంకు నివేదించింది. అలాగే నికర ఎన్‌పిఎ నిష్పత్తి మార్చి త్రైమాసికంలో 1.27 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గింది. జూన్ 30 నాటికి స్థూల నిరర్ధక ఆస్తులు రూ.40,356.38 కోట్లుగా ఉన్నాయి. రిపోర్టింగ్ త్రైమాసికంలో బ్యాంకు మొత్తం దేశీయ డిపాజిట్ వార్షిక ప్రాతిపదికన 11.47శాతం పెరిగి రూ.12.31 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే బ్యాంకు టర్మ్ డిపాజిట్లు యేడాదికి 4.82 శాతం పెరిగి రూ.8.50 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో రిటైల్ టర్మ్ డిపాజిట్ రూ.5.15 లక్షల కోట్లుగా ఉన్నట్లుబ్యాంకు నివేదించింది.బ్యాంకు దేశీయ స్థూల అడ్వాన్సులు యేడాది కి 9.17 శాతం పెరిగి రూ.9.21 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయం, అనుబంధ అడ్వాన్సులు 8.14 శాతం పెరిగి రూ.2.53 లక్షల కోట్లకు చేరుకున్నా యి. ఈ క్రమం లో మార్కెట్లు ముగిసే సమయానికి కెనరా బ్యాంకు స్టాక్ ధర ఎన్ఎస్ఇలో రూ.112 వద్ద ప్రయాణాన్ని ముగించింది.

# క్షీణించిన యాక్సిస్ బ్యాంకు షేరు




**ముంబై, జులై 25:** దేశంలో ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీ పతనాన్ని చవిచూసింది. ఇంట్రాడేలో స్టాక్ ఎన్ఎసఇలో టాప్ లూజర్ స్టాక్‌గా కొనసాగింది. ఈ క్రమంలో స్టాక్ 7శాతానికిపైగా పతనాన్ని నమోదు చేసింది. వాస్తవా నికి గురువారం యాక్సిస్ బ్యాంకు షేర్లను ఇన్వెస్టర్లు విక్రయించడం షేర్లపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది. దీనికి కారణాలను పరిశీలిస్తే కంపెనీ బుధవారం స్టాక్ మార్కెట్లు ముగించిన తర్వాత ప్రక టించిన మొదటి త్రైమాసిక ఫలితాలని తెలుస్తోంది. ఈ ఫలితాల్లో మార్కెట్ల అంచనాలకు అనుగుణంగా లాభాలు వచ్చినప్పటికీ, కంపెనీ అసెట్ క్వాలిటీతగ్గడం పెద్ద ఆందోళ నలు కలిగిస్తోంది. దీని ఫలితంగా మొదటి త్రైమాసికం తర్వాత బ్యాంక్ క్రెడిట్ ఖర్చులు పెరుగుతాయని బ్యాంక్ అంచనా వేస్తోంది. కంపెనీ మొదటి త్రైమాసికం నివేదిక ప్రకారం కార్పొరేట్ లోన్ పోర్ట్‌ఫోలియోలో తక్కువ రికవరీలతో పాటు అప్‌గ్రేడ్‌ల కారణంగా క్రెడిట్ ఖర్చుల్లో దాదాపు 55శాతం పెరుగుదల జరిగిందని మేనేజ్‌మెంట్ సూచిం చింది. ప్రధానంగా రికవరీలు మందగించడం వల్ల బ్యాంకు ఆర్థిక దృకనపథంపై మరింత ఒత్తిడి పడుతుందని ఇన్వెస్టర్లు, మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. నికర నిరర్ధక ఆస్తుల్లో పెరుగుదల వృద్ధిపై ఆందోళనలు పెంచుతోందని వారు అభిప్రాయపడు తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14